త్వరలో మరోసస్పెన్సు సీరియల్
డా. కొత్త రవీంద్రబాబు
మోహనా తాండవం!
ఆంధ్రప్రభ వారపత్రిక లో
ప్రారంభం

ఆంధ్ర పత్రిక

సర్వజనుల సుఖరాజ్యానికి అక్షరాయుధాలు అందించిన అరుణోదయ పత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

322279

ANDHRA PATRIKA | Simultaneously Published From VIJAYAWADA & HYDERABAD | Regd. H/VJ No. 49

సంపుటం 77 సంచిక 54 ఉదయం * * * | విజయవాడ శనివారం 26-5-90 | పుటలు: 8 వెల :రు. 1-30 పైసలు

స్థాపితం:1985 ఫోన్:470477
క్రాంతి రెసిడెన్షియల్ కాలేజి
సిద్ధార్థ మెడికల్ కాలేజి ఎదుట, విజయవాడ-8
★ 1990-91 సం॥నకు జూనియర్ ఇంటర్ మరియు సీనియర్ ఇంటర్ M.P.C, Bi.P.C, M.E.C & C.E.C గ్రూపులకు ఇంగ్లీషు & తెలుగు మీడియంలలో అడ్మిషన్లు జరుగుచున్నవి.
★ రు.20/- లు చెల్లించి అప్లికేషన్ & ప్రాస్పెక్టస్ పొందండి.
తరగతుల ప్రారంభం: సీనియర్ ఇంటర్: 11-6-90 జూనియర్ ఇంటర్: 17-6-90

మోహన్ కాంగ్రెస్ ఏజెంటు

న్యూఢిల్లీ, మే 25 తమ పార్టీ అధ్యక్షుడు శ్రీ సిమ్రంజిత్ సింగ్ మాన్‌ను కాంగ్రెస్ (ఐ) ఏజెంటుగా అకాలీదళ్ (మాన్) పార్లమెంటు సభ్యుడు శ్రీ రత్‌దేవ్ సింగ్ వర్ణించారు

శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో ఈవిధంగా పేర్కొన్నారు సిఖ్ వంశ్‌కు స్నేహహస్తాన్ని చాచిన నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం మార్గంలో అడ్డంకులు పెట్టడానికి శ్రీ మాన్ ప్రయత్నిస్తున్నారని అంటూ శ్రీ సింగ్ ఆయన నాయకత్వాన్ని సవాలు చేశారు శ్రీ రాజీవ్ గాంధి ప్రోద్బలంతోనే ఆయన సిక్కు సంగత్ ఇచ్చిన మాటను కూడా లెక్క చేయకుండా పార్లమెంటు సభ్యుడిగా పనిచేయడానికి తిరస్కరిస్తున్నారని అకాలీ నాయకుడు ఆరోపించారు శ్రీ రాజీవ్ ఆదేశాల పైనే శ్రీ మాన్ సిక్కు వంశ్‌ను బలహీనపర్చడానికి నిర్ణయించుకున్నారని విమర్శించారు

విజయవాడలో తుఫాను బాధితుల నిరసన ప్రదర్శన

బాధ్యత ప్రధానమంత్రిదే: రాజీవ్

న్యూఢిల్లీ, మే 25 : కాశ్మీర్ లోయలో అదుపులేని హింసాకాండకు కారకుడైన గవర్నర్‌ను ప్రధాని శ్రీ వి.పి. సింగ్ అక్కడి ప్రజల మీద రుద్దారని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రాజీవ్ గాంధి ఆరోపించారు. రాష్ట్రపతికి ఇచ్చిన ఒక టెలిగ్రామ్‌లో ఆయన ఈ విధంగా పేర్కొన్నారు. గవర్నర్ వల్ల మత సామరస్యం దెబ్బతింటోందని, ప్రపంచంలో దేశం ప్రతిష్ఠకు మచ్చ ఏర్పడుతోందని ఆయన అనవసరమైన యుద్ధం వైపుకు నెడుతున్నారని శ్రీ రాజీవ్ విమర్శించారు. శ్రీ జగ్‌మోహన్ ఒక వార పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూ గురించి ప్రస్తావిస్తూ, కాశ్మీర్ లోయలోని ముస్లిం ప్రజలకు వ్యతిరేకంగా తీవ్ర అభ్యంతరకరమైన వ్యాఖ్యలు ఆయన చేశారని శ్రీ గాంధి పేర్కొన్నారు. కాశ్మీర్‌లోని పరిస్థితుకు బాధ్యతంతా శ్రీ వి.పి. సింగ్ దేనని ఆయన ఆరోపించారు. గవర్నర్ కేంద్ర ప్రభుత్వ విధానాలు అమలు పరిచే వ్యక్తేనని ఆయన పేర్కొన్నారు. శ్రీ జగ్‌మోహన్‌ను జమ్ము, కాశ్మీర్ గవర్నర్‌గా ప్రధానే ఎంపిక చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు అన్నారు. రాష్ట్రంలో కేంద్ర విధానాలను అమలు చేయడం గవర్నర్ పనని చెప్పారు. శ్రీ జగ్‌మోహన్ వెల్లడించిన అభిప్రాయాలు, ఆయన చర్యలన్నీ శ్రీ వి.పి. సింగ్ ప్రభుత్వ విధానాలు అభిప్రాయాలను తెలిపేవేనని శ్రీ రాజీవ్ అన్నారు. కాబట్టి గవర్నర్ చర్యలకు, ప్రకటనలకు ప్రధానే బాధ్యత వహించాలన్నారు. ఎన్నిక ద్వారా పదవిలోకి వచ్చిన కాశ్మీర్ ముఖ్యమంత్రి గట్టిగా వ్యతిరేకించినా శ్రీ జగ్‌మోహన్ నియామకం జరిగిందని ఆయన విమర్శించారు.

పథకం ప్రకారం కాశ్మీర్ ప్రజలను వేర్లు చేయడానికి గవర్నర్ పేసేన ఎత్తుగడకు, రాష్ట్రంలో ప్రజాస్వామికంగా ఏర్పడిన అసెంబ్లీని రద్దు చేయడానికి ప్రధాని మద్దతు ఇచ్చారని శ్రీ రాజీవ్ గాంధి ఆరోపించారు.

కాశ్మీర్ లోయ పరిస్థితి పూహించనంతగా దిగజారిపోయేలా చేశారన్నారు. శ్రీ జగ్‌మోహన్ తన ఇంటర్వ్యూలో 'కాశ్మీర్‌లోని ప్రతి ముస్లిం ఉగ్రవాది' అని, వారంతా ఇండియా నుండి వేరు పడాలని కోరుకుంటున్నారని పేర్కొన్నట్లు ఆయన చెప్పారు. అంతేగాక లోయలోని ప్రతి హిందువును ముస్లింలు హత్య చేయాలనే పద్ధతి అనుసరిస్తున్నట్లు గవర్నర్ ఆరోపించారని తెలిపారు. ప్రతీకారంగా వారిని మొదట తొలగించాలని పేర్కొన్నారని శ్రీ రాజీవ్ చెప్పారు. ఇదేగాక హిందువులు చాలా తెలివైనవారని, ముస్లింలకన్నా సమర్థులని శ్రీ జగ్‌మోహన్ ఇంటర్వ్యూలో చెప్పారని ఆయన పేర్కొన్నారు. సమాన ఆర్థిక, విద్యావకాశాలు ముస్లింలను హిందువుల స్థాయికి చేర్చలేవన్న అభిప్రాయాన్ని శ్రీ జగ్‌మోహన్ వ్యక్తం చేశారని చెప్పారు.

అన్నిరకాల వైరుధ్యాలను కలుపుకొని రావడం ప్రధాని శ్రీ వి.పి. సింగ్ రాజకీయాలని, అన్నిరకాల మతతత్వాలతో రాజీ కుదుర్చుకుని వారికి నచ్చజెప్పి, వారికి అవకాశమిచ్చి ఆయన ఈ పరిస్థితికి తీసుకవచ్చారని శ్రీ రాజీవ్ అన్నారు.

శ్రీ జగ్‌మోహన్‌ను తొలగించడం ఒక్కటే సరిపోదని ఆయన అన్నారు.

కాశ్మీర్ ప్రజలపై ఇటువంటి గవర్నర్‌ను రుద్ది, లోయలో హింసాకాండను పుష్టించి దేశ మతసామరస్యతను దెబ్బతీసే దేశాన్ని యుద్ధంవైపుకి నెట్టిన ప్రధాని ఇందుకు బాధ్యత వహించాలని గాంధి అన్నారు.

కాశ్మీర్ కొత్త గవర్నర్ సక్సేనా

న్యూఢిల్లీ, మే 25 : వివాదాస్పదమైన జమ్ము కాశ్మీర్ గవర్నర్ శ్రీ జగ్‌మోహన్‌ను వెనుకకు పిలిపించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. శ్రీ జగ్‌మోగన్ స్థానంలో ప్రధాని భద్రతా వ్యవహారాల సలహాదారు శ్రీ గిరీశ్ సక్సేనాను జమ్ము కాశ్మీర్ నూతన గవర్నర్‌గా నియమించనున్నారు. జగ్‌మోహన్ ఉద్వాసన, సక్సేనా నియామకం ఉత్తర్వులు నిక్షణంలోనైనా జారీ కావచ్చు.

శ్రీ జగ్‌మోగన్ జమ్ముకాశ్మీర్ గవర్నర్‌గా గత జనవరిలో నియమితులైనప్పుడు తీవ్రవివాదం చెలరేగింది. ఫారూఖ్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి జగ్‌మోహన్‌ను గవర్నర్‌గా నియమించటం అవివేకమైన చర్య అని కాంగ్రెస్ పార్టీతోబాటు, వామపక్షాలు కూడా విమర్శించాయి. పిదప శ్రీ జగ్‌మోహన్ కేంద్ర ప్రభుత్వం అనుమతి తీసుకోకుండానే జమ్ము కాశ్మీర్ అసెంబ్లీని రద్దుచేసి మరింతగా వివాదాన్ని దుడుక్యూడు. వేర్పాటువాద, పాకిస్తానీ అనుకూల తీవ్రవాదులను అణచివేసేందుకు కాశ్మీర్ లోయలో రోజుల తరబడి కర్ఫ్యూ విధించి, కాల్పులు, సోదాలు జరిపించినందుకు కూడా శ్రీ జగ్‌మోహన్ తీవ్ర విమర్శకు గురిఅయారు.

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి బయట ఉండి మద్దతు ఇస్తున్న భారతీయ జనతాపార్టీ జగ్‌మోహన్‌కు దన్నుగా నిలిచింది. అదే సమయంలో ఫ్రంట్ ప్రభుత్వానికి మరో ఊతకర్ర అయిన వామపక్షాలు జగ్‌మోహన్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చాయి. ఈ నేపథ్యంలో జనతాదళ్ అసమ్మతి నాయకుడు శ్రీ చంద్రశేఖర్ కూడా మొన్న పార్లమెంట్‌లో వామపక్షాలతో గొంతు కలిపి జగ్‌మోహన్‌ను వెనుకకు పిలిపించాలని డిమాండు చేశారు. దానితో కథ కొత్త మలుపు తిరిగింది. ప్రధాని శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ మనసు మార్చుకొని శ్రీ జగ్‌మోహన్‌ను వెనుకకు పిలిపించడానికి నిర్ణయించుకొన్నారు. ఈ విషయాన్ని ఆయన భారతీయ జనతాపార్టీకి, వామపక్షాలకు కూడా తెలియజేశారు.

కాశ్మీర్ వ్యవహారాలను చక్కదిద్దే పనిమీద నియమితులైన రైల్వేమంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌కు, శ్రీ జగ్‌మోహన్‌కు మధ్య తలెత్తిన భిన్న విభేదాలు

జగ్‌మోహన్‌కు ఉద్వాసన

కూడా శ్రీ జగ్‌మోహన్ ఉద్వాసనకు దోహదపడ్డాయి.

బి.జె.పి. వాకౌట్

కాశ్మీర్ సమస్యపై కాంగ్రెస్ (ఐ) సభ్యులతో తీవ్ర వాగ్వివాదం అనంతరం తమకు మాట్లాడే అవకాశం కల్పించనందుకు నిరసనగా బి.జె.పి. సభ్యులు శుక్రవారం నాడు రాజ్యసభ నుండి వాకౌట్ చేశారు.

మెజారిటీ మతం వారికి వ్యతిరేకంగా వేధింపు చర్యలకు పాల్పడుతున్న గవర్నర్ శ్రీ జగ్‌మోహన్‌ను తక్షణం బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ ఎస్.కె.పి. సాల్వే కోరినప్పుడు ఈ ఘటన జరిగింది. కాశ్మీర్‌లో మతతత్వాన్ని మీరు రెచ్చగొడుతున్నారంటే, మీరే రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ (ఐ), బి.జె.పి. సభ్యులు ఒకరిపై మరొకరు ఆరోపించుకుంటూ వాగ్యుద్ధానికి తలపడ్డారు. బొంబాయి పత్రికకు శ్రీ జగ్‌మోహన్ ఇచ్చిన ఇంటర్వ్యూను ప్రత్యేక ప్రస్తావనకు శ్రీ సాల్వే సభలో ప్రస్తావించినప్పుడు ఈ గొడవ జరిగింది. ప్రత్యేక ప్రస్తావనలో మరెవరికీ తాను అవకాశం కల్పించటం లేదని డిప్యూటీ చైర్మన్ శ్రీమతి నజ్మా హెప్తుల్లా బి.జె.పి. సభ్యులకు స్పష్టంగా తెలియచేశారు. తాను సభ నిబంధనల ప్రకారం ఖచ్చితంగా వ్యవహరిస్తానని ఆమె అన్నారు.

గతంలో తక్కువ ప్రాముఖ్యత గల అంశాలపై మాట్లాడేందుకు అవకాశమిచ్చిన అనవాయితీ వున్నదని శ్రీ సాల్వే చెప్పినప్పటికి ఇతర కాంగ్రెస్ సభ్యులు ఈ విషయంపై మాట్లాడేందుకు కూడా శ్రీమతి హెప్తుల్లా అనుమతించలేదు. గతంలో చర్చలేకుండా గందరగోళం మధ్య రెండు బిల్లులు ఆమోదించబడినందుకు నిబంధనలను తాను ఉల్లంఘిస్తున్నానని కాంగ్రెస్ (ఐ) సభ్యులే ఆరోపించారని అందువల్ల ఇప్పుడు నిబంధనలు ప్రకారమే వ్యవహరించాలని నిర్ణయించుకున్నానని ఆమె చెప్పారు.

ఆ సమయంలో అరగంటపాటు కాంగ్రెస్ (ఐ), బి.జె.పి. సభ్యుల మధ్య వాగ్యుద్ధం జరిగింది. ఇంటర్వ్యూలో శ్రీ జగ్‌మోహన్ చెప్పిన విషయాలలో ఒక భాగాన్ని శ్రీ సాల్వే ఉటంకించారని ఆరోపిస్తూ బి.జె.పి. సభ్యులు వరుసగా

(మిగతా 2వ పేజీలో)

నిరాడంబరంగా 'మహానాడు'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 25 రాష్ట్రంలోని తుఫాను పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ప్రతిసారి జరిగినట్లుగా కాకుండా ఈసారి "మహానాడు"ను కేవలం చర్చల వరకే పరిమితం చేశామని తెలుగుదేశం పార్టీ నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈ మహానాడు సభల నిర్వహణ కోసం ఆరు కమిటీలు వేశామని, ప్రెస్ కమిటీ, తీర్మానాలకు ఆరు కమిటీలు వేశామని తెలిపారు. ఆహార కమిటీ, తీర్మానాల కమిటీ, రవాణా కమిటీ, ప్రెస్ కమిటీ, ప్రచార కమిటీ అని విభజించి, ఒక్కో కమిటీలో కొందరు సభ్యుల్ని నియమించామని ఆయన చెప్పారు. ఈ సభల్లో మొదటి రోజున ప్రధాన కార్యదర్శి నివేదిక, ఫ్రంట్ ఆవిర్భావం, దేశం ఓటమి, పార్టీని తిరిగి పటిష్టం చేసే విషయాలపై చర్చలు జరుగుతాయని శ్రీ బాబు వివరించారు.

రెండవరోజు తుఫాను పైన, రాష్ట్రప్రభుత్వ ప్రస్తుత వైఖరి మీద, కేంద్ర ప్రభుత్వ సహాయంపై చర్చిస్తామని టి.డి.పి. నాయకుడు తెలిపారు. ఈ సభలకు వచ్చే ప్రతినిధులు తుఫాను ప్రాంతాల్లో వున్న పరిస్థితుల పూర్తి వివరాలను తీసుకు రావాలని ఆయన కోరారు. అదేరోజు మధ్యాహ్నం 'దేశం' విధానాలు, గ్రామాధికారుల పునర్నియామకం, రేషన్‌కార్డుల ఏరివేత, నీటి తీరువా, బస్సు ఛార్జీల పెంపుదలపై చర్చలు జరుగుతాయని, చెప్పారు.

మూడో రోజున రాష్ట్రంలోని శాంతి భద్రతల పరిస్థితిపై చర్చిస్తామని, దీంట్లో హరిజన, గిరిజనులపై దాడులు, మానభంగాలు, ప్రతిపక్షాలపై కాంగ్రెస్ దౌర్జన్యాలు, తదితర అంశాలపై తీర్మా

(మిగతా 2వ పేజీలో)

మంగళగిరిలో 3 బస్సులు దగ్ధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 25 : మంగళగిరి ప్రాంతంలో శుక్రవారం జరిగిన రెండు వేర్వేరు సంఘటనల్లో ఉద్రిక్తత నెలకొన్నది.

మూడు బస్సులు దగ్ధం కావటం, మరెన్నో వాహనాలు రాళ్ల దెబ్బలకు గురికావడం జరిగింది.

ఆందోళనకారులు రాళ్లు రువ్వటం, పోలీసులు లాఠీఛార్జీ చేయటం జరిగాయి.

తుఫాన్ బాధితులకు సక్రమంగా సహాయం అందటం లేదంటూ కొందరు ప్రారంభించిన ఆందోళన చినికి చినికి పెద్ద గందరగోళానికి దారితీసింది.

పోలీసు లాఠీఛార్జీలో ఒక మహిళ సహా కొందరు గాయపడ్డారు.

విజయవాడ - గుంటూరు ప్రధాన జాతీయ రహదారిపై ఉద్రిక్తత నెలకొనడంతో ట్రాఫిక్‌కు సైతం అంతరాయం ఏర్పడింది.

కొన్ని వాహనాలు కనకదుర్గవారధి మీదుగా మళ్లించబడ్డాయి.

గుంటూరు నుంచి అదనపు పోలీసు బలగాలు వచ్చాయి.

తుఫాను బాధితుల ఆందోళనలు

తుఫాన్ బాధితుల ఆందోళన: లాఠీఛార్జి

గుంటూరు జిల్లాలో కొద్ది రోజులుగా పెరుగుతూ వస్తున్న విషయం విదితమే.

మంగళగిరిలో బుధవారం బంద్ కూడా జరిగింది. జిల్లా అంతటా అనేక చోట్ల రాస్తారోకోలు జరుగుతున్నాయి.

శుక్రవారం సాయంత్రం ఈ గందరగోళం జరుగగా, అంతకు ముందు మధ్యాహ్నం ప్రకాశం బ్యారేజి వద్ద జరిగిన మరో సంఘటన కొంతసేపు ట్రాఫిక్ బంద్ అయి ఉద్రిక్త పరిస్థితికి దారితీసింది.

"టోల్‌గేట్" రుసుము చెల్లించకుండా ప్రకాశం బ్యారేజిపైన వస్తున్న లారీని అందుకు సంబంధించిన యువకుడు అడ్డగించి, కనకదుర్గవారధి మీదుగా వెళ్లవలసిందిగా కోరారు.

బ్యారేజీపై లారీల రాకపోకలు నిషేధింపబడి ఉన్నాయి.

ఆ లారీ కొద్దిగా ఆగినట్లే ఆగి మళ్లీ ముందుకు కదలిందని, దీనితో ఆ యువకుడు లారీక్రిందపడిపోయి చనిపోయాడని ప్రత్యక్ష సాక్షుల కథనం.

ఉండవల్లికి చెందిన ఆ యువకుడి విషాదాంత వార్త విని ఆగ్రహావేశులైన కొందరు యువకులు వాహనాలపై రాళ్లు రువ్వటం, ట్రాఫిక్‌ను అడ్డగించటం వంటి చర్యలకు పాల్పడ్డారు. పోలీసులు వెళ్లి పరిస్థితిని సర్దుబాటు చేశారు. ఇంతలోనే మంగళగిరి సంఘటనతో మళ్లీ వ్యవహారం అంతా మొదటికి వచ్చింది.

విద్యుత్ ఉత్పత్తికి కృష్ణాగోదావరి బేసిన్ గ్యాస్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 25 : రాష్ట్రానికి కృష్ణా-గోదావరి, బేసిన్ నుంచి సహజవాయువును కేటాయించే విషయాన్ని, కోల్‌లింకేజ్ సౌకర్యాన్ని కల్పించే విషయాన్ని సానుభూతితో పరిశీలించేందుకు ప్రధానమంత్రి శ్రీ వి.పి.సింగ్ తమకు హామీ ఇచ్చారని ఆర్థికశాఖ మంత్రి శ్రీ కె. రోశయ్య తెలిపారు.

రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించమని కోరుతూ శ్రీ రోశయ్యతో సహా కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ పి. ఉపేంద్ర, రాష్ట్రానికి చెందిన అఖిలపక్షాల పార్లమెంటు సభ్యులు ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించినప్పుడు ప్రధానమంత్రి పైమేరకు హామీ ఇచ్చారు. సచివాలయంలో ఇవాళ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ రోశయ్య ఈ విషయాలను తెలిపారు.

కోల్ లింకేజ్, సహజవాయువు కేటాయింపు విషయాలను పరిశీలించి సత్వర చర్యలు తీసుకునేందుకు ప్రధానమంత్రి కార్యాలయం డైరెక్టర్ శ్రీ పి.సి. చతుర్వేదికి శ్రీ సింగ్ తగు ఆదేశాలిచ్చారని, ఈ విషయాలను గూర్చి చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారి శ్రీ సంతానంను, రాష్ట్ర విద్యుత్ బోర్డుకు చెందిన ఉన్నతాధికారిని ఢిల్లీకి పంపనున్నదని శ్రీ రోశయ్య వివరించారు.

తాము వివరించిన విషయాలను ప్రధాని చాలా ఓపికగా విని సానుభూతితో పరిశీలించేందుకు హామీ ఇవ్వడంపట్ల శ్రీ రోశయ్య కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. అదే విధంగా రాజకీయ విభేదాలు విస్మరించి ప్రధానికి విజ్ఞాపన పత్రాన్ని అందజేయటానికి తనతో కూడా వచ్చిన కేంద్ర మంత్రి శ్రీ ఉపేంద్రకు, ఇతర ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులకు కూడా శ్రీ రోశయ్య కృతజ్ఞతలు తెలిపారు.

తుఫాను బాధితుల సహాయార్థం వాణిజ్యవేత్తలు, పారిశ్రామికవేత్తలు మరింత ఉదారంగా విరాళాలు ఇచ్చేందుకు వీలు కల్పించే విధంగా ఆదాయం పన్నులో నూటికి నూరుశాతం మినహాయింపును ఇవ్వమని తాము ప్రధానిని కోరినట్లు శ్రీ రోశయ్య తెలిపారు.

సాధారణంగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆదాయ పన్నులో 50 శాతం మినహాయింపును ఇవ్వటం అనేది ఆనవాయితీగా వున్నదని, అయితే ఆర్థిక నియాకు ఉదారంగా విరాళాలు ఇచ్చేందుకు గాను ఇదివరలో ఇచ్చినట్లుగా ఇప్పుడు కూడా ఇస్తే తుఫాను బాధితుల సహాయార్థం మరింత ఎక్కువ మొత్తంలో విరాళాలు అందుతాయని ఆయన చెప్పారు. ఈ మేరకు ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ప్రధానికి ఒక లేఖ కూడా రాశారని ఆయన తెలిపారు. విద్యుత్ రంగంలో రాష్ట్రం చాలా దయనీయ పరిస్థితిలో వున్నదని, కోల్ లింకేజ్ సౌకర్యం, సహజవాయువు సరైన రీతిలో కేటాయించకపోతే రానున్న రోజుల్లో పరిస్థితి మరింత దారుణమవుతుందని తాము ప్రధానికి వివరించామని

(మిగతా 2వ పేజీలో)

వారం-వర్జ్యం

శనివారం

శ్రీ ప్రమోదనామ సం. జ్యేష్ఠ మాసం శు. పిదియ: ప. 9-56 ముగ్ధ ప. 12-42; వర్జ్యం : రా. 8-21 మొ.9-48 వరకు.

ఒక్క క్షణం

చౌతాలాపై ఓటర్ల తీర్పు నేడే

చండీఘర్, మే 25: హర్యానాలోని దర్బాకలాన్, అంబాలా కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో శనివారం ఉప ఎన్నికలు జరగడానికి రంగం సిద్ధమయింది. 1,82,000 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఓమ్ ప్రకాష్‌చౌతాలాతో సహా 22మంది అభ్యర్థులు ఈ రెండు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నారు.

ఎన్నికల ఏర్పాట్లు పర్యవేక్షించడానికి ఈ నియోజకవర్గాలు సందర్శించిన హర్యానా సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ఒ.పి. వర్మ యు.ఎన్.ఐ.తో మాట్లాడుతూ, పోలింగ్ అధికారులు ఇప్పటికే పోలింగ్ స్టేషన్లకు చేరుకున్నారని చెప్పారు. రెండు నియోజకవర్గాల్లోను విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా శ్రీ చౌతాలా పోటీ చేస్తున్న దర్బాకలాన్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ మరింత కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. గత మంగళవారం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన శ్రీ చౌతాలా దర్బాకలాన్‌లో కాంగ్రెస్(ఐ)కు చెందిన మాజీ మంత్రి శ్రీ జగదీష్ మెహ్రాతో తలపడుతున్నారు. ఇక్కడ మొత్తం తొమ్మిదిమంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు.

ఇదిలా వుండగా, దర్బాకలాన్‌లో సక్రమంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడడానికి ఎన్నికల సంఘం ఎలెక్షన్ కమిషనర్ శ్రీ ఆర్. పి. భల్లా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె.సి. సాహాలను పీర్సాకు పంపింది. వీరితో పాటు ఇద్దరు కేంద్ర పరిశీలకులు శ్రీ పి.రే., శ్రీ ఎస్. వరదాచారిలను ఎన్నికల పర్యవేక్షణకు పంపింది. వీరిద్దరూ కేంద్ర ప్రభుత్వ సంయుక్త కార్యదర్శులుగా వున్నారు. వీరంతా నియోజకవర్గంలో ఎన్నిక ముగిసి, ఫలితాలు ప్రకటించేవరకు వుండి, ఎన్నికల సంఘానికి తమ నివేదికలను నేరుగా అందజేస్తారు. శ్రీ భల్లా, బుధవారం శ్రీ సాహాతో కలిసి దర్బాకలాన్‌ను సందర్శించారు. శ్రీ సాహా అక్కడే వుండిపోగా, శ్రీ భల్లా ఎన్నికల ప్రధానాధికారితో సంప్రదింపులు జరపడానికి ఢిల్లీ వెళ్లారు. 35కంపెనీల కేంద్ర దళాలను దర్బాకలాన్‌లోను, అయిదు కంపెనీల దళాలను అంబాలా కంటోన్మెంట్ నియోజకవర్గంలో దింపారు. ఎన్నికల సంఘం ఆదేశం మేరకు ఈ చర్య తీసుకున్నారు. రెండు ఉప ఎన్నికల్లో

(మిగతా 2వ పేజీలో)

నోటీసు

మా క్లయింటు మెస్సర్సు భారతీ సోప్ వర్క్స్, గుంటూరు వారు, గుంటూరు పెకేషన్ జిల్లా జడ్జి కోర్టులో ఓ.యస్.నెం. 6/1990 దావాలో ఐ.ఎ. 185/1990లో తే. 16-5-90వ తారీఖున కనక సుందర గణేష్ మరియూ శ్రీ నీల కెమికల్ వర్క్స్, తెనాలి వారి సోల్ ప్రొప్రైటరు డి.కె. సుందర్ అనువారలు "బ్లూ డి లాండ్" అనే బట్టల సబ్బును తయారు చేయుటగాని, అమ్ముటగాని నిషేధించినారు. నా క్లయింటు వాడు బ్లూరంగు రేపర్లుగాని ఇంకాయే రంగు రేపర్లను గాని వాడుటు కూడా నిషేధించినారు. వారు మా క్లయింటు తాలూకు "బ్లూ డైమండు" బట్టల సబ్బులను ఇమిటేషన్ చేసి మా క్లయింటు తాలూకు "బ్లూ డైమండు" సబ్బు అని భ్రమ కల్గించి మోసము చేయుచున్నారు. గాన మా క్లయింటుకు అనుకూలముగా కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

కాబట్టి "బ్లూ డి లాండు" సబ్బులు అమ్ముటగాని, కొనుటగాని చేయవద్దు. అందుకు భిన్నముగా చేసే యెడల కోర్టు ధిక్కారమునకు గురికాగలరు. గాన అటుల చేయవద్దని యిందుమూలముగా అందరికి తెలియచేయడమైనది.

రైలుపేట, గుంటూరు. | జూపూడి యజ్ఞన్నారాయణ, అడ్వొకేటు.

పురుగుమందుల పరిశీలనకు నిపుణుల కమిటీ

న్యూఢిల్లీ, మే 25 : దేశంలో వాడబడుతున్న 17 పురుగుమందులను నిపుణుల కమిటీచే పరీక్షింపచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పురుగు మందులను కొన్ని దేశాలు నిషేధించడం వల్ల ప్రభుత్వం ఈ రకమైన పరీక్షలు జరపాలని భావించిందని వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ నితీష్‌కుమార్ రాజ్యసభలో శుక్రవారం తెలిపారు.

వ్యవసాయరంగంలో డి.డి.టి.ని వాడడం నిషేధించబడింది అలాగే బి.హెచ్.సి.ని కూడా కొన్ని పంటలపై వాడడం నిషేధించడం జరిగిందని ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా మంత్రి తెలిపారు.

వ్యవసాయ రంగంలో మలాథియాన్‌ని నిషేధించే ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం వద్ద లేదని మంత్రి చెప్పారు.

ధూమపాన వ్యతిరేక ప్రచారోద్యమంలో భాగంగా పొగాకును పండించడంలో రైతులకు పొగాకుబోర్డు ప్రోత్సాహం ఇవ్వదని అయితే పంటను మాత్రం నిషేధించే అవకాశంలేదని శ్రీ నితీష్‌కుమార్ స్పష్టం చేసారు.

శ్రీ వాసు దేవభట్టాచార్య అడిగిన ఒక ప్రశ్నకు గ్రామీణాభివృద్ధిశాఖ సహాయమంత్రి శ్రీ ఉపేంద్రనాథ్ వర్మ సమాధానం చెబుతూ 13 రాష్ట్రాలలోని 91 జిల్లాలలో 615 కరువు నివారణ పథకాలను చేపట్టినట్లు చెప్పారు.

8వ ప్రణాళికలో మొత్తం గ్రామీణ ప్రాంతంలో మంచినీటి పథకాలకు 423 కోట్లతో ఒక బృహత్పథకాన్ని చేపట్టనున్నట్లు శ్రీ వర్మ చెప్పారు.

చౌతాలాపై ఓటర్లతీర్పు

(1వ పేజీ తరువాయి)

ఉపయోగించే బాలెట్ బాక్స్‌లపైన డిజిట్లతో నంబర్లు వుంటాయని, అక్రమాలు జరగకుండా వుండేందుకు ఈ ఏర్పాటు చేసినట్లు శ్రీ వర్మ తెలిపారు.

ఎన్నికల సంఘం ఆదేశంమేరకు, కేంద్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన 235 మందిని ప్రిసైడింగ్ అధికారులుగా ఈ నియోజకవర్గాల్లో నియమించారు. అయితే పోలింగ్ అధికారులు మాత్రం, కేంద్ర ప్రభుత్వం, హర్యానా ప్రభుత్వానికి చెందినవారు. అంబాలా కంటోన్మెంట్ స్థానంలో త్రిముఖ పోటీ వుంది. మాజీ ఎమ్మెల్యే శ్రీ ఆర్.డి. ధమీజా (కాంగ్రెస్), శ్రీ అనిల్ కుమార్ విజ్ (బి.జె.పి.), శ్రీ అర్జున్‌లాల్ కల్రా (ఇండి)ల మధ్య పోటీ వుంటుంది. ఈ నియోజకవర్గంలో కేంద్ర పరిశీలకుడిగా శ్రీ భరతేంద్రసింగ్ బస్వాన్‌ను నియమించారు. శనివారం ఉదయం 8గంటల నుండి పోలింగ్ ప్రారంభమవుతుంది.

ఏజెంట్లు కావలెను

1991 క్యాలెండర్లు, డైరీలు, గ్రీటింగ్స్, నోట్‌బుక్కులు, స్టేషనరీకు ఏజెంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమీషన్, బోనస్ బహుమతులు. SAKTHI TRADING CORPORATION., Post Box No-95; SIVAKASI (S.I)

విజయవాడ (ఆంధ్రప్రదేశ్) వద్ద వసతి కావలెను

భారతప్రభుత్వం, ఆహార మరియు పౌరసరఫరా విభాగంవారు ఫుడ్ అండ్ న్యూట్రిషన్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ కోసం సుమారు 1,300 చ.అడుగులు (130 చ.మీటర్లు), ఒకగ్యారేజ్‌గల తగిన వసతి ముఖ్యంగా, ఒక విడిభవనం విజయవాడ(ఆంధ్రప్రదేశ్) వద్ద కావలెను. కప్పుగల ప్రదేశంలో ఒకహాలు, ఒక వంటగదితో పేరి వాలుగుగదులువుండాలి. ఇల్లుగల ఆవరణలో కొంత ఖాళీస్థలంవుండి, వ్యాపారకేంద్రం/మార్కెట్‌కు సమీపంలో ప్రధానరోడ్డుపైగల నివాస ప్రాంతంవుండి, ఎలక్ట్రిసిటీ, పిటివరఫరా, టాయిలెట్ వసతులుగల్గి వుండాలి. సిపిడబ్ల్యుడి వారి అంచనాప్రకారం భవనంకు అద్దె చెల్లించబడుతుంది. స్థానిక ఆస్తి పన్నులతోపాటు అన్ని పన్నులు యింటియజమాని చెల్లించాల్సివుంటుంది. ఇంటిస్థానంతోపాటు వివరాలుగల ఆఫర్లు యీ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 15 రోజులోగా డిప్యూటీ టెక్నికల్ అడ్వైజర్ O/o ఫుడ్ అండ్ న్యూట్రిషన్ బోర్డ్, 26 పాడోనరోడ్, శాస్త్రిభవన్, మద్రాసు-6 వారికి పంపవలెను.

davp 541(4)90

STAFF SELECTION COMMISSION

Short Notice

HINDI PRADHYAPAKS SPECIAL EXAMINATION (FOR SC & ST ONLY), 1990

No. 3/4/90-P&P. Staff Selection Commission will hold a competitive examination on **Sunday, the 26th August, 1990** for recruitment to the post of Hindi Pradhyapaks reserved for SC/ST under the Hindi Teaching Scheme of the Department of Official Language (Ministry of Home Affairs) of the Government of India. The Hindi Pradhyapaks **are inter-alia** required to organise and conduct classes under the Hindi Teaching Scheme for employees of Central Govt. and make efforts for the progressive use of Hindi as Official Language in Offices.

Pay Scale: Rs. 1640-60-2600-EB-2900.

Number of vacancies: The approximate number of vacancies likely to be filled is 19 [SC-14, ST-5].

Eligibility Conditions: (a) Educational Qualifications: Essential: M.A. in Hindi with English as one of the subjects [Compulsory or Optional or as a language paper] at degree level. **Desirable:** (i) Proficiency in other modern Indian Languages other than Hindi (ii) Two years experience of teaching Hindi in a recognised School or College OR a degree in B.Ed. or an equivalent degree and (iii) Experience of translation from English into Hindi and vice-versa OR Sound Knowledge of linguistics. **(b) Age limits:** 21 to 35 years as on 1.8.1990 for SC & ST candidates Upper age limit relaxable for certain specified categories of persons i.e. Ex-S, PH (Orthopaedically handicapped only), residents of Assam etc. who belong to SC of ST, as per existing Government orders.

Note: *Blind candidates are **not** eligible for this post.*

Place of posting: The initial posting of the selected candidates will be in the following States/UTs:-
Tamil Nadu, Kerala, Andhra Pradesh, Karnataka, Pondicherry, Lakshadweep, Goa, Maharashtra, Gujarat, Orissa, Sikkim, Assam, Meghalaya, Mizoram, Tripura, Arunachal Pradesh, Nagaland, Andaman & Nicobar Islands, Manipur and West Bengal.

The post involves all India-service/transfer liability.

Note: *No request for change in the place of posting would be considered, after selection/appointment.*

Fee: No Fee.

Scheme of Examination: The examination will consist of two parts viz. (i) Written Examination (ii) Personality Test.

Written Examination: This will consist of following papers :

Paper	Subject	Max-Marks	Duration
I	General Hindi and Translation	100	1½ hours
II	Hindi Literature, Linguistics & Teaching	100	1½ hours

Note I: the papers **viz** Paper I & II will be of descriptive type.

Note II: Details of Syllabus of two papers have been given in the detailed Notice for this examination published in the Employment News/Rozgar Samachar dated 26-5-1990.

Personality Test: Candidates who qualify in the Written Examination will be required to appear before an Interview Board for Personality test. It will carry a maximum of 100 marks.

Centres of Examination: *The examination will be held at about 43 centres spread all over the country. The centres are indicated in the detailed Notice for this examination published in the Employment News.*

Submission of Application: Applicants who satisfy all eligibility conditions should submit their applications to **Shri A.K. Mathur, Under Secretary, Staff Selection Commission, Block No. 12 CGO Complex, Lodi Road, New Delhi-110003** in the prescribed form by **25.6.1990.** The prescribed form has been printed alongwith the detailed Notice for the examination in the Employment News/Rozgar Samachar dated 26.5.1990. Before submitting their applications, *candidates must read carefully the detailed Notice of this Examination and satisfy themselves that they fulfil all conditions of eligibility prescribed for the Examination.*

Closing Date: Completed Application Form must reach Shri A.K. Mathur, Under Secretary, Staff Selection Commission, Block No. 12, CGO Complex, Lodi Road, New Delhi-110003 on or before **25.6.1990.** (9.7.90 for candidates residing in Assam, Meghalaya, Arunachal Pradesh, Mizoram, Manipur, Nagaland, Tripura, Sikkim, Ladakh Division of Jammu & Kashmir State, Lahaul and Spiti District and Pangi Sub-Division of Chamba District of Himachal Pradesh, Andaman & Nicobar Island or Lakshadweep and for candidates residing abroad).

NO APPLICATION RECEIVED AFTER THE PRESCRIBED DATE WILL BE ENTERTAINED.

Note: For further details, candidates are advised to refer to the detailed Notice for this Examination which is published in the Employment News/Rozgar Samachar dated 26.5.1990.

Note: The envelope containing the application must be superscribed in bold letters as 'Application for 'Hindi Pradhyapaks Special Exam (for SC & ST only), 1990. Candidates should also write the name of the centre of their examination on the envelope containing the application.

davp 90/115

చక్కెర పరిశ్రమల ఆధునీకరణకు నిధులు

న్యూఢిల్లీ, మే 25 : దేశంలో చక్కెర మిల్లుల ఆధునీకరణ, పునరావాసం కోసం ఏర్పాటు చేసిన చక్కెర అభివృద్ధి నిధికి కేంద్రం ఇప్పటివరకు రు. 122.48 కోట్లు మంజూరు చేసింది.

ఈ సంవత్సరంలో ప్రభుత్వం ఏడు దరఖాస్తులను పరిశీలించి ఆమోదించిందని ఆహార, పౌరసరఫరాల శాఖ సహాయమంత్రి శ్రీ రామ్‌పూజన్ పాటిల్ రాజ్యసభకు వ్రాతపూర్వకంగా తెలియజేశారు.

మరో ఇరవై దరఖాస్తులను తమ శాఖ పరిశీలిస్తోందని ఆయన తెలిపారు.

పశ్చిమ కోస్తాప్రాంతంలో రైలు మార్గం

పశ్చిమ కోస్తా ప్రాంతంలో మెంగుళూరు నుండి రోహా వరకు రైలు మార్గాన్ని నిర్మించడానికి మహారాష్ట్ర, కర్నాటక, గోవా, కేరళ రాష్ట్రాలు ఒప్పందాన్ని కుదుర్చుకొని సమాన బాధ్యతలను స్వీకరించడానికి సంబంధించిన లాంఛనాలను చర్చించాలని ఆ రాష్ట్రాలకు విజ్ఞప్తి చేశామని రైల్వేశాఖ మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ శుక్రవారం రాజ్యసభకు తెలియజేశారు.

మెంగుళూరు-ఉడిపి ప్రాంతంలో రైలు మార్గ నిర్మాణ పనులను 1989-90 బడ్జెట్‌లోనే ఆమోదించారు. ఉడిపి నుండి రోహాకు రైలుమార్గ నిర్మాణ పనులను 1990-91 బడ్జెట్‌లో ఆమోదించారు. దీనికి రు. 1043 కోట్ల వ్యయం అవుతుంది.

ఇరాక్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని కొందరి నుండి డబ్బు వసూలుచేసుకుని లక్నోకాపూల్‌లోని ఒక లాడ్జిలోవున్న ఈ ఫోటోలోని వ్యక్తిపై బుధవారంరాత్రి హత్యాయత్నం జరిగింది. బొంబాయికి చెందిన సలీమ్ షేక్ (అబ్దుల్ కరీమ్) అనే ఈ వ్యక్తి ఎనిమిది కత్తిపోట్లకు గురై గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇతని నుండి మోసపోయిన వ్యక్తులు ఈ దారుణానికి పడిగట్టి వుంటారని పోలీసులు భావిస్తున్నారు. లాడ్జి రూములో పరిశోధిస్తున్న ఫారెన్సిక్ నిపుణులు.

ఆర్థిక సంస్థల పాత్రపై విమర్శలు

న్యూఢిల్లీ, మే 25 : సాధారణ వాటాదారుల ప్రయోజనాలను నిర్లక్ష్యం చేస్తూ కొన్ని స్వార్థపర గ్రూపుల ప్రయోజనాలను కాపాడే రీతిలో ప్రభుత్వ ఆర్థిక సంస్థలు పని చేస్తున్న తీరును పార్లమెంటు సభ్యులు నిశితంగా విమర్శించారు.

ఆర్థిక మంత్రిత్వ శాఖకు అనుబంధంగా వున్న పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ ఈ పద్ధతిని సరి చేయాలని సభ్యులు కోరారు. సమావేశానికి ఆర్థిక మంత్రి శ్రీ మధుదండావతె అధ్యక్షత వహించారు. పారిశ్రామిక సంస్థల మధ్య యుద్ధంలో ప్రభుత్వ ఆర్థిక సంస్థలు జోక్యం చేసుకోకుండా వుండటమే ప్రభుత్వ సంకల్పమని శ్రీ దండావతె తెలిపారు. పెట్టుబడుల మార్కెట్‌లో స్థిరత్వాన్ని కాపాడటమే ఈ సంస్థల పాత్ర వుంటుందని చెప్పారు. కృత్రిమ పద్ధతులలో వాటాల ధరలను ప్రభుత్వ రంగ సంస్థలు పెంచటాన్ని ప్రభుత్వం అనుమతించే ప్రసక్తి లేదన్నారు. ఇందుకుగాను ఇటీవల జారీ చేసిన మార్గదర్శక సూత్రాలను ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. షేర్లు, డిబెంచర్లు, బాండ్లకు సంబంధించిన లావాదేవీలు బహిరంగంగానే, అందరికీ తెలిసే రీతిలోను నిర్వహించాలని ప్రభుత్వ రంగ ఆర్థిక సంస్థలను ఈ మార్గదర్శక సూత్రాలలో ఆదేశించారు. ఏదైనా ఒక కంపెనీకి సంబంధించిన మూలపెట్టుబడిలో ఒక శాతం కన్న ఎక్కువ భాగాన్ని విక్రయించే సమయంలో ఆ లావాదేవీల వివరాలను ఒక రోజులోనే సాధారణ ప్రజలకు ఆర్థిక సంస్థ తెలియచేయవలసి వుంటుంది. అదే సమయంలో తాము సహాయపడుతున్న కంపెనీల రోజువారి వ్యవహారాలలో ఆర్థిక సంస్థలు జోక్యం చేసుకోవు. ఆర్థిక సంస్థలు, రుణాలు తీసుకునే సంస్థల మధ్య రుణ ఒప్పంద షరతుల ప్రకారం కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్లు, హోల్ టైమ్ డైరెక్టర్ల నియమాకానికి ఆర్థిక సంస్థల ఆమోదం వుండాలనే షరతును కొనసాగిస్తారు. ఆర్థిక సంస్థల ప్రయోజనాలను పరిరక్షించగల శక్తి ఈ మేనేజింగ్ డైరెక్టర్‌లకు కలదని నిర్ధారించుకునేందుకే ఈ నిబంధన లక్ష్యమని శ్రీ దండావతె వివరించారు.

కాశ్మీర్‌పై గోర్బితో చర్చకు బుష్ యోచన

వాషింగ్టన్, మే 25 : భారత్-పాకిస్తాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తత పట్ల ఆందోళన చెందుతున్న అమెరికా అధ్యక్షుడు శ్రీ జార్జి బుష్ ఈనెల 30న సోవియట్ అధ్యక్షుడు శ్రీ మిఖాయిల్ గోర్బచెవ్‌తో జరిగే శిఖరాగ్ర సమావేశంలో కాశ్మీర్ సమస్య లేవనెత్తవచ్చు.

అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ జేమ్స్ బేకర్ ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పై విషయాన్ని స్ఫురింపజేశారు. ఈ శిఖరాగ్ర సమావేశంలో చర్చనీయాంశమైన ప్రాంతీయ సమస్యలపై చర్చించేటప్పుడు శ్రీ బుష్ ప్రపంచంలో పలు హాట్ల జరుగుతున్న మర్దనల గురించి ప్రస్తావిస్తారని ఆయన అన్నారు.

కాశ్మీర్‌ను ప్రత్యేకంగా పేర్కొనకపోయినప్పటికీ ప్రాంతీయ యుద్ధాలు సంభవించే పరిస్థితులను బలహీనపరచడానికి అమెరికా రష్యాల ప్రయత్నం కొనసాగించడంపై కూడా చర్చ జరగవచ్చని ఆయన సూచనప్రాయంగా అన్నారు.

వాషింగ్టన్‌లో గత నెలలో శ్రీ బేకర్ కాశ్మీర్ సమస్య గురించి సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ ఎడ్వర్డ్ షెవర్డ్‌నాడ్జెతో చర్చించారు. ఈ ఉపఖండంలో ఉద్రిక్తతను తగ్గించడానికి ఉపయోగపడే "సాధ్యమైన ప్రతి పనిని" చేయడానికి ఆ సమావేశంలో వారు అంగీకరించారు.

అమెరికా జాతీయభద్రతా డిప్యూటీ సలహాదారు శ్రీ రాబర్ట్ గేట్స్ భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య ఏర్పడ్డ ఉద్రిక్తతను తగ్గించుకోవడానికి రెండు దేశాల నాయకులూ ప్రయత్నించాలనే బుష్ సందేశాన్ని తీసుకుని మాస్కో నుండి ఇస్లామాబాద్, న్యూఢిల్లీ వచ్చారు. శ్రీ గేట్స్ సోవియట్ యూనియన్‌లో శ్రీ బుష్ శ్రీ షెవర్డ్‌నాడ్జెల మధ్య జరిగిన చర్చల్లో కూడా పాల్గొన్నారు.

కాశ్మీర్ సమస్యకు శాంతియుత పరిష్కారం పెతకడానికి భారత్-పాకిస్తాన్ దేశాలు చర్చలు ప్రారంభించవలసిందిగా బుష్ ప్రభుత్వం అనేకసార్లు బహిరంగంగా కోరింది.

యూరప్‌లో ఉన్న వేలాది మంది సైనికులను, టాంకులను తొలగించడంపై చర్చలు పునః ప్రారంభించవలసిందిగా శ్రీ బుష్ ఈ సమావేశంలో శ్రీ గోర్బచెవ్‌పై వత్తిడి తెస్తారని శ్రీ బేకర్ అన్నారు.

పి.సి.సి. నేతపై తొలగనిసస్పెన్స్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 25 : శ్రీ మల్లు అనంతరాములు మృతి చెంది మూడు మాసాలు గడుస్తున్నప్పటికీ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షపదవి భర్తీ ఎప్పటికప్పుడు వాయిదాపడుతోంది.

ఎ.ఐ.సి.సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ ఇటీవల రాష్ట్రానికి వచ్చినప్పుడుకూడా పి.సి.సి. నేత ఎంపిక గురించి ఒకరిద్దరితో మాత్రమే సంప్రదించవలసి వుందని అన్నారు.

పి.సి.సి. ఏరాయికి కొంత కాలంగా మాజీ మంత్రి, పి.సి.సి. (ఐ) మాజీ అధ్యక్షుడు శ్రీ ఎమ్.ఎ. అజీజ్, పి.సి.సి. ప్రస్తుత ఉపాధ్యక్షుడు శ్రీ కోట పున్నయ్య పేర్లు వినవస్తున్నాయి. ఈ పదవి వెనుకబడిన వర్గాలకు యివ్వాలని కొందరు కోరుతుండగా, 'ముఖ్యమంత్రి తెలంగాణా ప్రాంతానికి చెందిన వారైనందున పి.సి.సి. అధ్యక్ష పదవి ఆంధ్ర ప్రాంతానికి యివ్వాలని కొందరు వాదిస్తూ వచ్చారు.

శ్రీ అజీజ్ కోస్తా ప్రాంతానికి చెందిన వారు. శ్రీ కోట పున్నయ్య తెలంగాణాకు చెందిన వారు. వీరిద్దరి మధ్యదే పి.సి.సి. అధ్యక్షుని ఎంపిక జరుగవచ్చునని కొంతకాలంగా ప్రచారం సాగుతోంది.

అయితే అధిష్టానవర్గం యిప్పుడు మూడవ వ్యక్తి కోసం అన్వేషణ ప్రారంభించినట్లు యిక్కడకు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు జరిగే అవకాశాలు రోజు రోజుకూ పెరుగుతున్న దృష్ట్యా ఎ.ఐ.సి.సి. వైఖరిలో మార్పు కనిపిస్తోంది.

ప్రాంతాలు, వర్గాలకు అతీతంగా పి.సి.సి. నేత ఎంపిక జరుగవచ్చునని అనుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుపరిచితమైన నాయకుని పి.సి.సి. అధ్యక్షునిగా ఎంపిక చేయాలని ఎ.ఐ.సి.సి. భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ముఖ్యమంత్రి అమెరికా పర్యటనకు వెళ్ళేలోగా పి.సి.సి. అధ్యక్షుని నియమించే మాచనలు అంతగాలేవని అభిజ్ఞవర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డిని సంప్రదించిన పిదపనే ఎ.ఐ.సి.సి. ఒక నిర్ణయం తీసుకుంటుంది. మధ్యంతర ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే నిర్ణయం జరుగగలదని అనుకుంటున్నారు.

బేసిన్ గ్యాస్

(1వ పేజీ తరువాయి)

ఆయన పేర్కొన్నారు.

1990-91లో మనకు 2.2 మిలియన్ క్యూబిక్ మీటర్ పర్‌డే సహజ వాయువును కేటాయిస్తామని చెప్పారని, అయితే అదనంగా 1.5 మిలియన్ క్యూబిక్ మీటర పర్‌డే సహజవాయువును ఖచ్చితంగా కేటాయిస్తామన్న హామీ కావాలని తాము కోరామని, అలాంటి ఖచ్చితమైన హామీ అనేది వుంటే రెండు మూడేళ్లలో తాము చేపట్టబోయే ప్రాజెక్టులకు సంబంధించి అంతర్జాతీయ ఏజెన్సీలతో సంప్రదింపులు జరిపే అవకాశముందని ఆయన పేర్కొన్నారు.

అంతకు ముందు తాను కేంద్ర మంత్రి శ్రీ గురుపాదస్వామిని కలసి ఈ విషయాన్ని ప్రస్తావించానని, అయితే చార్జి చేయవలసిన రేటు ఖరారు కానందువల్ల ఖచ్చితమైన హామీని ఇవ్వలేనని చెప్పారని శ్రీ రోశయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో పూర్వికత్తు ఇస్తుందని తాను ప్రధాన మంత్రితో చెప్పగా ప్రధాని అందుకు అంగీకరించారని శ్రీ రోశయ్య చెప్పారు.

తుఫాన్‌వల్ల చినగంజాంలో భారీ నష్టం

ఉప్పుగుండూరు, మే 25 (నవవార్త) : తుఫాన్‌వల్ల చిన్నగంజాం మండలంలోని వివిధ గ్రామాలలోని పాఠశాలల భవనాలు, రోడ్లు, మంచినీటి ట్యాంక్‌లు, తీవ్రంగా దెబ్బతిన్నాయని యం.డి.ఓ. శ్రీ మురళి, మండల అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీ డి. ధనరాజా రావు, మండల అధ్యక్షుడు శ్రీ కె. కృష్ణమూర్తి మండల కార్యాలయంలో తెలిపారు.

మండలంలో 23 పాఠశాలలు దెబ్బతినడం వల్ల 5.61 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు వారు తెలిపారు.

చిన్నగంజాం మండలంలోని పలు గ్రామాలలో రహదారులుదెబ్బతినటం వల్ల రు. 11.8 లక్షల నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

సినీ నటుల క్రికెట్‌కు 'అన్న'పార్టీ అవరోధాలు!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 25 : తుఫాను బాధితుల సహాయార్థం నిధుల సేకరణకు సినీనటుల క్రికెట్‌పోటీ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ క్షేత్ర క్రీడలు, యువజన సేవలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి లోగడ ప్రకటనచేసి సన్నాహాలు ప్రారంభించారు.

ప్రముఖ దర్శక, నిర్మాత శ్రీ దాసరి నారాయణరావు అందించిన స్ఫూర్తితో శ్రీ హనుమంతరావు చొరవగా ముందుకు వెళుతుండగా ఈ కార్యక్రమానికి ప్రతిష్టకం, ముఖ్యంగా తెలుగుదేశంపార్టీ ఆటంకాలు కల్పిస్తున్నట్లు తెలిసింది.

మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు తుఫాను బాధితుల సహాయార్థం సినీనటుల ప్రదర్శనలను ఏర్పాటు చేస్తామని ప్రకటించడానికి ముందుగానే మంత్రి శ్రీ హనుమంతరావు సినీనటుల క్రికెట్ పోటీ గురించి ప్రకటించారు.

శ్రీ హనుమంతరావు సినీ ప్రముఖుల ఆహ్వానంపై మద్రాసు వెళ్ళి సంప్రదింపులు జరిపారు. అక్కడ పలువురు కళాకారులు విరాళాలు ప్రకటించారు. మద్రాసులో కార్యక్రమాల నుండి పొందిన స్పందనతో శ్రీ హనుమంతరావు బొంబాయికూడా వెళ్ళి కళాకారులను కలుసుకొని వారి సహకారాన్ని అర్థించారు.

ఈ కార్యక్రమానికి తోడ్పాటుగా ప్రముఖ నిర్మాత, పారిశ్రామికవేత్త శ్రీ టి. సుబ్బిరామిరెడ్డి కూడా రంగంలోకి దిగి బొంబాయి సినీతారలతో సంప్రదింపులు జరిపారు. మద్రాసు, బొంబాయిలలో పలువురు నటీనటులు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమానికి సహకారాన్ని అందజేయగలమని హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

కాశ్మీర్ గవర్నర్

(1వ పేజీ తరువాయి)

సభ నుండి నిష్క్రమించటం ప్రారంభించారు. ఇతరులను దగా చేసేందుకే బి.జె.పి. ఈ విధంగా వాకౌట్ చేస్తున్నదని ప్రతిపక్షం నాయకుడు శ్రీ పి. శివశంకర్ విమర్శించారు. కొంత సేపు తర్వాత బి.జె.పి. సభ్యులు సభకు తిరిగి రాగా బి.జె.పి. సభ్యుడు శ్రీ సికందర్ భక్త్ మాట్లాడేందుకు వైర్యవ్ అనుమతించరని శ్రీమతి పొన్నుల్లా ప్రకటించారు. అయితే బి.జె.పి. సభ్యుడు మాట్లాడటం ప్రారంభించే లోపల సభ భోజన విరామానికి వాయిదా పడింది.

అంతకుముందు శ్రీ సాల్వే ప్రత్యేకప్రస్తావన చేస్తూ మతతత్వ దృష్టితో జగ్‌మోహన్ వ్యవహరిస్తున్నారని రాజ్యాంగ సెక్యూలర్ స్వరూపంపై దాడి చేస్తున్నందుకు, ఉల్లంఘిస్తున్నందుకు దేశద్రోహం నేరంపై ఆయనను శిక్షించాలని శ్రీ సాల్వే డిమాండ్ చేశారు. కాశ్మీర్‌లో తీవ్రవాదులందరూ కూడా పేర్పాటు వాదులేనని వారిని బుల్లెట్ల ద్వారా తుడిచి పెట్టాలని ఇంటర్వ్యూలో శ్రీ జగ్‌మోహన్ చెప్పారని శ్రీ సాల్వే తెలిపారు. శ్రీ జగ్‌మోహన్ ఆధ్వర్యంలో సాగుతున్న వీభత్స పాలన భారతదేశ శత్రువులకు తోడ్పడుతున్నదని ఇందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకించి ప్రధాన మంత్రి శ్రీ వి.పి. సింగ్ బాధ్యత వహించాలని చెప్పారు.

అయితే ఉగ్రవాదులు, విద్రోహకారులతో రాజీపడబానికి వీలులేదని, ఉగ్రవాదులను తుడిచిపెట్టే పేరిట అమాయక ప్రజలపై జగ్‌మోహన్ అత్యాచారాలు జరిపిస్తున్నారని శ్రీ సాల్వే ఆరోపించారు.

ప్రధాని వి.పి.సింగ్ దిష్టిబొమ్మ దగ్ధం

నెల్లూరు, మే 25 (నవవార్త) : అఖిల భారత యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రమేష్ చన్నితాలా నాయకత్వంలో శాంతియుతంగా ప్రధాని ఇంటి ముందు నిరసన వ్యక్తం చేస్తున్న కార్యకర్తలపై పోలీసులు లాఠీఛార్జి చెయ్యడాన్ని నిరసిస్తూ బుధవారం సాయంత్రం నెల్లూరులో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఆర్.ఆర్.వీధిలో ప్రధాని శ్రీ వి.పి. సింగ్ దిష్టిబొమ్మను ప్రదర్శకులు దగ్ధం చేశారు. దాదాపు 300 మంది పైచిలుకు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. వి.పి.సింగ్ ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. పురవీధుల్లో ప్రదర్శన జరిపి నిరసన వ్యక్తం చేసిన ఈ నిరసన ప్రదర్శనలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి, శ్రీ కోటంరెడ్డి విజయకుమార్‌రెడ్డి, యన్.యు.యు.ఐ. జిల్లా కార్యదర్శి శ్రీ మురళిమోహన్‌రెడ్డి తదితర యువజన కాంగ్రెస్, యన్.యస్.యు.ఐ. కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రధాని వి.పి.సింగ్ పర్యటన

విశాఖపట్నం, మే 25 : ఇద్దరు సభ్యులు గల ప్రపంచబ్యాంక్ బృందం శుక్రవారం విశాఖపట్నం జిల్లాలో తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలను హెలికాప్టర్‌నుండి సందర్శించింది. బ్యాంక్ ప్రతినిధులు బాక్స్‌టర్, వైనార్ట్ విశాఖపట్నం విమానాశ్రయంలో తుఫాను కలిగించిన నష్టాలను చిత్రించే ఫోటో ప్రదర్శనను కూడా చూశారు.

అధ్యక్షులు జార్జి బుష్ ప్రత్యేకప్రతినిధిగా ఇటీవల ఢిల్లీకి వచ్చిన అమెరికా జాతీయ భద్రతా వ్యవహారాల ఉపసలహాదారుడు రాబర్ట్ గేట్స్ ప్రధానమంత్రి శ్రీ వి.పి.సింగ్‌ను కలుసుకున్న దృశ్యం.

సోదాలలో 280 కోట్ల సంపద స్వాధీనం

న్యూఢిల్లీ, మే 25 : గత రెండు ఆర్థిక సంవత్సరాల కాలంలో అదాయం పన్ను శాఖ అధికారులు అనేక భవనాలపై దాడులు చేసి 11489 సోదాలు జరిపారు. ఈ సోదాలలో 280 కోట్ల 73 లక్షల రూపాయల విలువగల సంపద పట్టుబడిందని ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ అనిల్ శాస్త్రి నేడు లోక్‌సభలో చెప్పారు.

సోదాలు జరిగిన ఇళ్లలోని వారు రు. 442.80 కోట్ల రూపాయల ఆదాయం కలిగి వున్నట్లు వెల్లడించారని మంత్రి శ్రీ అనిల్‌శాస్త్రి శ్రీ రాజ్ వీర్‌సింగ్‌కు యిచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో తెలిపారు.

విశాఖలో ప్రపంచ బ్యాంక్ బృందం పర్యటన

పంజాబ్‌లో బ్యాంక్ భవనం ప్రేల్చివేత

చండీఘర్, మే 25: పంజాబ్‌లో గురువారం రాత్రి నుంచి జరిగిన వివిధ సంఘటనలలో రెండు కుటుంబాలకు చెందిన ఆరుగురితో సహా మొత్తం 9మంది మరణించారు. ఉగ్రవాదులు ఫరీద్‌కోట్ జిల్లాలోని ఒక బ్యాంకును ప్రేల్చివేశారు.

ఫరీద్‌కోట్ జిల్లాకు చెందిన తుడికే గ్రామంలో శుక్రవారం తెల్లవారుఝామున జరిగిన ఒక శక్తివంతమైన బాంబు పేలుడు సంఘటనలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ భవనం పూర్తిగా ధ్వంసమైపోయింది.

మహానాడు

(1వ పేజీ తరువాయి)

నాలు చేస్తామని శ్రీ బాబు వివరించారు. అంతేకాక జాతీయ సమన్వయంపై

కాశ్మీర్, పంజాబ్, రామజన్మభూమి-బాబ్రీమసీదు వివాదం, వంటి విషయాలపై కూడా చర్చిస్తామని ఆయన తెలిపారు.

గుంటూరుజిల్లాలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి శ్రీ సమరసింహారెడ్డి మాట్లాడుతూ విరాళాల వసూళ్ల విషయంలో నిషేధం విధిస్తామని, అవసరమైతే ఒక ఆర్డినెన్సు కూడా చేస్తామని అనడం కొత్తకాదని, ఈ మాటలు ఎప్పటి

నుంచో అంటున్నారని శ్రీ చంద్రబాబు నాయుడు అన్నారు. కాంగ్రెస్ వాళ్లే నిర్బంధంగా వసూళ్లు చ

పాలమ్మి బ్రతికిన 'బాబు' కోటీశ్వరుడెలా అయ్యాడు?

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, మే 25 : మాజీ ముఖ్యమంత్రి అల్లుడు, టి.డి.పి ఎం.ఎల్ ఏ. శ్రీ నారా చంద్రబాబు నాయుడు మెదడుకు చెదలు పట్టిందా? తలకు బూజు పట్టిందా? అని మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు శ్రీ పి. గోవర్ధనరెడ్డి ప్రశ్నించారు

ఆయన గురువారం నాడిక్కడ జరిగిన విలేఖరుల సమావేశంలో చంద్రబాబునాయుడుపై విరుచుకుపడ్డారు శ్రీ చంద్రబాబు నాయుడు ప్రతిరోజూ విలేఖరుల సమావేశంలో ముఖ్యమంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డిని, కాంగ్రెస్ పార్టీని విమర్శించడం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు. శ్రీ నాయుడుతో పాటు ఆయనకు వంతపాడుతున్న మాజీ మంత్రి శ్రీయుతులు గాలిముద్దు కృష్ణమనాయుడు, రమ్మమారెడ్డి కళావెంకటరావు తదితరులందరూ రాజకీయ బచ్చాలని వీరికి 50 సంవత్సరాలు రాజకీయ జీవితంతో తలపండిన వ్యక్తి డాక్టర్ మర్రి చెన్నారెడ్డిని విమర్శించే నైతిక హక్కు లేదని విమర్శించారు. డాక్టర్ చెన్నారెడ్డి విద్యార్థి దశ నుండి రాజకీయాల్లో ఉంటూ దేశంలోని అతి కొద్ది మంది రాజకీయ వేత్తలలో ఆయన కూడా ఒకరని డాక్టర్ సాహెబ్ ఏది మాట్లాడినా 'ఎల్ బ్యాలెన్స్', 'ఫుల్ అటెన్షన్', 'పెర్‌ఫెక్ట్ నాలెడ్జ్'తో మాట్లాడతారని శ్రీ గోవర్ధనరెడ్డి కితాబు ఇచ్చారు.

ఇంతగొప్ప వ్యక్తిని రాజకీయ బచ్చా చంద్రబాబు నాయుడు మతిభ్రమించిందని విమర్శించడం దురదృష్టకరమని, మతి భ్రమించింది చెన్నాకు కాదు చంద్రబాబునాయుడుకి, ఆయన మామకు అని శ్రీ గోవర్ధన్‌రెడ్డి తీవ్ర స్వరంతో అన్నారు.

అవినీతి గురించి మాట్లాడుతున్న చంద్రబాబు గొప్ప అవినీతిపరుడని 1978లో సైకిల్ అద్దెకు తీసుకుని అద్దె చెల్లించలేని స్థితిలో ఉన్న వ్యక్తి నేడు కోట్లకు అధిపతి కావడమే కాక వెయ్యి ఎకరాల భూమికి ఎలా అయ్యాడని శ్రీ రెడ్డి విమర్శించారు

1983 కి పూర్వం శ్రీ చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో పాటు పాలు, పెరుగు, అమ్మి బతికారని 1978 ఎన్నికల్లో శ్రీ చంద్రలాబునాయుడుకి నామినేషన్ డిపాజిట్ డబ్బులు కూడా లేకపోతే ఇప్పటి పంచాయితీరాజ్ శాఖ మంత్రి శ్రీ ఆర్. వెంగారెడ్డి ఇచ్చారని శ్రీ రెడ్డి తెలిపారు.

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రానాడే శ్రీ చంద్రబాబు నాయుడు అనేక అవినీతి కార్యక్రమాలకు పాల్పడి అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించారని శ్రీ రెడ్డి తెలిపారు.

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచి రాష్ట్ర రాజకీయాలు మలినం అయ్యాయని ఆయన అన్నారు

టి.డి.పి. వారు కాంగ్రెస్‌పై ఏ విమర్శ చేసినా ఆధారాలు లేకుండా పూర్తి సమాచారం లేకుండా ఇష్టం వచ్చిన రీతిలో చేస్తున్నారని ఆయన అన్నారు.

తుపాను సహాయ కార్యక్రమాల అమలులో గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీ ఎన్.శ్రీనివాసులురెడ్డిని తొలగించి ఆయన స్థానంలో శ్రీ డి.కె. సమరసింహారెడ్డిని ఎందుకు నియమించారని టి.డి.పి. వారు ప్రశ్నించడం అర్థం లేదని రాష్ట్ర రెవిన్యూ మంత్రిగా ఉన్న శ్రీ డి.కె. సమరసింహారెడ్డి తుపాను ప్రాంతాలకి పర్యవేక్షకునిగా వెళ్లారని శ్రీ రెడ్డి వివరించారు.

శ్రీ గోవర్ధనరెడ్డితోపాటు కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ.లు శ్రీ వీరన్న, శ్రీ రాంరెడ్డి, శ్రీ ఎన్. ఇంద్రారెడ్డిలతోపాటు ప్రభుత్వ విప్ శ్రీ వీరారెడ్డి పాల్గొన్నారు

దేవీ సభలో కలవరం

న్యూఢిల్లీ, మే 25 స్వతంత్రం వచ్చింది లగాయతు దేశాన్ని నగరవాసులే పాలిపాలించటం వలన, వ్యవసాయదారులు, వెనుకబడిన తరగతులు, వ్యవసాయ కూలీలు సాధించవలసినంత ప్రగతిని ఇంకా సాధించలేకపోయారని ఉప ప్రధాని శ్రీ దేవీలాల్ విమర్శించారు.

నల్గవ అఖిలభారత పి.బ.త., ఎ.కు., ఎ.తె. అల్ప సంఖ్యాక వర్గాల మహాసభలో ఉప ప్రధాని గురువారం నాడు మాటలాడుతూ నిజమైన సోషలిజం నగరాలకు, గ్రామాలకు మధ్య వ్యత్యాసం లుప్తం అయినప్పుడే సిద్ధించగలదని పేర్కొన్నారు.

పి.బ.త.లో 'జాట్'లను కూడ చేర్చాలని, ఆ తర్వాత శ్రీ దేవీలాల్ చేసిన ప్రతిపాదన, సభలో అల్లకల్లోలానికి దారి తీసింది కొందరు సభ్యులు ఆ రీతిగా జాట్‌లను కూడా పి.బ.త.లో చేర్చటం, మండల్ కమిషన్ నివేదిక అమలును ఇంకా ఎంతో ఆలస్యం అయ్యేట్లు చేయగలదని భయపడటం చేత, సభలో వారు కలవరం సృష్టించారు

జర్మనీలో టీచర్లకు గడ్డురోజులు

తూర్పు బెర్లిన్, మే 25 : 6,700 మంది పాఠశాల డైరెక్టర్‌లను, దేశంలోని యువతకు మార్క్సిస్టు సిద్ధాంతాన్ని నూరిపోసిన వందలాది ఉపాధ్యాయులను ఉద్యోగాలనుంచి తొలగించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని తూర్పు జర్మనీ విద్యార్థులు కొనియాడారు. విద్యావంతులు తమ సొంత ఉద్యోగాలను పొందడానికి తిరిగి దరఖాస్తు చేసుకోవడానికి అనుమతించ వలసిఉంది. తూర్పు, పశ్చిమ జర్మనీలు ఐక్యం కావడంతో వచ్చిన మార్పులకు అనుగుణంగా విద్యా విధానాన్ని మరమ్మత్తు చేయడంలో ఇది ఒక ముఖ్యమైన నిర్ణయమని విద్యార్థులు తెలిపారు.

తూర్పు బెర్లిన్‌లోని హంబోల్ట్ విశ్వవిద్యాలయానికి చెందిన 22 సంవత్సరాల వయస్సుగల ఇంగ్లీషు విద్యార్థి అన్నెత్తి బ్లోట్నర్ మాట్లాడుతూ గత సంవత్సరాలు పాత ప్రభుత్వాన్ని కూలగొట్టిన తిరుగుబాటు చాలా మందిని ఇబ్బంది పెట్టినప్పటికీ ఉన్నత విద్యావంతులకు ఉద్యోగాలు కల్పించడం న్యాయ సమ్మతమేనని అన్నారు.

ఈ 6,700 మంది పాఠశాలల అధికారులతోపాటు మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాంతంలో ఆరితేరిన 550 మంది ప్రొఫెసర్‌లు, వందలాదిమంది ఉపాధ్యాయులను కూడా ఉద్యోగాల నుండి తొలగించనున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలిపారు.

పాఠశాలల అధికారాలు తమ పాత ఉద్యోగాలకోసం తిరిగి దరఖాస్తు పెట్టుకోవడానికి, ప్రొఫెసర్‌లు కొత్త ఉద్యోగాలు చూసుకోవడానికి అనుమతించనున్నట్లు ఆయన తెలిపారు.

మత అల్లర్లను అనుమతించం:యాదవ్

న్యూఢిల్లీ, మే 25 అయోధ్యలో రామాలయం నిర్మాణానికి జూన్ 8న శంకుస్థాపన చేస్తామని విశ్వహిందూ పరిషత్ ప్రకటించినప్పటికి రాష్ట్రంలో మత అల్లర్లు జరగటాన్ని రాష్ట్ర ప్రభుత్వం సహించదని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్ యాదవ్ ప్రకటించారు

"మత భావాలను రెచ్చగొడితే ఎంతటి గొప్ప రాజకీయ, మత నాయకుడినైనా సహించేది లేదు. వారిపట్ల కఠినంగా, దృఢంగా వ్యవహరిస్తాం" మాహార్లివారు ఇందుకు పాల్పడినా సహించే ప్రసక్తి లేదు" అని గురువారం ఇక్కడ జరిగిన జాతీయ సదస్సులో ప్రసంగిస్తూ శ్రీ యాదవ్ చెప్పారు. కోర్టు ముందు ఉన్న ఈ వివాదంలో న్యాయ స్థానం ఆదేశాన్ని ధిక్కరించటమంటే ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బ తీయటమేనన్నారు.

ఆస్ట్రేలియాపర్యటనకు ఆంధ్రవాలీబాల్ జట్టు

హైదరాబాద్, మే 25 జూలైలో మెల్‌బోర్న్‌లో జరుగనున్న ఆస్ట్రేలియా ఓపెన్ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీలలో జాతీయ ఛాంపియన్ అయిన ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ జట్టు పాల్గొంటుంది.

ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ సంఘం కార్యదర్శి శ్రీ ఎల్. వెంకట్రామ్ రెడ్డి గురువారం విలేఖరులకు ఈ సంగతి తెలిపారు. జాతీయ ఛాంపియన్ అయినందున ఆంధ్రప్రదేశ్ వాలీబాల్ జట్టును ఈ టోర్నీలో పాల్గొన వలసిందిగా ఆస్ట్రేలియా వాలీబాల్ సమాఖ్య ఆహ్వానించిందని ఆయన వివరించారు.

ఇద్దరు అధికారులతో సహా 18 మంది సభ్యులుగల ఆంధ్ర వాలీబాల్ జట్టు ఆస్ట్రేలియా బయలుదేరి వెళ్తుంది.

పౌండ్ స్టెర్లింగ్ రేటు 10పైసలు చౌక

బొంబాయి, మే 25: భారత రిజర్వు బ్యాంకు రూపాయి విలువను 0.34 శాతం పెంచిన దృష్ట్యా పౌండ్ స్టెర్లింగ్ ఇదివరకటి కంటె 10పైసలు చౌకగా లభిస్తుంది.

గతంలో పౌండు స్టెర్లింగ్ వెలువరు. 29.40లు వుంది. అది ఇప్పుడు రు. 29 30 లకు లభిస్తుంది.

పడవబోల్తా 6గురిమృతి

విశాఖపట్నం, మే 25 (నవవార్త) : కశింకోట మండలం వెదురువర్తి వద్ద శారదానది దాటుతున్న 12 గురు వ్యక్తులున్న పడవ మునిగిపోగా ఆరుగురు మరణించారు ఈ సంఘటన బుధవారం నాడు జరిగింది.

మరణించిన వారిలో ఉమ్మలాడకు చెందిన సరగదం శేషు(6), యొల్లేటి చిన్నారావు (33), యొల్లేటి పార్వతి (25), యొల్లేటి జగదీశ్వరరావు (6), సరగదం సుశీల (22) గాను, దిగాడ గ్రామానికి చెందిన సి.బి. రెడ్డి సూరిబాబు ఉన్నారు.

వెదురువర్తి గ్రామం నుండి బయలుదేరిన పడవ శారదానది దాటుతూ 20 కి. మీటర్లు నదిలోకి వెళ్ళిన తరువాత పడవబోల్తా పడి పడవలో ప్రయాణం చేస్తున్నవారు నీటిలో పడిపోయారు. ఇందులో ఆరుగురు వ్యక్తులు మాత్రం ప్రాణాలు కాపాడుకున్నారు. పడవ నడిపే వ్యక్తి కూడా ప్రమాదం నుండి తప్పించుకున్నాడు. మరణించిన వారిలో సరగదం శేషు (6) అనే బాలుని శవం మాత్రం దొరికింది.

నీటికోసం గూడూరువాసుల గగ్గోలు

గూడూరు, మే 25 [నవవార్త] : 80 వేలకుపైగా జనాభా కలిగి వున్న గూడూరు పట్టణం అధికారుల నిర్లక్ష్యం వల్లపట్టణంలోని పలు ప్రాంతాలకు నీరు సరఫరా లేక పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పెరిగిన జనాభా అవసరాల మేరకు పట్టణానికి 15 లక్షల గ్యాలన్ల నీరు అవసరం కాగా గూడూరు మునిసిపాలిటీ ప్రస్తుతం 9 లక్షల గ్యాలన్ల నీటిని మాత్రమే సరఫరా చేస్తోంది. ప్రజారోగ్యశాఖ, మున్సిపల్ అధికారులు బాధ్యతతో వ్యవహరించి నిర్మించిన మూడు పాయింట్ల నుంచి వాలయాయనందపురంలోని రిజర్వాయర్‌కు నీరు అందించేందుకు పెపులైన్ల నిర్మాణం జరినప్పటికీ, వల్ల కాల్వ వద్ద పంప్‌షెడ్ నిర్మించడంలో సంబంధిత అధికారులు చేస్తున్న జాప్యం పట్టణంలో నీటి సమస్య ఏర్పడేందుకు మరో కారణమై వుంది. ఈ మూడు పాయింట్లలో నీరు వాడుకొనేందుకు పంప్ షెడ్ నిర్మాణం జరగపోవడంతో ఆ నీటిని ఆ ప్రాంత ప్రజలు వాడుకొంటున్నారు.

ప్రస్తుతం నీరందక పట్టణంలోకి

నీటికోసం అవస్థపడుతున్న గూడూరు వాసులు

నిర్మాణంలో వున్న పథకాలను పూర్తి చేసి వున్నట్లయితే పట్టణం ఇప్పుడు ఇంత నీటి కొరతను ఎదుర్కోవలసి ఉండేది కాదు. మార్చి వెలాఖరుకే పూర్తికావలసియున్న మాస్టర్ ప్లాన్ నీటి పథకం నిర్మాణం నిధుల కొరత కారణంగా నత్తనడక నడుస్తోంది. 72 లక్షల రూపాయల వ్యయంతో ప్రారంభించిన నీటి పథకం పూర్తి అయివున్నట్లయితే పట్టణంలోని మొత్తం ప్రజలు 2000వ సంవత్సరం వరకు నీటి సమస్యకు గురి అయ్యే వారు కారు

పైప్ వాటర్ వర్క్సు ఓల్డు వాటర్ వర్క్సు నిర్మించిన పైపులైన్ల ద్వారా పట్టణానికి సరఫరా అయ్యే నీటిలో మూడింట రెండు వంతుల జనాభా వున్న తూర్పు గూడురుకు కేవలం 3 లక్షల గాలన్ల నీరు అందుతుండగా, మిగిలిన మూడోవంతు జనాభా కలిగిన పడమర గూడూరు ప్రాంతానికి 6 లక్షల గ్యాలన్ల నీరు అందుతోంది. చల్ల కాల్వ ప్రాంతాల్లో మాస్టర్ ప్లాన్ కింద బనిగి సాహెబ్ పేట, తూర్పు వీధి, పూలతోట, పాడ్కోకాలనీ, విఘ్నేశ్వరపురం, కర్లాలపాళెం, రాణీపేట, వాలయానందపురం, నలజాలమ్మ వీధి సత్రం నారాయణమ్మ వీధి, మెట్టపాళెం తదితర తూర్పు గూడూరు ప్రాంత ప్రజలు మంచినీటికి తీవ్ర అవస్థలు పడుచున్నారు. కనుక అధికారులు ఇకనైనా తగిన చర్యలుగైకొని పైప్‌వాటర్ వర్క్సు నుంచి తూర్పుగూడురులోని వాటర్ వర్క్సు కున్న 12 అంగుళాల పైపులైనుకు ఓల్డు వాటర్ వర్క్సు నుంచి మాతవ్యానగర్ రిజర్వాయర్‌కున్న పైపులైన్లకి ఇంటర్ కనెక్షన్‌లు ఇచ్చేందుకు ప్రజారోగ్య శాఖ అధికారులు ముందుకు రావల్సి వుంది. కాగా పైపు లైన్ల వాల్వుల నిర్వహణలో లీకేజీల నరికట్టడంలో మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తే మంచి నీటి సమస్య పరిష్కారమయ్యేందుకు వీలవుతుంది.

కాగా ప్రస్తుతం గూడూరు పట్ట

ఆరబ్ శిఖరాగ్రసభకు సిరియాను రప్పించే యత్నం

బాగ్దాద్, మే 25: మే 28 నుంచి ఇక్కడ ప్రారంభయ్యే ప్రత్యేక అరబ్ శిఖరాగ్ర సమావేశంకి హాజరవ వలసిందిగా సిరియాకు నచ్చ చెప్పటానికి కొన్ని అరబ్ దేశాలు ముఖ్యంగా సౌదీ అరేబియా తోర్డాన్ తీవ్ర ప్రయత్నాలు సాగిస్తున్నాయి.

జోర్డాన్ నదికి పశ్చిమ తీరంలోను, గాజా ప్రాంతంలోను సోవియెట్ యూదులకు ఆవాసం ఏర్పరచడం, ఇజ్రాయెల్ విస్తరణ కాంక్షల నహ, తమ ప్రాంతంలోని అనేక సమస్యలను చర్చించేందుకు జరుపుతున్న యీ శిఖరాగ్ర సమావేశానికి సిరియా అధ్యక్షుడు హాఫీజ్ అస్సద్ తప్పక హాజరయేట్లు ఆయనకు నచ్చచెప్పే ప్రయత్నాలు సాగుతున్నాయి. అంతకు ముందు, అధ్యక్షులు శ్రీ హాఫీజ్ అస్సద్ సమావేశానికి తాము హాజరు కాజాలమని ఇరాక్‌కు వర్తమానం పంపి ఉన్నారు.

పాలెస్తీనా అధినేత యాసర్ అరాఫత్ కొరవపై యీ సమావేశం జరుపుతున్నారు. సోవియెట్ యూదులు భారీ సంఖ్యలో వలస రావటం గురించి, ఆక్రమిత అరబ్ భూములలో వారి నివాసం ఏర్పాటు చేయటం గురించీ, శ్రీ అరాఫత్ తన తీవ్ర కలవరం వ్యక్తం చేశారు.

శిఖరాగ్ర సభను విజయవంతం చేయాలని ఇరాక్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. సిరియా మినహా అన్ని యితర అరబ్ రాజ్యాల నాయకులూ, యీ ప్రత్యేక శిఖరాగ్ర సభకు రావటానికి సుముఖత వ్యక్తం చేశారు.

ఇరాక్‌తో సరైన ఇరుగుపొరుగు సంబంధాలు లేకపోవటం చేతనే బాగ్దాద్‌లో యీ అధినాయక సభ నిర్వహణకి, సిరియా వ్యతిరేకంగా ఉంది.

అరబ్ బాత్‌పార్టీలోని రెండు విభిన్న వర్గాలు ఇరాక్, సిరియాలలో పాలన నిర్వహిస్తున్నవి.

సింధుశాఖ యుద్ధంలో ఇరాన్‌కు సిరియా మద్దతు ఇచ్చినందువలన కూడా ఉభయ దేశాల మధ్యా విభేదాలు పొడసూపాయి. 1977లో అవి రెండు, దౌత్య సంబంధాలను త్రెంచి వేసుకొన్నాయి. లెబనాన్ సంక్షోభం, అరబ్ దేశాల మధ్య సహకారం, పాలెస్తీనా సమస్యకు సంబంధించిన శాంతి సంప్రదింపులూ శిఖరాగ్ర సమావేశంలో చర్చకు వస్తాయి.

అరబ్ దేశాల మధ్య సహకారం మరింత సంఘటిత పరిచే నిమిత్తం. ఇటేవల, ఇరాక్, ఈజిప్ట్, యెమెన్, జోర్డాన్ అరబ్ కో-ఆపరేషన్ కవున్సిల్ ఎ.సి.సి. ఏర్పాటు చేశాయి. ఎ.సి.సి, సింధుశాఖ కోఆపరేషన్ కౌన్సిల్, అరబ్ ప్రపంచంలో ప్రధానమైన రెండు ప్రాంతీయ సహకార గ్రూప్‌లుగా అభివ్యక్తం అయినవి. సిరియా మాత్రం యీ రెండు గ్రూప్‌లలో ఎందులోనూ లేదు.



శనివారం
26-5-90

ఉదయం

6-00: యు.జి.సి.
7-00 సుప్రభాత్, సమాచార్, మనీ మాటర్స్, ఆంగ్లంలో వార్తలు, దేశభక్తి గీతం
9-00: టెలిస్కూల్
12-00 యు జి.సి.

సాయంత్రం

5-00: పాశ్చాత్య సంగీతం
5-30: 'పిచ్చివంతులు' తెలుగు సినిమా 'తారాగణం' మురళీమోహన్, రావుగోపాలరావు, కవిత, సత్యనారాయణ, నూతన్ ప్రసాద్ మొదలగువారు దర్శకుడు: రాజాచంద్ర, సంగీతం. చక్రవర్తి.
7-30: తెలుగులోవార్తలు
7-45· సినిమా తరువాయి భాగం
8-10· స్పాన్సర్డ్ సీరియల్

జాతీయ కార్యక్రమాలు

8-40: హిందీలో వార్తలు
9-00· తెనాలి రామ (12వ భాగం)

తెనాలి రామ

తెనాలి రామ కొలువులో ఎక్కువ సమయం గడపటం వల్ల అర్ధరాత్రి సమయాలలో ఇంటికి వస్తుంటాడు భర్త ఆరోగ్యం ఈ విధంగా పాడౌతుందని భార్య ఆందోళన చెందుతుంది కాని తెనాలి రామ భార్యని బాధపడవద్దని చెప్పిన కాసేపటికి కళ్ళు తిరిగివడిపోతాడు. భర్త ఆరోగ్యం పూర్తిగా చెడిందని భార్య భావించి వైద్యుని కోసం వెళ్తుంది. కాని ఆ వైద్యుడు చాలా దురాశాపరుడు. ఈ విషయం క్రితంలో తెనాలి రామ భార్యకు చెప్తాడు. అయినా భార్య వైద్యుని వద్దకు వెళ్తుంది. తెనాలి రామకు వైద్యం చేయటానికి వంద బంగారు నాణాలను వైద్యుడు అడుగుతాడు. అంత ధనం ఇచ్చి వైద్యం చేయించుకోవటానికి రామ అంగీకరించడు. భార్య బలవంతంపై మరుసటి రోజు వైద్యుడు వస్తాడు రామ డబ్బు లేదని అంటాడు. అపుడు వైద్యుడు అవుని అమ్మి ఇమ్మంటాడు. దానికి ఒప్పుకున్న తర్వాత వైద్యునికి ఒక రాగి నాణెం ఇస్తాడు దీనిపై ఆగ్రహించిన వైద్యుడు వంద బంగారు నాణాలను ఇస్తానని చెప్పి ఒక రాగి నాణెం ఇచ్చి తెనాలి రామ తనను మోసగించాడని రాజుకి ఫిర్యాదు చేస్తాడు. రాజు తెనాలి రామని పిలిచి విచారిస్తాడు అవుని అమ్మి ధనం ఇమ్మని వైద్యుడు అడిగినందు వల్ల అవుని అమ్మగా వచ్చిన ఒక రాగి నాణెంను వైద్యునికి ఇచ్చినట్లుగా చెప్పి అందర్ని ఆశ్చర్యపరుస్తాడు. అవును ఫలానా వారికే అమ్మాలన్న షరతు లేదు కాబట్టి-తన భార్యకే అమ్మానని తెనాలి రామ ప్రకటించగా సభ అంతా ఘొల్లుమని నవ్వుకుంది.

9-30: ది న్యూస్
9-50: ది స్వార్డ్ ఆఫ్ టిప్పుసుల్తాన్
10-50: సార్వభౌ నాటకోత్సవాలపై నివేదిక
11-15: వార్తల్లో ముఖ్యాంశాలు

అకాశవాణి శనివారం 26-5-90

ఉదయం

6-10: భక్తిరంజని
7-00 సూక్తిసుధ
7-05. తెలుగులో వార్తలు
7-15: 'ఇంటికి దూపం ఇల్లాలే' సీరియల్ నాటిక
7-35: వెలుగుబాటు డా.సీతారామి రెడ్డితో ఇంటర్వ్యూ
8-30: వాద్య సంగీతం

మధ్యాహ్నం

2-10. రవిశంకర్‌చే సితార్
2-30: బాలల కార్యక్రమం 'పాలవెల్లి'

సాయంత్రం

5-30: యువవాణి డా ఎస్ మదన్ మోహన్ ప్రసంగం
6-25: వల్లెసీమలు (ఈమనిసర్వంత్‌తో ఇంటర్వ్యూ)
7-15: పంటసీమలు
8-00: లలిత సంగీతం-ఎస్.శారద
8-15: హిందీ పాఠం
9-15: 'నడుస్తున్న చరిత్ర' శ్రీ టి. ప్రకాష్
9-30: జాతీయ సంగీత కార్యక్రమం

సిండికేట్ బ్యాంక్ అధికారుల ధర్నాలు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, మే 25 : తమ న్యాయమైన కోర్కెల కోసం గత రెండు నెలలుగా ఉద్యమం నడుపుతున్న సిండికేట్ బ్యాంక్ అధికారులను యాజమాన్యం అక్రమంగా బదిలీలు సస్పెన్షన్‌లు చేస్తున్నందుకు నిరసనగా నగరంలోని అన్ని జోనల్ కార్యాలయాల ముందు ఈనెల 21 నుండి 23 వరకు ధర్నా చేసినట్లు అఖిలభారత్ బ్యాంక్ అధికారుల సమాఖ్య నేడొక ప్రకటనలో తెలిపింది.

మణిపూర్‌లో ఉన్న సిండికేట్ బ్యాంక్ ముఖ్య కార్యాలయం ముందు ఈనెల 28 నుంచి జూన్ 1 వరకు ధర్నా చేయనున్నట్లు ఆ ప్రకటనలో తెలిపారు

కొరియాకు జపాన్ చక్రవర్తి క్షమాపణ

టోక్యో, మే 25: కొరియాను 1910-1945ల మధ్య కాలంలో ఆక్రమించుకొని బలవంతగా జపాన్ చేసినందుకు విచారాన్ని, క్షమాపణలు తెలియజేస్తూ చక్రవర్తి అకిహిటో గురువారం నాడు ఒక ప్రకటన చేశారు.

ఈ ప్రకటనలో పదజాలాన్ని జాగ్రత్తగా ఏరికూర్చారు. ప్రస్తుతం జపాన్‌లో పర్యటిస్తున్న దక్షిణ కొరియా అధ్యక్షుని గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో అకిహిటో ప్రసంగించారు. "ఈ శతాబ్దంలోనే మన మధ్య దురదృష్టకరమైన గతం వుండటం విచారకరమైనదని నా తండ్రి 1984లో చెప్పారు ఇది పునరావృతం కారాదని కోరుకుంటున్నాను. ఈ దురదృష్టకరమైన కాలంలో నా దేశంవల్ల మీ ప్రజలు పడిన బాధలకు విచారం వ్యక్తం చేస్తున్నాను" అని అకిహిటో అన్నారు. అయితే జపాన్ చాల స్పష్టంగా క్షమాపణలు చెప్పాలని కొరియా కోరుతున్నది.

UPSC

Advt. No. 10

Applications on prescribed form are invited by the 14th June, 1990 (21st June, 1990 for applicants from abroad and to those posting applications from Andaman & Nicobar Islands, Lakshadweep, States/Union Territories in the North Eastern region, Ladakh division of J&K State, Sikkim, Pangi sub division of Chamba, Lahaul & Spiti districts of Himachal Pradesh) Pay Scale (Approx Total Emoluments excluding HRA & CCA) & Upper age limits immediately follow the name of the post

AGRICULTURE MINISTRY

1. One Sr Instructor at Farm Machinery Trg & Testing Instt, Deptt of Agri & Coop. Rs 2000-3500 (T E Rs 2760) 30 yrs EQ (i) Deg in Agril Engg or eqv (ii) 2 yrs exp in teaching and/or exp in operation and maintenance of tractor and agril implements/ machinery

COMMERCE MINISTRY

2. Four Scientific Asstts (Chemical), National Test House, Deptt of Supply, *(1 post each resvd for SC & ST)*, Rs 1640-2900 (T E Rs.2263) 30 yrs EQ Master s deg in Chemistry (Pure or Applied or Industrial or deg in Chemical Engg or Chemical Technology or eqv

3. One Scientific Offcr (Mechanical), National Test House, Deptt of Supply. Rs 2000-3500 (T E Rs 2760) 30 yrs EQ (i) Deg in Mechanical Engg or Metallurgy or eqv (ii) 2 yrs exp in a Mechanical Testing Lab

DEFENCE MINISTRY

4. Seventeen Civilian Gliding Instructors, Dte General of NCC. *(3 & 2 posts resvd for SC & ST)* Rs 2200-4000 (T E Rs 3036) 35 yrs EQ (i) Deg or eqv (ii) 200 hrs of exp on Glider as a Pilot in Command of which 50 hrs in dual instructional flying as Instructor OR Pilot 'A Licence with a minimum of 100 hrs exp on Glider as Pilot in Command of which 50 hrs as dual instructional flying as Instructor OR Commercial Pilot 'B' Licence with minimum of 50 hrs exp on glider as Pilot in Command of which 25 hrs in dual instructional flying as Instructor (iii) Exp of instructing on primary, secondary or higher performance gliders

5. One Lecturer, Dte General of Signals, Army Hqrs., *(Resvd for SC)* Rs 2200-4000 (T E Rs 3036) 40 yrs EQ 2nd Cl Deg in Telecommunication Engg/Electronics or allied subjects or 2nd Cl Master's deg in Physics with Electronics or Wireless as special subjects or 2nd Cl Master's deg in Maths or eqv with atleast 3 yrs teaching/res professional exp in any one of the following subjects (a) Physics, (b) Maths, (c) Telecommunication Engg, (d) Electronics and other allied subjects OR 2nd Cl Master's deg in Telecommunication Engg/ Electronics and other allied subjects OR Doctorate deg in Physics with specialisation in Electronics or Wireless or Doctorate in Maths or eqv

6. One Master in Physics, Rashtriya Indian Military College. *(Resvd for SC)* Rs 2000-3200 (T E Rs 2760) 35 yrs EQ (i) Master's deg in Physics or eqv (ii) Deg or dip in teaching or eqv (iii) One yr's teaching exp in a recog educational Instn SPECIAL CONCESSIONS (a) Dearness Allowance as per Govt orders issued from time to time (b) House Rent Allowance @ 220/- p m if accommodation is not provided (c) Hill Compensatory Allowance @ Rs 150/- p m (d) Free messing facility during the session with the cadets (e) Gratuity on retirement (f) Family pension in case of death of Govt Servant before or after retirement (g) 91 days vacation leave in addition to 12 days casual leave in a year (h) Leave Travel Concessions to home town including for family once in two yrs (i) Leave travel concessions to any place in India, including for family once in four yrs (j) Reimbursement of medical expenses on treatment, including for family (k) Free education facilities to eligible sons provided there is a vacancy

HEALTH & F.W. MINISTRY

7. One Physician (Cardiology), Deptt of Health. Rs 3000-5000 plus NPA (T E Rs 5180) 45 yrs EQ (i) A recog medical qual (ii) Post Grad quals in the speciality (iii) 3 yrs work in a respons position connected with the speciality of Cardiology

8. Four Pathologists/Asstt Dirs (Pathology), Deptt of Health. *(2 posts resvd for SC)* Rs 3000-5000 plus NPA (T E Rs 5180) 45 yrs EQ (i) A recog medical qual (ii) Post Grad deg quals in Pathology (iii) 3/5 yrs exp in the concerned speciality in the case of post grad deg/dip holders respectively SPECIAL CONCESSIONS . for A & N Islands & Lakshadweep (a) Special Compensatory allowance @ Rs 525/- 650/- p m (b) Special duty allowance 25% of basic pay subject to maximum of Rs 400/- p m

9. Eight Eye Specialists, Deptt of Health. *(2 posts resvd for SC)* Rs 3000-5000 plus NPA (T E Rs 5180) 45 yrs EQ (i) A recog medical qual (ii) Post Grad quals in the speciality (iii) 3/5 yrs exp in the concerned speciality in the case of post grad deg/dip holders respectively SPECIAL CONCESSIONS . For A&N & Lakshadweep (a) Special Compensatory Allowance Rs. 525/- 650/- p m (b) Special duty allowance 25% of basic pay subject to maximum of Rs 400/- p m

10. Eight E.N.T. Specialists, Deptt of Health. *(2 posts resvd for SC)* Rs 3000-5000 plus NPA (T E Rs.5180) 45 yrs EQ (i) A recog medical qual (ii) Post Grad quals in the speciality (iii) 3/5 yrs work in the concerned speciality in the case of post grad deg/dip holders respectively SPECIAL CONCESSIONS For A&N Admn (a) Special Compensatory Allowance @ Rs 525/- 650/- p m (b) Special Duty Allowance 25% of basic pay subject to maximum of Rs 400/- p m

11. Eight Dermatologists (Skin Specialists), Deptt of Health. *(1 post each resvd for SC & ST)* Rs 3000-5000 plus NPA (T.E Rs 5180) 45 yrs EQ (i) A recog medical qual (ii) Post Grad quals in the speciality i e MD (Dermatology), MD (Dermatology & Venereology), Speciality Board of Dermatology (USA), DD or eqv (iii) 3/5 yrs work in the respons position connected with the speciality of Dermatology in the case of post grad deg/dip holders respectively SPECIAL CONCESSIONS For A&N Admn (a) Special Comensatory Allowance @ Rs 525/- 650/- p m (b) Special duty allowance 25% of basic pay subject to maximum of Rs 400/- p.m

INFORMATION & BROADCASTING MINISTRY

12. Two Art Dirs, Films Div. *(1 post resvd for ST)* Rs 2000-3200 (T E Rs 2760) 30 yrs EQ (i) A deg or eqv dip in Fine Arts of a recog Univ/Instt (ii) 5 yrs exp in a supervisory capacity in Film Industry

INDUSTRY MINISTRY

13. Eight (1 permanent plus 7 temporary) Asstt Dirs, Gr I (Chemical), Deptt of Small Scale Industries & Agro & Rural Industries. SIDO. *(1 temporary post each resvd for SC & ST)* Rs 2200-4000 (T E Rs 3036) 35 yrs EQ (i) Master's deg in Chemistry or Industrial Chemistry/deg in Chemical Technology or Chemical Engg from a recog Univ/Instn or eqv. (ii) About 3 yrs exp in a respons capacity in a technical orgn or industrial concern of repute in Drugs, Pharmaceuticals, Fine Chemicals, Matches, Rubber and Plastics or other allied products

LAW & JUSTICE MINISTRY

14. One Central Govt Advocate, Deptt of Legal Affairs. Rs 4500-5700 (T E Rs 5830) 50 yrs. EQ Shd be an Advocate as defined in Advocates Act, 1961 (25 of 1961) who has practised as such for 12 yrs incl the period during which he had practised as Solicitor/ Attorney of the High Court of Bombay or Calcutta prior to 1 1 1977 OR An Advocate coming within the proviso to rule 1 of Chapter 1 of the Calcutta High Court (Original Side) Rules, 1914 who has practised as such

విశాలభారతం

టిప్పు ఖడ్గ 'ధారా' వాహిక తీరుతెన్నులు

దూరదర్శన్ చరిత్రలో మే 19 రాత్రి ఒక మైలురాయిగా పరిగణించవచ్చు. ఎట్టకేలకు టిప్పుసుల్తాన్‌పై శ్రీ సంజయ్‌ఖాన్ నిర్మించిన "ది స్వోర్డ్ ఆఫ్ టిప్పుసుల్తాన్" (టిప్పు సుల్తాన్ కరవాలం) ధారావాహికంగా టివీ ప్రసారం దూరదర్శన్‌లో ప్రారంభం అయిన రాత్రి అది.

అయితే టిప్పు చరిత్ర బుల్లి తెరపై ధారావాహిక ప్రసారం ఎట్టకేలకు ప్రారంభం కావటానికి ముందు దానిపై విమర్శలు, ప్రతి విమర్శలు, ఖండన మండనలు అత్యంత విస్తారంగా పత్రికల్లో కూడా "ధారావాహికం"గా సాగాయి. ఇదొక గిన్నిస్ పుస్తకంలో ఎక్కి తగిన రికార్డు. మరే యితర టెలివిజన్ ప్రసార ధారావాహిక కార్యక్రమంపైనా ఇంత ఎక్కువ కాలం విమర్శలు సాగలేదు.

గత వైభవం పునరుజ్జీవింప చేయాలనే వాదాన్ని యీ "టిప్పు సుల్తాన్ ఖడ్గం" గట్టిగా ప్రతిఫలిస్తున్నది. ఈ సందర్భంగా చెలరేగిన ఉద్రిక్తతను, దాని ఉధృతికి పోలిక చెప్పాలంటే, రామజన్మభూమి, బబరీ మశీదు వివాదమే అందుకు ఢీటుగా సరిపోతుంది.

మైలురాయి అని పేర్కొన్న యీ ధారావాహిక వాస్తవ ప్రాధాన్యాన్ని బేరీజు వేయటానికి, యీ ఫిలిం నిర్మాణంలో అవుచిత్యం ప్రశ్నను, యీ ధారావాహికలోని యోగ్యతా అంశాలను విడవిడిగా పరిగణించటం సమంజసం. రెండింటినీ కలగాపులగం చేయకూడదు. అట్లా విడివిడిగా పరిగణిస్తేనేగాని అందలి యథార్థ ప్రాముఖ్యత కళ్లకు కట్టదు.

టిప్పు సుల్తాన్ టెలి సీరియల్ వివాదం వెనుక భారతీయ చరిత్ర గురించి చరిత్రకారులు సృష్టించిన ఒక ఆశయ పూరితమైన భావావేశ దృక్పథం గోచరిస్తుంది. చరిత్రకారులు "జాతీయ వీరుల" జాబితా ఒకటి స్థిరపరచినంత పని చేశారు. ఆ జాబితాలో అశోకుడు, అక్బర్, శివాజీ, గాంధీజీ, నెహ్రూ, ఆజాద్ ప్రభృతులు "ప్రతిష్ఠించబడ్డారు". ఈ జాబితాలో చేర్చబడక అవలగా నెట్టివేయబడిన వారిలో ఘజ్నీలు, ఖిల్జీలు, ఔరంగజేబ్‌లు ఇంకా అనేకులు వున్నారు.

ఇదంతా మన స్కూలు, కాలేజి పాఠ్య పుస్తకాలలో ఇతర విద్యాప్రసార సాధనాలలో ప్రతిబింబిస్తుంది.

టిప్పు సుల్తాన్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, వీరిద్దరికి చరిత్రలో ప్రత్యక్షమైన ఉన్నత మానవీయ స్థానంలో పేర్కొనబడిన ప్రముఖుల స్థానం కాకుండా, ఒక ప్రత్యేక నెలవు, కొన్ని సంశయాలు వారి చుట్టూ ఆవరించివున్నందున పర్యవసానంగా కేటాయించారు. టిప్పును అట్లా నెట్టివేయటానికి ఆయన క్రూర ఇక్షణాలు, హిందూ వ్యతిరేక వైఖరి ప్రధానమైన గుణాలుగా పేర్కొంటారు. సరే ఇక నేతాజీ విషయంలో ఆయనపట్ల సంప్రదాయం ఆచార పద్ధతిలోని పూజనీయ భావమే పరిఢవిల్లుతున్నది. కాని నేతాజీ రెండో ప్రపంచ యుద్ధంలో నియంతల పక్షాన మొగ్గుచూపిన కారణంగా ఆయనకి నెహ్రూకి ఇచ్చినంత ప్రతిపత్తి ఇవ్వటంలేదు. ఒక్క నేతాజీ గురించి తప్ప మనలో ఇతర జాతీయ నాయకుల అందరి గురించి టి.వి. సీరియల్స్ వచ్చాయి! జాతికి ఇది చాలా అవమానకరం. అయితే ప్రస్తుతం టిప్పు సుల్తాన్ విషయమే ప్రధానంగా చర్చించవలసిఉంది.

18, 19 శతాబ్దంలో జరిగిన పాలక వంశయుద్ధాలు, తమ రాజ్యాలలో సార్వభౌమాధికారం కోసం మండలాధీశ్వరులు సాగించిన యుద్ధాలు మనం అనలు విలువలను గ్రహించటంలో గందరగోళం పడేట్లు చేస్తాయి కాని మనం ప్రశాంతంగా పరిశీలించవలసి వుంది. హైదరాలీ, బ్రిటిష్‌వారిని భారత భూమి నుంచి తరిమి కొట్టటానికి శపథం చేసి, మహారాష్ట్రులతోపాటు, బ్రిటీషు వారితో పోరాడిన వీరుడు. టిప్పు సుల్తాన్ ఏమీ తక్కువ కాదు. ఆ విషయంలో తండ్రి బాటనే అనుసరించిన ధీరుడు హైదరాలీ బ్రిటీషు రాయబారితో ఇలా చెప్పాడట "బ్రిటీషు పేరును, కర్ణాటకలో నుంచి తుడిచి వేయటానికి నేను కృతనిశ్చయుడినయి దీక్షా కంకణధారిని అయ్యాను" అని టిప్పు అదే ధీరోదాత్త సంధాను అనుసరించిన యోధుడు మరి! అందుచేత టిప్పు ఏమయినా తప్పులు చేసివున్నా, ఆయనను మనం జాతీయ స్వాతంత్ర్యయోధుల సరసన నిలబెట్టవలసి ఉంటుందనేది నిర్వివాదాంశం.

ఇప్పుడు యీ ధారావాహికలో మేలు అంశాలను చెప్పటం చాలా పరిమితి పరిధిలోనే సాధ్యం అవుతుంది. ఎందుకంటే, ఇప్పటివరకు ప్రేక్షకులు చూడగల్గింది మొట్టమొదటి భాగం లేదా ఉదంతం మాత్రమే.

సంజయ్‌ఖాన్ కూడా ప్రధాన ప్రవంతిలో భాగంగా పేర్కొనవలసిన ఫిలిం నిర్మాతే. ఆయన లోగడ తీసిన ఫిల్ముల్లను బట్టిచూస్తే హైదరాలీ, టిప్పు సుల్తాన్‌ల రాజ్యం గురించి కొత్తగా చరిత్ర నిర్మాణం యీ చిత్రం ద్వారా ఆయన చేస్తారని గానీ, లేక కథలో అది వరకు తెలియని నూతన విషయాలను వెలుగులోకి తెచ్చి నూతన ఫక్కీలో చూపెట్టం జరుగుతుందని గానీ, భావించే ఆస్కారం ఏమాత్రం లేదు. సంజయ్‌ఖాన్ ఒక పురాణ గ్రంథంలో అలివర్ణించబడిన వీర పురుషుల వంటి వ్యక్తినే బుల్లి తెరపై మనకు చూపిస్తారనేది ఖాయంగా చెప్పవచ్చు. టి.వి.లో ఆరాధ్యవీరుడుగా నెహ్రూను



చూడటానికి అలవాటు పడిన ప్రేక్షకులకు ఆదివారం ఉదయాలలో పౌరాణిక కథానాయకుడు, పురాణ పురుషుల ఇతిహాసాలను చూడటానికి అలవాటుపడిన ప్రేక్షకులకు దీనిలో అభ్యంతరం వుండేందుకు ఆస్కారం వుండదు.

మరొక ముఖ్యమైన అంశం, మత ప్రమేయరహిత లౌకిక (సెక్యులర్) విధానానికి టి. వి. చిత్రాల ద్వారా సాగించే ప్రచారం ఒకటి. ముస్లిం ప్రేక్షకులకు తాను ప్రాధాన్యంగా ఇస్తానని మన్మోహన్‌దేశాయ్ పదే పదే చెబుతూ వుంటారు. "కూలి"లో పోజీ యాత్ర నిర్వహించలేని అమితాబ్ తన తండ్రికోసం ప్రార్థన చేయవలసిందని యాత్రికులను అభ్యర్థించిన ఘట్టం చూచిన ప్రేక్షకుల కండ్ల వెంట అశ్రువులు ధారాపాతంగా కురియటం చూచిన వారికి అనుభవైకవేద్యం.

అదే రీతిలో సంజయ్‌ఖాన్ కూడా, టిప్పులో (మొన్న చూపిన మొదటి భాగంలో) ముల్లాను, పండితుని కూడా "నమస్కారం", "ఆదాబ్" అభినందనలతో చూపెట్టటం గమనిస్తే సెక్యులర్ ప్రచార ధోరణిని సాగిస్తారని పసిగట్టవచ్చు. ఆ మొదటి కథలో టిప్పు తాత ఫతేమహమ్మద్ వివాహం చేసుకోవటం గురించినది ఆ వధువు, హైదరాలీ కన్న తల్లి అవుతుంది యుద్ధ దృశ్యాలు పౌరాణిక కథా చిత్రాల ఫక్కీలో ఫెళా ఫెళార్భాటంతోనే సాగాయి.

హైదరాలీ, టిప్పుసుల్తాన్‌ల కథ టి.వి. కోసం అందుకు తగ్గట్టుగా నిర్మించబడింది. కర్ణాటకలో సూఫీ, భక్తి సంప్రదాయాలు మేళవించాయి. హైదరాలీ ఇక్షరాలా "భూమి పుత్రుడు" హైదరాలీ, టిప్పు, విస్తృత అర్థంలో కర్ణాటకలో భూమి జన్మభూమి అయిన అచ్చమైన స్థానిక మహావీరులు.

విశ్వదర్శనం

నేపాల్ తాత్కాలిక ప్రభుత్వంలో సామర్థ్యం కొరవడిందా?

నేపాల్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఆవిర్భవించి నెల రోజులు దాటింది.

30 సంవత్సరాలుగా రాచరిక వ్యవస్థకు సలాము చేసిన గులాం పాత్ర నుంచి బయట పడడానికి జనబాహాళ్యం యిప్పుడిప్పుడే ప్రయత్నిస్తోంది.

రేడియో నేపాల్‌లోను, నేపాల్ టి.విలోను నేపాలీ కాంగ్రెస్ యునైటెడ్ వామపక్ష సంఘటన తాత్కాలిక ప్రభుత్వ నాయకుల విధాన ప్రకటనలను నేపాలీలు చెవులు రిక్కించుకొని వినడం ప్రారంభించారు.

ముఖ్యంగా నేపాలీ కాంగ్రెస్ అధినాయకుడు గణేష్‌మానసింగ్ ముఖం టి.వి. తెరపై కనిపిస్తే చాలు, ప్రజలు మంత్రముగ్ధులయి నిలబడిపోతున్నారు. 35 రోజుల క్రితం వరకు టి.వి. తెర మీద దాదాపు ప్రతి కార్యక్రమంలోను కనిపించిన రాజు బీరేంద్ర యిప్పుడు వార్తల్లోని ముఖ్యాంశాలలోకి రావడం లేదు! గతంలో మార్కెట్ ప్రదేశాలలోను, ప్రభుత్వ కార్యాలయాలలోను, షాపులలోను, ప్రయివేటు సంస్థలలోను రాజు బీరేంద్ర, రాణి అయిశ్వర్యల ఛాయా చిత్రాలు కనిపించేవి. వాటికి పూల మాలలు వేసి పూజలు పట్టేవారు.

యిప్పుడు ఆ ఆచారం మారిపోయింది. బహిరంగ సభలలోను, ప్రభుత్వ కార్యక్రమాలలోను, రాజదంపతుల ఫొటోలు మాయమయినాయి. ప్రజా స్వామ్య వ్యవస్థలో యిదంతా అనుకున్నదే! రాజప్రాసాదం నుంచి జరిగే పాలననుంచి ప్రజాస్వామ్యబద్ధమయిన బహుళ పార్టీపాలనకు వ్యవస్థను మార్చడానికి ఉన్నత ఉద్యోగ వ్యవస్థలో సమూలమయిన మార్పులు జరగడం అవసరం! అయినా ఇంకా ఈ మార్పులు ప్రారంభం కాకపోవడం గమనార్హం.

పరిపాలన సజావుగా, సాఫీగా సాగడానికి అవసరమయిన అధికారాలను రాజు బీరేంద్ర తాత్కాలిక ప్రభుత్వానికి సంక్రమింపచేయాలని, అదే విధంగా ప్రభుత్వానికి పూర్తి సహకారాన్ని అందజేయాలని, లేనిపక్షంలో మళ్లీ ఆందోళనలు జరవగలమని, వివిధ పార్టీల, సంస్థల నాయకులు హెచ్చరించారు. రాజు బీరేంద్ర మరోసారి ప్రజాభీష్టానికి తలవొగ్గక తప్పలేదు. మే 15వ తేదీన ఆయన ఓ ప్రకటన జారీ చేశారు. బహుళ పార్టీ ప్రజాస్వామ్య పరిధిలో శాంతి, భద్రతలను పరిరక్షించడానికి తాత్కాలిక ప్రభుత్వం సాఫీగా పని చేయడానికి వీలుగా ప్రస్తుత రాజ్యాంగంలో తగు విధమయిన మార్పులను, మినహాయింపులను ప్రధానమంత్రి ప్రతిపాదించాలని ఆ ప్రకటనలో సూచించారు. ప్రభుత్వ వ్యవహారాలను, దేశ వ్యవహారాలను సజావుగా నడపడానికి అవసరమయిన చట్టపరమయిన అధికారాలు ఈ మార్పులు, చేర్పుల వల్ల ప్రభుత్వానికి సంక్రమిస్తాయి. కాని ఈ ప్రక్రియ నెల రోజులు దాటినా యింత వరకు పూర్తి కాలేదు! ఈ పని చేయడానికి కొత్త ప్రభుత్వంలో సామర్థ్యం కొరవడిందా? లేక నాయకులలో సఖ్యత, ప్రతిభ లోపించాయా అన్న సందేహాలు జనానికి కలగడం ప్రారంభించాయి.

కొత్త రాజ్యాంగాన్ని సిఫారసు చేసే నిపుణుల సంఘాన్ని యింకా నియమించడం జరగలేదు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ బిశ్వనాథ్ ఉపాధ్యాయను ఈ సంఘానికి అధ్యక్షుడుగా నియమించాలనుకున్నారు. అందరికీ యిష్టుడయిన శ్రీ ఉపాధ్యాయ మాత్రం యిందుకు సమ్మతించడంలేదని వార్తలు వస్తున్నాయి.

ప్రజాభీష్టానికి అనుకూలంగా నేపాల్‌లో బహుళ పార్టీ ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటుకు వారిని సుగమం చేసి తాను మాత్రం బ్రిటిష్ రాణి మాదిరిగా "కాన్‌స్టిట్యూషనల్ మోనార్క్"గా (దేశాధినేత) వుండిపోవడానికి బీరేంద్ర బాహాటంగా లిఖితపూర్వకంగా అంగీకరించివున్న మాట నిజం! తమకు మరిన్ని అధికారాలను సంక్రమింపజేయాలంటూ తాత్కాలిక ప్రభుత్వం రాజు బీరేంద్రపై రోజు, రోజుకి ఒత్తిడులు తెస్తోంది. ఈ పద్ధతిపట్ల రాజప్రాసాదంలో నిరసన ధ్వనులు వినిపిస్తున్నాయట! అధికారికంగా వెలువడే ప్రకటనలను, రాజప్రాసాదంలో జరిగే పరిణామాలను ఆధారంగా తీసుకుని ఈ నిరసన ధ్వనులకు భాష్యం చెప్పుకోవలసివస్తోంది. అంటే రాజ ప్రాసాదంలోని వారెవరూ బాహాటంగా అసమ్మతి వ్యక్తం చేయడం లేదన్నమాట!

ప్రధాని పదవి నుంచి మాన్‌సింగ్ శ్రేష్ఠను బర్తరఫ్ చేసిన నాటి నుంచి రాజ ప్రాసాదం నుంచి వెలువడిన అధికార ప్రకటనలలో కొన్ని నిరర్థకంగా తయారయ్యాయి. న్యాయమూర్తి ఉపాధ్యాయ అధ్యక్షతన కొత్త రాజ్యాంగం సిఫారసుల సంఘాన్ని నియమిస్తూ రాజు బీరేంద్ర జారీ చేసిన ప్రకటన మే 15 న రద్దయింది. కొత్త సంఘాన్ని ఏర్పాటు చేయడానికి సభ్యులపేర్లను ప్రతిపాదించవలసిందిగా అదే రోజున రాజు బీరేంద్ర కొత్త ప్రధాని శ్రీ భట్టారీని కోరారు.

ప్రజాస్వామ్య బద్ధమయిన రాజ్యాంగాన్ని రూపొందించాలంటే ముందు ఓటర్ల జాబితాలను సవరించవలసివుంది.

భారత్‌తో సంబంధాలు!

ఇక భారతదేశంతో సంబంధాలను మెరుగుపరుచుకునే విషయంలో కొత్త ప్రభుత్వం ఆలోచనా రీతిలో అనువరించే పద్ధతిలో స్పష్టమయిన అభిప్రాయాలు వున్న సూచనలు కనిపించడం లేదు. యిప్పుడ వున్న ప్రభుత్వం తాత్కాలిక మయినదన్న సంగతిని గుర్తుకు తెచ్చుకుంటే భారత్‌తో ఎలాంటి ఒప్పందాలను కుదుర్చుకోవడం వీలుపడదన్న విషయం స్పష్టమవుతుంది.

అంచేతనే తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని 1989 మార్చి 23వ తేదీకి ముందు నెలకొనివున్న పద్ధతిలో వాణిజ్యం రవాణా కార్యకలాపాలు సాగనిస్తాయని కోరారు. అంతేకాని ఎలాంటి ఒప్పందాలు చేసుకోలేదు. ఎన్నికలు జరిగిన తరువాత ఏర్పడే ప్రభుత్వమే ఎలాంటి ఒప్పందాలనయినా చేసుకోడానికి అధికారాలను కలిగి వుంటుంది. ఉభయ దేశాల మధ్య వాణిజ్యం, రవాణాల విషయంలో ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం, న్యూఢిల్లీలోని అధికార యంత్రాంగం కూడా అయోమయ స్థితిలో ఉన్నట్లు అనిపిస్తోంది.(వి).

కడచిన ఆదివారంనాడు గాజా ప్రాంతంలో అరబ్ కూలీలపై ఒక ఇజ్రేలీ పైవికుడు మరతుపాకీతో విచక్షణరహితంగా కాల్పులు జరిపాడు. ఆ కాల్పులలో మరణించిన ఇద్దరు అరబ్బుల మృత దేహాలను ఇజ్రేయులు తొలగిస్తున్న దృశ్యం యిది.

దివిసీమ జీవితాలు చిగురించేదెన్నడు!

తుపాను రక్కసి ప్రళయతాండవం చేసివెళ్లి షష్టంరోజులు గడిచినా నేటికీ అక్కడ స్మశాన నిశ్శబ్దం ఆవహించి వుంది. ప్రకృతి విభత్సరూపిలాలు ఆకులు రాలి, కృంగిపోయి, ఒరిగిపోయిన చెట్లు, దారిపొడుగునా కనుచూపు మేరకు ఉప్పు నీరు నిండిన పొలాలు దీనంగా స్వాగతం పలుకుతున్నాయి.

కృష్ణాజిల్లా కోడూరు, అవనిగడ్డ, నాగాయలంక మండలాల గ్రామాల్లోకి వెళ్లితే ఆ ప్రజలు దీనవదనాలతో హృదయ విదారక కథలు ఎన్నో విని పిస్తారు.

1977 ఉప్పెన నాటి భయంకర జ్ఞాపకాలు వారి మనస్సుల్లోంచి ఇంకా చెదరిపోకముందే ఇంతటి భయంకర ఉపద్రవాన్ని మరోసారి ఎదుర్కోవలసి వస్తుందని వారు వూహించ లేదు. రెండవసారి భీకర తుఫాను సర్రించిన ఆ చీకటి రాత్రి హోరునవిన్పిస్తున్న గాలిలో గుండెలు అరచేతుల్లో పిట్టపాలై వంకల్లో పెట్టుకుని జాగరం చేసిన సంఘటనలా కనులకు కట్టినట్లుగా ఆ ప్రజలు చెబుతారు.

సముద్రానికి కేవలం 7 కిలోమీటర్ల దగ్గర్లో వున్న హంసలదీవి, పాలకాయతిప్ప, ఉల్లిపాలెం గ్రామాలలో మూడు మీటర్ల కెరటం ప్రవేశించి అత్యంత తక్కువ ఇళ్లను మిగిల్చి అన్నిటిని ధ్వంసం చేసింది.

హంసలదీవికి అసలు దారి పూర్తిగా కొట్టుకుపోయింది. దాదాపు వెయ్యి జనాభాకలిగిన ఆ వూరి ప్రజలు నీరు, తిండి ఆశ్రయంలేక దీనంగా వున్నారు. కేవలం 3 పూటల మాత్రం బియ్యం హెలికాప్టర్ ద్వారా సంపిణీ చేశారుతప్ప ఏ అధికారి ఇంతవరకూ అక్కడికి వెళ్లలేదు. బావుల్లో, చెరువుల్లో, బోరింగుల్లో మొత్తం నీరంతా కలుషితమైపోయింది. పొలాల్లో ఉప్పు మేటలు వేసి చవిటిభూములయ్యాయి. పశువులకు మేత కూడా లేదు.

పూట పూటా సహాయం తీసుకొచ్చే హెలికాప్టర్ కోసం ఎదురుచూడకుండా అవస్థలు పడుతూ కోడూరుకు వెళ్లి సహాయం తెచ్చుకుంటున్నారు. పశువులమేత వెంటనే సమకూర్చాలని వారు కోరుతున్నారు.

ఉల్లిపాలెం నుండి హంసలదీవి, పాలకాయతిప్పలకు నడిచివెళ్లిన విలేఖరులకు పాలకాయలతిప్పలో మనిషి సంచారమే కన్పించలేదు. మొత్తం 150 కుటుంబాలు తుఫాను రోజు తరలిపోయి కోడూరులో తల దాచుకున్నాయి. గ్రామంలో శ్రీరామకృష్ణ మిషన్ వారు 1977 లో నిర్మించిన పక్కా ఇళ్లు మాత్రం చెక్కు చెదరకుండా వున్నాయి. కోడూరులో వున్న ఆ గ్రామ ప్రజలను ప్రశ్నిస్తే తిరిగి ఆ వూరు వెళ్లం అని ముక్తకంఠంతో జవాబిచ్చారు.

ఉల్లిపాలెం గ్రామానికొచ్చి రాగానే ప్రజలు చుట్టుముట్టారు. విలేఖర్లు వెళ్తూన్న వాహనాన్ని అడ్డంగావచ్చి నిలిచి శారయ్య అనే 80 ఏళ్ల వృద్ధుడు గద్గద స్వరంతో తన రెండెకరాల పంటపొలాన్ని చూపించాడు. తన కుటుంబం దీనిమీదే ఆధారపడివుందని, తిండికి కూడా కష్టమయ్యిందని వివరించాడు. 200 పశువులు మృతిచెందాయి. ఇద్దరు చనిపోయారు. 1800 ఎకరాల్లో వరి దాన్యా, సార్వా రెండు పంటలు నాశనమయ్యాయని ప్రజలు చెప్పారు.

తుఫాను వెలసిన 3 రోజులు దాటాకనే సహాయం అందిందని వారు తెలిపారు. అక్కడ 1977 లో కట్టించిన ఆర్. అండ్ బి. తుఫాను షెల్టరు కంటే కమ్యూనిస్టుపార్టీ నిర్మించిన షెల్టరు పటిష్టంగా వుందని గ్రామ పౌరజన నాయకులు తెలిపారు. స్థానిక ఎం.ఎల్.ఎ. ఇంతవరకూ బాధితులను వచ్చి చూడలేదని ప్రజలు నిరసన వ్యక్తంచేశారు. నడ్డి విరిగిపోయిన రైతు తిరిగి కోలుకోవాలంటే ఎకరానికి 5 వేల రూపాయలు ఋణ సహాయం చేయాలనీ, మూడవషెల్టర్ నిర్మించాలని, తాటాకులు సరఫరా చేయాలని కోరుతున్నారు.

బాధితులకు బియ్యం, నగదు...

నాగాయలంక మండలంలో 11 వేల ఎకరాల్లో సార్వా, దాన్యాల పంట ధ్వంసమయ్యింది. కోటిరూపాయల వ్యవసాయక నష్టం వుండవచ్చు. నాగాయలంక నుండి గుంటూరుకు వెళ్లడానికి వున్న ఒకేఒక్క మార్గంలో సర్వీసు చేస్తూన్న 18 లాంచీలలో 14 పూర్తిగా ధ్వంసమయ్యాయి. 18 వేల ఇళ్లు ధ్వంసమయ్యాయి. 54 వేల మంది బాధితులు, 17 మంది చనిపోయారు.

వేరేచోట కాలం గడుపుతూ, ఇల్లు చూసుకొనిపోదామని వచ్చిన పాలకాయతిప్ప బాలురు ఈ గ్రామం ఇప్పటికీ నిర్మానుష్యంగానే వుంది.

2 వేల పశువులు మరణించాయి.

సహాయక చర్యలకింద ఈ మండలంలో 98 లక్షల డబ్బు, కుటుంబానికి 20 కిలోల చొప్పున బియ్యమూ సంపిణీ చేశారు. ఇంకా సహాయకార్యక్రమాలు కొనసాగుతున్నాయని, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ భోగాది జయప్రకాష్ చెప్పారు.

అవనిగడ్డ మండలంలో 8 మంది చనిపోయారు. 7 గ్రామాల్లో 41 వేల మంది బాధితులు నమోదయ్యారు. 10 వేల 532 ఇళ్లు పూర్తిగానూ, 2897 పాక్షికంగానూ ధ్వంసమయ్యాయి. 1430 క్వింటాళ్ల బియ్యం, 70 లక్షల రూపాయలు బాధితులకు సంపిణీచేసినట్లు ఎం.ఆర్.ఓ. శ్రీ సి.ఆర్. రత్నం తెలియజేశారు.

దెబ్బతిన్న రహదార్లు

ఉల్లిపాలెం, హంసలదీవిల మధ్య పూర్తిగా ధ్వంస మయిన రోడ్డును తాత్కాలికంగా బాగుచేసి 25 వ తేదీ నుంచి రాకపోకలను పునరుద్ధరించడానికి గట్టిచర్యలు తీసుకుంటున్నట్లు సంచాయితీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ శివ రామయ్య చెప్పారు.

మూడు మండలాల్లో 5.79 కోట్ల రూపాయలు రోడ్లు, భవనాలకు నష్టం వాటిల్లిందని చెప్పారు. ఉప్పెన తాకిడి ప్రాంతాన్ని మినహాయించి మిగిలిన 84 గ్రామాలను కలిపి 8 జోన్‌లుగా కలిపి పైవులైనుల ద్వారా నీటి సరఫరా పథకాన్ని అమలుచేయనున్నట్లు చెప్పారు. ఈ నెలాఖరులోగా పూర్తిగా స్థంభించిపోయిన రాకపోకలను పునరుద్ధరించడానికి తాత్కాలిక చర్యలు తీసుకున్నట్లు కూడా ఆయన తెలిపారు.

కమ్యూనికేషన్ వ్యవస్థ

చల్లపల్లి ప్రధానకేంద్రంగా పెదకళ్లేపల్లి, మోపిదేవి, అవనిగడ్డ, కోడూరు, నాగాయలంక, పాలుమీద, ఏటిమొగ, విశ్వనాథపురంలలో వున్న టెలిఫోన్ ఎక్స్చేంజిలకు అనుసంధానంచేస్తూ హంసలదీవి, సంగమేశ్వరం, దీనదయాళపురం, ఎదురుమొండి, సార్లగొంది, గణపేశ్వరంలలో వైర్‌లెస్ సెట్లు ద్వారా కమ్యూనికేషన్‌లను పునరుద్ధరిస్తారు. ఒక్కొక్క సెట్టు 20 కిలోమీటర్ల పరిధిలో పనిచేస్తుంది. ఈ విషయంలో ఈ సెట్లు ఎక్కడ పెట్టాలన్న దానిమీద పలువురు వివిధ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. పటిష్టవంతమైన ఒక భవంతిని నిర్మించి సెట్లు అమర్చడం తప్ప మార్గం లేదు.

సకాలంలో ముందు హెచ్చరికలు

తుఫాను హెచ్చరికలు రేడియోల ద్వారా ఎప్పటికప్పుడు చేస్తూ, రాబోయే ముప్పు నుండి ప్రజలను కాపాడడానికి ప్రభుత్వ అధికారులు ఎంతో శ్రద్ధ చూపారని ప్రజలు తెలిపారు.

తుఫాను, ఉప్పెనలబారి నుండి కాపాడుకోడానికి శాశ్వత పరిష్కారం ప్రభుత్వం ఆలోచించాలని ప్రజలు కోరుతున్నారు.

కృష్ణాజిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మండలి బుద్ధప్రసాద్ పత్రికల పాలిటోపోటీ గ్రామాలన్నీ తిరిగారు. నాగాయలంక మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ భోగాది జయప్రకాష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వెంకటసుబ్బారావు, ఉల్లిపాలెం సింగిల్‌విండో అధ్యక్షులు, శ్రీ సిద్ధినేని వెంకటసుబ్బారావులు. విలేఖరులకు నష్టాల వివరాలను, పరిస్థితులను వివరించారు.

వైద్యబృందాల సేవలు

వివిధ స్వచ్ఛంద సంస్థలు, రాజకీయపార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వైద్యబృందాలు పర్యటించి, అంటువ్యాధులు సోకకుండా వైద్యశిబిరాలు నిర్వహించారు. కోడూరు మండలంలో 30 ప్రదేశాల్లో సి.పి.ఎం. ఆధ్వర్యంలో నెల్లూరు, కర్నూలుల నుంచి వచ్చిన ప్రజావైద్య బృందాలు వైద్య శిబిరాలు నిర్వహించి దాదాపు 15 వేల మందికి చికిత్స చేశాయని, వైద్యబృందం ప్రతినిధి డాక్టరు గేయానంద్ తెలిపారు. దాదాపు 10 రోజులపాటు మండలమంతా వైద్యులు పర్యటించారు.

పశువుల కళేబరాలను పెట్రోలుతో కాల్చివేసే పర్యలు విస్తృతంగా వివిధ సంస్థల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.

-డి.జి. జయప్రకాశరావు

తాలూకాలే మేలు

యర్రగొండపాలెం, మే 25 (నవవార్త) : గత తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు చేసిన మండలాలకన్న, కాంగ్రెస్‌పార్టీ పునర్ నిర్మింపజేసే తాలూకాలే మేలని దర్శి శాసన సభ్యుడు శ్రీ పిచ్చిరెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రతి నియోజకవర్గంలో రెండు తాలూకాల ఏర్పాటు వలన ప్రజలకు మేలు జరిగే అవకాశం వుందని అన్నారు. ఐతే విద్యార్థులకు, ఇతరులకు కొన్ని సర్టిఫికేట్‌లకోసం తాలూకా కేంద్రాలకు పోకుండా మండల కేంద్రాలలో డివ్యూటీ తహసీల్‌దారు నియామకం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రజల కోసమే ఈ వ్యవస్థని ప్రభుత్వం ఏర్పాటు చేయలేకోం దని, అంతేకాని దీనివలన తమ పార్టీకి ప్రయోజనం లేదని ఆయన తెలిపాడు. దేశం హయాంలో ఏర్పాటు చేయబడిన మండల వ్యవస్థవలన అభివృద్ధి లేదని, దీనివలన అదనపు వ్యయం తప్ప ప్రయోజనం లేదని శ్రీ పిచ్చిరెడ్డి అన్నారు.

రాజమండ్రి నన్నయ్య మున్సిపల్ హైస్కూలులో, పేదరుమిల్లు వారు అందచేసిన చీరలు, తువ్వాళ్లు, తుఫాను బాధితులకు పంచిపెడుతున్న ఎమ్. ఎల్.ఎ. శ్రీ ఎ.సి.వై. రెడ్డి.

బాధితుల సేవలో వైశ్యాబ్యాంక్

బందరు, శనివారం, మే 25 (నవవార్త): ఇటీవల వెనుతుఫాను మచిలీపట్టణం, దివిసీమల ప్రజలకు కలిగించిన అపార నష్టాన్ని దృష్టిలో ఉంచుకొని, వైశ్యాబ్యాంక్ పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమాలు చేపట్టింది.

వైశ్యాబ్యాంకు, చైర్మన్ శ్రీ రమేష్‌గెల్లి ఆధ్వర్యంలో, బెంగుళూరు నుండి డివ్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ పి. నాగేశ్వరరావు విచ్చేసి ఆయన సారధ్యంలో, విజయవాడ డివిజనల్ మేనేజర్ శ్రీ పి. సుబ్బరత్నం పర్యవేక్షణలో, విజయవాడ, మచిలీపట్టణం శాఖల మేనేజర్లు, సిబ్బంది, ఖాతాదారులు మచిలీపట్టణం, దివిసీమలలోని అనేక కుగ్రామాలు సందర్శించి, తుఫాను బాధిత కుటుంబాలకు బియ్యం, పిరెలు, దుప్పట్లు, తువ్వాళ్లు, దోవతులు, వంట పాత్రలు మొదలైనవి సంపిణీ చేశారు. వైద్య నిపుణులు డా. జగన్ మోహనరావు సహకారంతో, రోగులను పరీక్షించి మందులు సంపిణీ చేశారు. వాడగొయ్యి, వెంకట దుగ్గావురం క్రాస్‌రోడ్డు, వాడపాలెం, వెంకట దుర్గాంబపురం, గొడపాలెం, భోగిరెడ్డి పల్లెలలో సహాయాన్ని అందజేసారు.

బాధితులకు భీమా రాయితీలు

బందరు, మే 25 : తుఫాను, వరదలవంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు జీవితభీమా సంస్థ పట్టాదారులకు తగిన సహాయ సహకారాలు అందించటంలో తనవంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తోంది.

తుఫాను తేదినుండి ఆరు నెలలోగా బకాయపడియుండి, ఆలస్యంగా చెల్లించే ప్రీమియములపై పూర్తివడ్డీ మినహాయింపు మున్సిపాలిటీ లేదా పంచాయితీలనుండి డెత్ సర్టిఫికేట్లు లభ్యం కానిపక్షంలో, జిల్లా కలెక్టరు లేదా మేజిస్ట్రేటు ధృవీకరణపై క్లెయిం పరిష్కారం చేయటం, తుఫానులో పోగొట్టుకొన్ని పాలసీలకు డూప్లికేట్ పట్టాలను ఉచితంగా ఇవ్వటం మొదలగు రాయితీలు తుఫాను బాధిత ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించిన ప్రాంతాల పట్టాదారులు వినియోగించుకొనే అవకాశం ఉంటుంది. అని సీనియర్ డివిజన్ మేనేజర్ శ్రీ ఎం.బి. నాగరాజన్ తెలిపారు.



కృష్ణాజిల్లా కోడూరు మండలం ఉల్లిపాలెంలో ఉప్పునీరు ప్రవేశించి టీటలు వారిన పొలాలు.

-ఫొటో: అహోబలరావు

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయుకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

కులం 'కాలమ్'

విద్యా సంస్థల దరఖాస్తు ఫారాలలో కులాన్ని అడిగే కాలమ్‌ను తొలగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం అత్యంత పురోగామి చర్య. శృంఖలాబద్ధ భారతి నిగళాలు తెంచుకున్నప్పుడే ఈ నిర్ణయం తీసుకొని ఉండవలసింది. ఇన్నాళ్లకైనా పాలకులలో ఇంతటి వివేకం ఉదయించినందుకు హర్షించవలసి ఉంది.

అయితే కాగితాల మీద కులం రాతలను చెరిపివేసినంత మాత్రాన మన మెదళ్లలో ఎదిగి ఉన్న కులతత్వ కుడ్యాలు కూలిపోవు. మన హృదయాలను పెనవేసుకొని ఉన్న కుల వైషమ్యాల కర్కోటకుడు అంతరించిపోడు.

మన ప్రభుత్వాలు సామాజిక ప్రగతిని ఆశించి, భవ్యమైన సమాజ చిత్రాన్ని ఊహించి ఎన్నో గొప్ప గొప్ప చట్టాలు చేశాయి. మరెన్నో ఉదాత్తమైన నిర్ణయాలు తీసుకొన్నాయి. అవి అన్నీ 'కాగితపు పులులు'గానే రుజువు అయిపోతున్నాయి.

అస్పృశ్యతానివారణ, వరకట్న నిషేధం వంటి ఉదాత్త లక్ష్యాలను ఆశించి చేసిన చట్టాలు ఆచరణలో వ్యర్థమౌతున్నాయి.

సామాజికులలో కులతత్వాన్ని తొలగించాలనే మహత్తర లక్ష్య సాధనకోసమే దరఖాస్తులలో కుల ప్రసక్తి లేకుండా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దరఖాస్తులలో ఇక నుంచి 'కులంగాడి' వికృత దర్శనం లేకపోయినప్పటికీ ఆయా దరఖాస్తులు పరిశీలించి ఫలితాలను ప్రసాదించే అధికారుల బుర్రల్లో కాలకూట కుల సర్పం తిష్ఠవేసుకొన్నంత కాలం కులంకాలమ్‌ల నిర్మూలన వల్ల కలిగే ఫలితం శూన్యం.

అందరికీ తెలిసిన విషయమే. ప్రతి ఒక్కరూ అనుక్షణం అనుభవిస్తున్న సంగతే. మన అక్షరాస్య ప్రపంచం, మన సభ్య సమాజం నేటికీ కులతత్వంతో మరింతగా కుళ్లిపోతున్నది. మీరు ఎవరు? ఏకులం? అని నేరుగా అడిగే ధైర్యం, తెగువ నన్నగిల్లుతున్న మాట వాస్తవమేగాని లోపాయికారీగా, పరోక్షపద్ధతులలో ఎదుటి వాడి కులం తెలుసుకొనే జాడ్యం మాత్రం రోజు రోజుకీ ముదురుతూనే ఉంది. ఆప్యాయంగా వీపు మీద చేయివేసి నిమిరినట్టే నిమిరి అవతలి వాడి కుల చిహ్నాలను స్పృశించాలనే ప్రయత్నం చేయడం, ఇంటి పేర్లు, గోత్రనామాలు అడిగి అతడి కులాన్ని అరాతీయడం ఇత్యాది కపటపాటవాలు తరచూ ప్రదర్శిస్తూనే ఉంటారు.

సనాతన సమాజంలో ఆయా ప్రజా వర్గాలు చేసిన పనిపాట్లను బట్టి, వృత్తి ఉద్యోగాలను బట్టి ఆయా కులాలుగా వారిని విభజించారే తప్ప కులం దైవికమైనది గాని, భగవన్నిర్మితమైనదిగాని కాదని అందరూ ఒప్పుకొంటారు. వేదికలెక్కి ఉపన్యసించేటప్పుడు కుల భేదాలను గొంతు చించుకొని తెగనాడుతుంటారు. మనువుకీ, వర్ణాశ్రమ విలువలకూ కాలం చెల్లిపోయిందనే సంగతిని అందరూ అంగీకరిస్తారు. కాని నిజ జీవితంలో కులాల కుటిల పొద్దుల ఆధారంగా అస్మదీయ, తస్మదీయ విభజన నిర్విఘ్నంగా సాగిపోతూనే ఉంది. ఎదుటి మనిషిని ప్రేమించడం, ద్వేషించడం, ఉద్యోగాలు, ప్రమోషన్లు, ప్రోత్సాహకాలు, ఉన్నత పదవులు ప్రసాదించడంకూడా కుల దృష్టితోనే జరిగిపోతున్నాయి.

ఇంతవరకూ మత ఘర్షణలే ఎరిగిన మనకు కులయుద్ధాలు కూడా పరిచయమౌతున్నాయి. ఏ పాపమూ చేయకపోయినా ఫలానా కులానికి చెందిన పాపానికే ధన, మాన, ప్రాణ నష్టాలకు గురి చేసే ఆటవిక దుర్మార్గం అప్పుడప్పుడూ పడగవిప్పి బుసకొడుతూనే ఉన్నది.

స్వాతంత్ర్యం వచ్చి నలభై ఏళ్లు దాటిపోయింది. కులతత్వ కురారం మన సామాజిక ఐక్యతను బలితీసుకొనే దుస్థితి ఇప్పటికీ తొలగకపోగా రాను రానూ మరింతగా వికృత వికటాట్టహాసం చేస్తున్నది. విశ్వవిద్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో లాయర్లు, వైద్యులు వంటి మేధావుల సంఘాలలో, రాజకీయ రంగంలో కుల రక్కసి పైశాచిక తాండవం చెచ్చుమీరిపోతున్నది.

రెక్కాడితేగాని డొక్కాడని శ్రమజీవులలో, అనునిత్యం ఒళ్లు ఒంచి పని చేసే కూలినాలి జనులలో కానరాని కుల దృష్టి పెద్ద చదువులు చదివి, పెనుపెద్ద పీఠాలు అలంకరించే విద్యావంతులలో చోటు చేసుకొని వివరీతస్థాయికి పెరగడం వల్లనే మన సమాజంలో కులతత్వం కుళ్లి కంపు కొడుతున్నది.

కొన్ని వృత్తులను నీచ వృత్తులుగాను, మరికొన్నింటిని 'ఉద్యోగాలు'గా, ఉత్తమ వృత్తులుగా పరిగణించే దృష్టిలో నుంచే కులతత్వం పుట్టుకొచ్చింది. శారీరక శ్రమను హీన శ్రమగా పరిగణించి చిన్న చూపు చూడడంలో నుంచే కులతత్వం కుటుసం విప్పింది. రానురానూ కుల విభజన చిరస్థాయిని పొంది 'కింది' కులాల వారిలోని మేధోజ్ఞాన్యాన్ని, ప్రతిభా, పాటవాలను కూడా ద్వేషించి తూలనాడే నీచగుణం అబ్బించుకున్నాము., అందుకే జాషువా వంటి మహాకవి కూడా కేవలం కింది కులంలో పుట్టినందుకే అస్పృశ్యతా సర్ప పరిష్వంగంలో చిక్కుకొని విలపించవలసి వచ్చింది.

'కసరిబుసకొట్టునాతని గాలిసోక
నాల్గు పడగల హైందవ నాగరాజు'

అని ఆక్రోశించవలసి వచ్చింది.

శారీరక శ్రమను, మేధోశ్రమను సమానంగా చూసే నూతన దృష్టి మన సమాజానికి అబ్బనంత కాలం కులం కుటిలత్వం ఇలాగే మనలను పీడిస్తుంది. మన గ్రామీణ సమాజంలో పెత్తందార్లు, అధ్యాత్మికదళారులు తమ ఒంటి మీద వస్త్రం నలగకుండా తాము ఇంచుక అయాసం చెందకుండా నిరంతర భోగభాగ్యాలలో తేలియాడడానికి వృత్తుల వారీ విభజనను 'వర్ణాశ్రమ ధర్మం'గా కీర్తించి నెత్తికెక్కించుకొన్నారు. అదే వ్యూడల్ దోపిడి నీతి నేటికీ మనలను పట్టి పీడిస్తున్నది. ప్రభుత్వాలు చట్టాలు చేసి కులం కాలమ్‌లను చెరిపివేసినంత మాత్రాన మన హృదయాలలో, మనదైనందిన జీవితంలో తిష్ఠవేసుకొన్న కులతత్వ మహాసర్పం విషం కక్కడం మానదు. చిత్తశుద్ధితో కూడిన ఒక మహా సాంస్కృతిక ఉద్యమం, ప్రజాస్వామిక చైతన్య రథం మన జీవితాల మీద నుంచి నడిచి వెళ్లితేగాని ఈ పెనుభుజంగం అంతరించిపోదు.

పంజాబ్ సమస్యకు పరిష్కారమే లేదా?

పాడిపంటలు పొంగి పొర్లే ప్రశాంత వంతమైన పంజాబ్‌లో నెత్తురేరులు పారడానికి రాజకీయ పార్టీ అవకాశవాద, అరాచక విధానాలే కారణమన్నది జగమెరిగిన సత్యం. నేడు పంజాబ్ పేరు చెబితే చాలు మారణహోమం గురించి, అమాయక ప్రజల ఊచకోతల గురించి మాత్రమే వినవస్తుంది.

పంజాబ్ సమస్యలో కాంగ్రెస్ పార్టీ నైజరి అది నుంచి అయోమయంగానే ఉంది. పంజాబ్ సమస్యకు సత్వర పరిష్కారం కనుగొంటామని ప్రధాని వి.పి. సింగ్ చెప్పినా, ఇప్పుడు సమస్య క్లిష్టమైందని ప్రకటిస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం జరిపే చర్చలు రాజకీయ తీవ్రవాదులతోనే తప్ప ఉగ్రవాదులతో కాదని ఉప ప్రధాని దేవీలాల్ పేర్కొన్నారు. పంజాబ్‌లో శాంతియుత వాతావరణాన్ని నెలకొల్పడానికి ఉగ్రవాద సమస్యను ఎదుర్కోవడానికి గత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొన్న అన్ని రకాల చర్యలను ఉప సంహరించుకోవటమేనని పొరపాటు విధానాలతో నూతన ప్రభుత్వం వ్యవహరిస్తుంది.

పంజాబ్ సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం గత కొద్ది నెలల క్రితం అఖిల పక్ష పార్టీ సమావేశాన్ని నిర్వహించింది. కాని ఇది పేరుకు మాత్రమే అఖిలపక్ష సమావేశంగా నిలిచిపోయింది. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీగాని, ఈ సమస్యకు ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉన్న మాన్ వర్గం అకాలీదళ్ గాని, బాదల్ వర్గం అకాలీదళ్ గాని పాజరుకాలేదు. కాంగ్రెస్ పార్టీ అఖిలపక్ష సమావేశ తీర్మానాన్ని ఆమోదించటంలేదని ప్రకటిస్తే, అకాలీదళ్ వర్గాలు రెండూ ఈ సమావేశాన్ని తాము బహిష్కరించినట్లు కాదని ప్రకటించాయి.

ఈ అఖిలపక్ష సమావేశంలో పంజాబ్‌లో ఎమర్జన్సీ విధించడానికి వీలుండే 59వ రాజ్యాంగ సవరణను ఎత్తివేయటం, 1984లో శ్రీమతి ఇందిరాగాంధీ హత్యానంతరం ఢిల్లీలో జరిగిన అల్లర్లకు సంబంధించిన నిందితుల్ని శిక్షించటం వంటి నిర్ణయాలు తీసుకొన్నారు. ఈ రెండు నిర్ణయాలు సిక్కుల మనస్సుకు తగిలిన గాయాలను మానేలా చేస్తాయని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం భావించింది. ఈ ప్రయత్నంలో భాగంగానే ప్రధాని పదవీ బాధ్యతల చేపట్టిన వెంటనే వి.పి. సింగ్ పంజాబ్ కల్లోల రాష్ట్రానికి వెళ్ళి, అమృత్‌సర్‌లోని స్వర్ణ మందిరాన్ని సందర్శించారు. దీనిద్వారా సిక్కుల ఆత్మక్షోభోపశమనానికి యత్నించటంగా ఆయన భావించారు. కాగా అఖిలపక్ష సమావేశం చేసిన సిఫారసులతోపాటు, జాతీయ సమైక్యత, దేశ సమగ్రతల విషయంలో ఏ మాత్రం రాజీ ధోరణి చూపే ప్రసక్తే లేదని, రాజ్యాంగ చట్ట పరిధిలోనే పంజాబ్ సమస్యను పరిష్కరించటం జరుగుతుందని ఆ సమావేశం అనందిగ్ధంగా ప్రకటించింది.

ఎంతో సామరస్యంగా ఒకే కుటుంబీకుల మాదిరిగా ఉన్న సిక్కు హిందూ ప్రజలను మత ప్రాతిపదిక మీద విభజించడానికి, గత ఎనిమిదేళ్ళుగా మండుతున్న రావణ కాష్ఠాన్ని మరింతగా ప్రజ్వరిల్లచేయడానికి జరిగిన, జరుగుతున్న కుట్రల్లో, కూహకాల్లో బయటి శక్తుల ప్రమేయం ఉందన్నది రహస్యమేమికాదు. ఖలిస్తాన్, మాత్రమే తమ లక్ష్యసాధనలో విరిగి అంకం అని ఉగ్రవాదులు ఎప్పటికప్పుడు ప్రకటిస్తూనే ఉన్నారు. ఇందిర హత్యా తర్వాత ఉత్పన్నమైన విషపరిస్థితుల్లో రాజీవ్-లాంగోవాల్‌ల మధ్య జరిగిన ఒప్పందం ఎన్నో ఆశలు రేకెత్తించినా చివరకు అది కూడా పూర్తిగా విఫలమైన విషయం తెలిసిందే.

ఎంజాబ్‌లోని పదమూడు లోక్ సభ స్థానాలలో పది స్థానాలు గెలుచుకొన్న సిమ్రాన్‌జిత్ సింగ్ మాన్ భారత రాజ్యాంగానికి లోబడి, భారతీయ సమగ్రతకు కృషి చేస్తామని ప్రకటిస్తూనే మరోసారి 'సిక్కులే ఒక దేశం' అని నినాదాలూ ఇస్తున్నారు. ఇలా మాన్ తికమక ప్రకటనలు చేస్తూ పరిస్థితిని గందరగోళం చేస్తున్నారు. మాన్ వర్గం అకాలీదళ్ పార్టీకి ఎన్నికల్లో ఉగ్రవాదులు ప్రచారం చేశారనే ఈ సమయంలో మనం గుర్తు పెట్టుకోవాలి. మాన్‌కు ప్రచారంచేసిన ఉగ్రవాదులు 'ఖలిస్తాన్' తమ ధ్యేయమని ప్రకటిస్తున్నారు. మాన్ భారత రాజ్యాంగానికి లోబడి ఉంటానని ప్రకటిస్తున్నారు. ఈ సందిగ్ధ ప్రకటనల మధ్య మనం ఒక విషయాన్ని కూడా గుర్తు తెచ్చుకోవాలి.

ఎ.ఐ.ఎస్.ఎఫ్.ఎఫ్. నాయకుడు పారియందర్ సంధు చేసిన ప్రకటన మాన్‌ను అడ్డుపెట్టుకొని ఉగ్రవాదులు బలపడాలని ప్రయత్నిస్తున్న స్పష్టంగా కనిపిస్తుంది. మాన్ ఏదైనా సాధించి, సిక్కు డిటెన్యూలను జైళ్ళ నుంచి విడుదల చేయిస్తే, పంజాబ్‌లోని పారా మిలిటరీ దళాలను ఉపసంహరింపచేయగలిగితే, మాన్ కేంద్రంతో జరిపే చర్చలు అతి సంతోషకరమని ఆయన వెల్లడించారు. దీన్ని బట్టి మాన్ వర్గం నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం నుంచి పొందే స్వేచ్ఛతో ఉగ్రవాదులు బలపడాలని ఆలోచిస్తున్నారనే విషయంలో ఏ మాత్రం సందేహించనవసరంలేదు.

ఉగ్రవాదులు పన్నుతున్న ఈ వలలోకి కేంద్ర ప్రభుత్వం జారిపోతుంది. పంజాబ్‌లోని విపరీత పరిస్థితుల దృష్ట్యా 59వ రాజ్యాంగ సవరణ రద్దు చేయడం, అక్కడ నుంచి పారా మిలటరీ దళాలను వెనుక్కి తీసుకోవటం వంటి నిర్ణయాలు సమస్యను జటిలం చేయడానికి ఉపకరిస్తాయని, పంజాబ్ ఉగ్రవాదులు బలపడడానికే సహకరిస్తాయనే విషయం సుస్పష్టంగా వెల్లడవుతుంది.

సింగ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి రహస్య జీవితాలు నడుపుతున్న అనేక మంది ఉగ్రవాదులు మెషీన్‌గన్స్‌తో మళ్ళీ స్వర్ణ దేవాలయంలోకి ప్రవేశించటం ప్రారంభించారని అప్పటి పంజాబ్ గవర్నర్ 'రే' రాజీనామా చేస్తూ ఒక దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.

పంజాబ్ సమస్యను పరిష్కరించడానికి కావలసిన పూర్తి చిత్తశుద్ధి ఏ రాజకీయ పార్టీ నాయకులలోను లేకపోగా, సంకుచిత, పాక్షిక రాజకీయాలతో సమస్యను మరింతగా పెంచటం జరుగుతుంది. పంజాబ్ హత్యాకాండను అదుపుచేయడానికి, శాంతి భద్రతలను పరిరక్షించడానికి వి.పి. సింగ్ ప్రభుత్వం గత ప్రభుత్వం తీసుకొన్న చర్యలను రద్దు చేయటమే ప్రధానమని భావించినా, సమస్య పరిష్కారానికి ఇదొక మార్గంగా ఎంచుకొన్న వారు అసలు సమస్య నుంచి ప్రక్కదారి పట్టించినట్టే అవుతుంది.

అఖిల పక్ష సమావేశాలను రాజీవ్ గాంధి కూడా నిర్వహించాడు. సమస్య పరిష్కారానికి క్యాబినెట్ సబ్ కమిటీని కూడా ఆయన ఏర్పాటు చేశారు. కాని రాజీవ్ సాధించినది ఏమి లేదనేది తేలిపోయింది. అలానే సింగ్ ప్రభుత్వం ఆ విధమైన బాటలోనే పయనించటం విచారకరం.

పంజాబ్ సమస్యను ఒక పార్టీ సమస్యగా గానీ, ఒక మత సమస్యగాగానీ భావించి పరిష్కారానికి ప్రయత్నించటం మంచిదికాదు. పంజాబ్ సమస్య పరిష్కరించటమంటే ఖచ్చితంగా ఏమిటో సింగ్‌కు గానీ ఆయన ప్రభుత్వంకుగానీ తెలిసినట్టు లేదు. ఈ సమస్య పరిష్కారమంటే 'ఖలిస్తాన్' ఏర్పాటేనని ఉగ్రవాదులు, సిక్కులు కూడా ప్రకటిస్తున్నారు. అక్కడున్న పోలీసు బలగాలను తగ్గించడం పారా మిలటరీ దళాలను తొలగించటం, స్థానిక రాజకీయ నాయకులతో చర్చించడమేనని సింగ్ ప్రభుత్వం, జనతాదళ్ పార్టీ భావిస్తోంది.

ఈ క్లిష్ట సమస్యకు పరిష్కారాన్ని కనుగొని మారణహోమాలకు, అమాయకుల ఊచకోతకు అంతం పలికేదెన్నడు అని ఎనిమిదేళ్ళ విషాదకర చరిత్ర ఘోషిస్తోంది. -పుష్పా ప్రసాద్.

గినీస్ కీర్తి శిఖరం ఎక్కుతున్న కొత్తవ్యక్తి

బియ్యపు గింజ! దాని పరిమాణం ఎంత! అందుమీద రాస్తే పట్టే అక్షరాలెన్నో! అసలు ఒక్క అక్షరమేనా రాయవీలవుతుందా?

ఏమో తాని, గత ఏడాది (1989- 90) జపాన్ దేశానికి చెందిన టోస్టామో ఇషైల్ బియ్యపు గింజపై 184 అక్షరాలు రాసి గినీస్ బుక్ విఖ్యాతుడయ్యాడు. అది, అంతకు ముందున్న రికార్డులన్నిటినీ బద్దలుకొట్టింది.

అయితే దీనికి అనే ఢిల్లీ యువకుడు యిప్పుడు దీనిని మించిపోయి బియ్యపు గింజమీద 337 అక్షరాలు రాసి ప్రపంచ రికార్డును స్థాపించాడు. ఏడానికి గత ఏడాదే అతడు 252 అక్షరాలు రాసి ఇషైల్ రికార్డు (184 అక్షరాలు)ను తెగనరికేశాడు.

కానా ఇప్పుడు తన రికార్డును తానే అధిగమించి సెంచరీ అనిపించుకున్నాడు. ఇంతవరకు ఈ కళలో రికార్డు స్థాపించిన వారిలో ఇతడు అతి చిన్న వయసువాడు. గినీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వచ్చే ఏడాది ప్రచురణలో దీనికి పేరు కనిపిస్తుంది.

దీనిక్ రాసిన 337 అక్షరాలలోనూ 85 దేశాల పేర్లు, గాంధి, ఠాకూర్, నెహ్రూ, ఇందిరాగాంధి, రాజీవ్‌గాంధి, విశ్వనాథ్ ప్రతాప్ సింగ్, చౌదరి దేవీలాల్, గోర్బచేవ్, బెనజీర్‌భుట్టోల బొమ్మలు కూడా చిత్రించాడు. తన తల వెంట్రుకను కుంచెగా తయారు చేసుకొని తానే స్వయంగా తయారుచేసిన పేరాతో దీనిక్ ఈ పాన్ విన్యాసాలు సాగిస్తున్నాడు.

దేవీలాల్ స్వయంగా ఇతనికి సర్టిఫికేట్లు, రు. 2500 పాంతో షీకం సమర్పించాడు. గినీస్ రికార్డు సాధించినందుకు దీనిక్‌ను అభినందించినవారిలో రాష్ట్రపతి, మాజీ ప్రధాని, హర్యానా గవర్నర్ దనిక్‌లాల్ ముందలి ఉన్నారు.

కులతత్వంతో కుళ్లిన బుద్ధుడు?

సాంత్వనం. అది నా మృత్యు సాంత్వనం". సాంత్వనమనగా ఊరటను కలిగించునది అని అర్థము.

భారతీయ తత్వ దర్శనములయందు వేదాంతము ప్రఖ్యాతమును, ప్రధానమును అయి యున్నది. అది జీవమున్న తత్వము హిందూమతమునకు మారుపేరుగ ప్రసిద్ధివహించినది.

ఉపనిషత్తులు భగవద్గీత బ్రహ్మసూత్రములు ప్రమాణములుగా ఆధారముగా ఈ వేదాంతము పుట్టినది.

వేదాంత సారమంతయు 'ఈశా వాస్యమ్ ఇదమ్ సర్వమ్' అను ఈశోపనిషద్వాక్యములో చక్కగా వ్యక్తీకరింపబడినది. ఉగమంతయు భగవంతునిచే ఆవరింపబడి యున్నదని వాక్యార్థము. జీవాత్మ పరమాత్మల ఏకత్వమును ఉపనిషత్తులలోని మహాకావ్యములు ఘోషించుచున్నవి. జీవాత్మను పరమాత్మను వేరుచేసి చూచుట మాయ కల్పించిన భ్రమ. ఈ మాయ అవిద్యవలన కలుగును.

ఈ వేదాంత విద్య హిందువులు గానివారికిగూడ ఆధ్యాత్మిక శాంతిని కలిగించినది:

"ఈ వేదాంత తత్వ పద్ధతిలో మానవుని ఊహ అత్యున్నత దశను చేరుకుందని నాకు అనిపిస్తుంది. నా జీవితంలో సంతోష గడియలన్నింటినీ వేదాంత గ్రంథాల్ని చదవడంలోనే గడిపాను. ఒక్కసారి అర్థమైతే చాలు. అవి నాకు నిరాడంబరమై సత్యమైన ఉషోదయ కాంతులల్లగ, మలయమారుతంలాగ అనిపిస్తుంది" అని మాక్సుముల్లరు వ్యాఖ్యానించినాడు.

తత్వ విమర్శకులలో మిక్కిలి గొప్పవాడు, మామూలుగా ఇతరుల ఆలోచనలను మెచ్చనివాడును అయిన షోపన్‌హోర్ ఉపనిషత్తులను గూర్చి ఇట్లా వ్రాశాడు. "ప్రపంచం మొత్తము మీద ఉపనిషత్తుల అధ్యయనమంత ప్రయోజనకరమైనది, ఉత్కృష్టులను చేసేది మరొక అధ్యయనంలేదు. అది నా జీవిత పాశ్చాత్య తత్వవేత్తలచే ప్రశంసించబడిన ఉపనిషత్తులు, వేదాంత దర్శనము భారతీయుడైన బుద్ధునిచే తిరస్కరింపబడుట భారతదేశ దురదృష్టము.

బుద్ధుడు వేదాంతపరమైన సమస్యలను అంతగా పట్టించుకొనలేదు. వాటిని ఆయన అవ్యక్తముగా భావించినాడు. వాటికి సరియైన నిర్వచనములుగాని జవాబులుగాని దొరకవని భావించెను. అదియునుగాక వీటివల్ల ఉపయోగముకూడ లేదని చెప్పినాడు. బుద్ధుని పరిశోధన యంతయు నిజజీవితమునకు సంబంధించినది. ఆయన బోధనలు ఆచరణాత్మకమైనవని ఆయన అనుకొన్నాడు.

దుఃఖము బుద్ధుని మతమునకు మొదటిమెట్టు. ప్రతి వ్యక్తి జీవితములో కన్పించెడి ముసలితనము, రోగము, దారిద్ర్యము, మృత్యువు మొదలగువాని వలన కలిగెడి బాధలను గూర్చి ఆయన దీర్ఘముగా ఆలోచించినాడు.

దుఃఖ కారణములుగా నాలుగు సత్యములను చెప్పినాడు. అవి (1) దుఃఖమనునది ఉన్నది (2) ఈ దుఃఖమునకు కారణమున్నది. (3) దుఃఖకారణమును తొలగించుకొనవలెను. (4) దుఃఖమును అంతము చేయుటకు ఒక మార్గమున్నది.

కోరికల వలన దుఃఖము పుట్టును. కాబట్టి దుఃఖమును దూరము చేయుటకు మూల కారణమైన కోరికను నశింపజేయవలెను. దానికి అష్టాంగ మార్గమున్నది. ఆ అష్టాంగ మార్గములోని ఎనిమిది అంశములు ఈ క్రింద నీయబడినవి.

(1) సమ్యక్ దృష్టి (2) సమ్యక్ సంకల్పము (3) సమ్యక్ వాక్కు (4) సమ్యక్ క్రియ (5) సమ్యక్ జీవనము (6) సమ్యక్ వ్యాయామము (7) సమ్యక్ స్మృతి (8) సమ్యక్ జ్ఞానము.

బౌద్ధ జైన మతములో కన్పించు ఈ దుఃఖవాదము ప్రాచీన వైదిక మతములో కన్పించదు. ఋగ్వేద కాలమునాటి ప్రజలు నూరు, అంతకంటె ఎక్కువ సంవత్సరములు సులభముగా జీవించవలెనని కోరెడివారు.

"జీవేమ శర దశ్శతమ్, నందామ శరదశ్శతమ్, మోదామశరదశ్శతమ్, అజీతాస్స్యామ శరదశ్శతమ్" అని ప్రాచీనార్యులు త్రికంద్యలయందు ప్రత్యక్ష దైవమయిన సూర్యుని ప్రార్థించెడివారు.

ఈ దుఃఖవాదము బుద్ధుని స్వభావము నుండి మనస్తత్వమునుండి పుట్టినదని కొందరు భావింతురు. ప్రతి వ్యక్తి జీవితములోను సర్వ సామాన్యమైనట్టియు ప్రకృతిసహజములైనట్టియు ముసలితనము, రోగము, మృత్యువులను మాని బుద్ధుడు తట్టుకోలేకపోయినాడు. ఈ కలవరపాటునుండి బయటపడుటకు బుద్ధుడు చేసిన ప్రయత్నమే బౌద్ధమతావిర్భావము.

అశోచ్యా నన్వశోచస్త్వం
ప్రజ్ఞా వాదాంశ్చ భాషసే
గతాసూ నగతాసూంశ్చ
నానుశోచంతి పండితాః

దీని అర్థము. దుఃఖింపదగని వారిని గూర్చి దుఃఖించితివి. అయినను పండిత వచనములను పలుకుచున్నావు. వివేకజ్ఞులు చచ్చిన వారలను గూర్చియు బ్రతికిన వారలను గూర్చియు దుఃఖింపరు.

ఈ భగవద్గీత శ్లోకమును ఆయన చదివినాడో లేదో తెలియదు. చదివినను బుద్ధుని మనస్సు నావరించిన దుఃఖమునుండి శాంతినీయ లేకపోయినది.

25-3-90నాటి ఆంధ్రపత్రికలో శ్రీ రాయల వెంకటేశ్వరరావు 'శాంత మార్గములో బుద్ధుని విగ్రహము' అను శీర్షిక క్రింద వ్రాసిన వ్యాసములో కొన్ని విషయములు ఆమోద యోగ్యములుగా లేవు. అవి సత్యాభాసములు, ద్వేష పూరితములుగా నాకు కన్పట్టుచున్నవి. అవి సమాధానములను వాంఛించునట్టివి.

"సర్వమానవ కళ్యాణం, శాంతి, అహింస బౌద్ధానికి మూల సూత్రాలు, బుద్ధ దర్శాన్ని ప్రపంచంలో నేటికి రెండువందల కోట్ల ప్రజలు ఆచరిస్తున్నారు" ఆ వ్యాసములోని వాక్యములివి.

ప్రపంచములో బౌద్ధ ధర్మము నవలంబించిన ఏ దేశము అహింసను పాటించుచు యుద్ధమార్గమును విడిచి శాంతికి దోహదము చేయుచున్నదో ఆ రచయిత తెలియజేసిన వరితలు సంతోషింతురు. బౌద్ధ దేశములైన జపాన్, చైనా దేశీయుల ప్రవర్తన ప్రపంచ ప్రజలకు అనుభవ సిద్ధమే.

బౌద్ధము సామాజిక పరివర్తనము తెచ్చినదని శ్రీ వెంకటేశ్వరరావు అభిప్రాయము.

ఈ విషయమై వెంకటేశ్వరరావుగారికి సమాధానము ఒక చరిత్రకారుని వచనములలోనే చెప్పదలచితిని.

"బౌద్ధమతాన్ని సాంఘిక తిరుగుబాటుగా అభివర్ణించారు. చాలమంది బుద్ధుని నిజమైన ప్రజాస్వామ్యవాదిగా భావించారు. ఆయన మానవులందరు సమానమేనని భావించి తన బోధనల ద్వారా దళిత వర్గానికి స్త్రీలకు గౌరవ స్థానాన్ని కల్పించాడని అందురు.

బౌద్ధయుగానికి పూర్వం స్త్రీల పరిస్థితి చాల హీనంగా ఉండేదని, బుద్ధునికాలంలోనే స్త్రీలకు సమానత్వం, గౌరవం అధికారం పూర్వం ఎన్నడూ లేనిదంగా లభించిందని ఐ.బి.హార్నర్ పండితుడు అభిప్రాయపడ్డాడు. బుద్ధుడు స్త్రీ పురుషుల సమానత్వాన్ని ప్రబోధించాడని డాక్టరు బి.ఆర్. అంబేద్కర్ కూడ అభిప్రాయం వ్యక్తంచేశారు.

కాని ఈ అభిప్రాయాలు చారిత్రక సత్యాలకు దూరంగా వున్నాయి. క్రీ.పూ.500 సంవత్సరాలకు ముందు సతి ఆచారంగాని బాల్య వివాహ పద్ధతిగాని అమలులో లేదు. కుటుంబంలోను సంఘంలోను స్త్రీలు గౌరవ స్థానాన్ని పొందారు. వారి పరిస్థితి క్రీ.పూ.500సంవత్సరాలకు తర్వాతనే దిగజారిపోయింది.

(మిగతా రేపటి సంచికలో)

-విన్నకోట సుబ్బారాయుడు

పిచ్చివాళ్ళ స్వర్గం

హర్యానా లాల్ దృతరాష్ట్రుడు దేవీలాల్, ఆయన తానే పారియానాకు పెద్ద దిక్కు నమకుంటూండేవాడు. జనతాదళ్ నాయకత్వంలోని నేషనల్ ఫ్రంట్ అధికారంలోకి వచ్చాక చిన్న రాజకీయ చదరంగం ఆడి కేంద్రంలో ఉపప్రధాని పీట ఒకటి తెప్పించి నేమక్కూర్చున్నాడు గదా! ఇక అప్పట్నుంచీ 'తావూ తావూ' అంటూ- తావొక 'తావూ'నని పోరెత్తి పాడుతున్నాడు. పంజాబీయో, పింఛీయో అది పిదయితే వేంనాని, ఈ 'తావూ' (పెద్దయ్య), 'దేశానికి నేనే పెద్దయ్యని' అంటూ మెప్పుటేదాకా అందరి ప్రాణాలూ తోడేశాడు.

ఈమధ్య అంత పెద్ద, పెద్దయ్యకూ బతుకు భయం పట్టుకొచ్చింది... పెద్దయ్యగారింటికి- హర్యానా భవన ప్రాంగణంవేపు- ఓసారి మీరు నడి కల్పించుకు పిల్చిచూడండి. తావూ గారి సిబ్బంది ఒక్కుమ్మడిన మీమీదకు ఉరికి, నానాబీభత్సంగా మిమ్మల్నన్నివిధాల తనిఖీలూ గురిచేసి అడ్డమయిన తలిసిళ్లన్నీ అడిగి మీ ప్రాణాలు బట్టకు గుండె గుండెకాని పడలరు. ఈమధ్య హరియానా భవన్‌లో పెద్దయ్యను కలుసుకోవాలని వెళ్లొచ్చిన ఇద్దరు మహిళా జర్నలిస్టుల సంగతి ఇంతే అయ్యింది- తనిఖీలన్నీ జరిగి తావూ దర్శనం దొరికి చావుదప్పి కన్ను లొట్టబోయిన చందంగా బయటపడ్డాక గేటు ఎదురున నిలబడి వారి నలిగిన దుస్తులనూ, చెదరిన ముంగురులనూ, కరిగి ముద్దలుగా తారిన లిప్‌స్టిక్‌లను సరిదేసుకుంటూ ఒకరి ముఖంలోకి ఒకరు చూస్తూ అనుకున్నారట- 'మనం దారితప్పి పిచ్చావుత్రి లోకానికి రాలేదుకదా!?'

వాళ్ళకు వచ్చిన సందేహం నిజమే. కాకపోతే చిన్న తేడా, వాళ్ళువచ్చి పడికాదు పిచ్చాసుపత్రి, అనిలు వాళ్ళు పుట్టింది పిచ్చివాళ్ళ దేశం! లేకుంటే, ప్రజాస్వామ్య సమాజంలో ప్రజా ప్రతినిధులమని ఎన్నికయ్యే వీళ్ళకు- రాజీవ్ నుండి ఓ రాజకీయ పక్షివరకూ ప్రతివారికీ - ఈ 'రక్షణ'లూ, పాయుధ పిట్టలు ఎందుకు? ఎవరు వీళ్ళ ప్రాణాలు తీసేంత శత్రువులు? ఎందుకు తీయాలి? ప్రాణాలు తీసేంత శత్రువులు ఎవరికి వుంటారు? తప్పు పనులు చేసేవాళ్ళకి, జగుప్సాకర వ్యవహారాలు నడిపే వాళ్ళకీ, స్వార్థంతో 'సకలం' కొల్లగొనే వాళ్ళకీ, కొంపలుకూల్చేవాళ్ళకీ... అలాంటి వాళ్ళకు. మరి తావూ లాంటి వాళ్ళకెందుకు ఉంటున్నారు? ఏమో, ఇది ఒక పిచ్చి ప్రశ్నేమో....!

-జివియల్

వికలాంగుని వేధిస్తున్న అధికారులు?

నేను వెనుకబడిన తరగతులకు చెందిన వికలాంగుడను.

1988 జూన్ 29న అప్పటి ముఖ్యమంత్రిగారిని కలుసుకుని నాకు జీవనోపాధి కల్పించమని వేడుకోగా వారు వికలాంగుల సంస్థ చైర్మన్ శ్రీ ఎ.వి. రమణగారి వద్దకు, శ్రీ రమణగారు గుంటూరులో వికలాంగుల సహాయ పునరావాస అధికారి శ్రీ జె. వెంకటేశ్వరరావుగారికి, నా గురించి సిఫారసు చేసిరి. వర్యవసానముగా 8 జనవరి 27న స్థానిక సిండికేట్ బ్య

అర్థంలేనిసవాళ్లు అనర్థం

తెనాలి, మే 25 (నవవార్త): తుఫాను బాధితులకు సహాయ కార్యక్రమం అమలులో అవక తవకలపై చైర్మన్‌కు సంబంధం లేదని కొంత మంది కౌన్సిలర్స్ విమర్శించటం విచిత్రంగా వుందని 4, 17, 23, 33, 36 వార్డుల కౌన్సిలర్స్ శ్రీ యం.యస్.యన్. ప్రసాద్, శ్రీ అన్నం రత్నారావు, శ్రీ షేక్ రహిమాన్, శ్రీ కొత్తమాను తులసీదాస్, శ్రీ వేజండ్ల లోకేశ్వరరావులు పేర్కొన్నారు. స్థానిక రెవిన్యూ యంత్రాంగానికి తగిన సిబ్బంది లేరని ఆ కౌన్సిలర్స్ ఊహించుకొని వుంటారని సహాయ కారులుగా కేవలం తెనాలి మున్సిపాలిటీలో వారినేకాక, తుఫానుకు నష్టపోయిన జిల్లాల అంతటిలోను అన్నిరకాల ఉద్యోగస్తులను రెవిన్యూ అధికారులు ఉపయోగించు కొన్నారనే వాస్తవం బహుశా వీరికి తెలియదని వారి పేర్కొన్నారు.

రెవిన్యూ ఆఫీసునుండి వచ్చిన స్లిప్పులపై అధికారులు నియమించిన ఎన్యూమరేటర్స్ సంతకాలు వుంటేనే బియ్యం యివ్వాలి అనే నిబంధన వీరికి తెలియదేమో అని, అనధికార యంత్రాంగం బయటనుంచి నడపవలెనుగాని, అధికార యంత్రాంగంలోనికి జొరపడరాదనే సత్యాన్ని వీరు మరిచారని అయిదుగురు కౌన్సిలర్లు ఆరోపించారు.

చైర్మన్ స్లిప్పులపై కేవలం చైర్మన్, తెనాలి మున్సిపాలిటీ అని స్టాంపు మాత్రమే వేసిన వాటికి బియ్యం యివ్వాలి అనే వాదన ఎంతవరకు సబబో, తెనాలి సబ్ కలెక్టర్ చైర్మన్ వారి ద్వారా వచ్చిన స్లిప్పులకు బియ్యం యివ్వరని దినపత్రికలలో వేసిన ప్రకటనతోనే తెనాలి ప్రజలకు తెలిసిపోయింది. తుఫాను వచ్చిన జిల్లాలు అన్నింటికి ఒకే విధమైన అధికార యంత్రాంగం పనిచేస్తూవుంటే తెనాలిలో మాత్రం ఎవరి సంతకాలను లేని చైర్మన్ స్లిప్పులకు బియ్యం యివ్వాలి అనే వారి వితండ వాదనని వారు పేర్కొన్నారు.

బియ్యంను ఇండ్లలోపెట్టి పంచలేదు. 4, 17, 23, 33, 36 వార్డులకు మేము ఎంతవరకు సహాయపడ్డామని చెప్పవలసినది మా వార్డు ప్రజలేకాని, యితరవార్డు కౌన్సిలర్స్ కాదు. తెలుగుదేశం కౌన్సిలర్స్‌ని కూడా కలుపుకు పోయారనే చెప్పబడుతున్న చైర్మన్ మా అయిదుగురిని ఎందుకు కలుపుకోలేదో వాటి మంచి చెడ్డలు ప్రజలకు బాగా తెలుసు. మనలో ఎవరిపై ప్రజల విశ్వాసం వున్నదో లేదో తెలుసుకోవాలంటే, చైర్మన్, 35 మంది కౌన్సిలర్స్ రాజీనామా చేసి తిరిగి ప్రజా విశ్వాసం పొందితే అందరికి పార్టణీయంగా ఉంటుందని వీరు పేర్కొన్నారు. అవసాహసలేని అర్థంలేని సవాళ్లు విసిరేకంటే కౌన్సిలర్స్ మొత్తం ప్రజాతీర్పు పొందడం మంచిదని వారు పేర్కొన్నారు.



ఆక్రమణలకు గురైవున్న స్థానిక యేనుగ నరహరిరెడ్డి పార్కు

ఆక్రమణలవల్లపార్కులోపాట్లు

గూడూరు, మే 25 (నవవార్త): స్థానిక యేనుగ నరహరిరెడ్డి పిల్లలపార్కు ఆక్రమణలకు గురి అయి లోనికి వెళ్ళాలంటే ఇబ్బందికరంగా వుందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ పార్కులోనే మున్సిపల్ గ్రంథాలయం నడుస్తున్నది. అందువల్ల నిత్యం ఈ పార్కుకు అనేకమంది వస్తుంటారు. అయితే రాకపోకలకు ఆటంకం కలిగిస్తు తోపుడుబండ్లు వాళ్ళు, సైకిళ్లు, బడ్డీకొట్టు వెలసినందున లోనికిపోవుటకు ఇబ్బందికరంగా వుంది. పోతే గ్రంథాలయంలో కూర్చుని చదువుకొనే ఆశలేదు. ప్రక్కన చేవలమార్కెట్టు ఉండటంతో ఈ ప్రాంతమంతా చేవల మురుగువాసన కొడుతుంది.

ఇటీవల తుఫానుకు ఈ పార్కులో రెండు జామాయిల్ చెట్లు నేలకొరిగినవి, వాటిని ఇంతవరకు తొలగించనే లేదు. రెండు నెలలనుంచి ఇక్కడి గ్రంథాలయంకు లైబ్రేరియన్ లేకపోవటంతో వాచ్‌మెన్ దీనిని నిర్వహిస్తున్నాడు. ఇకనైనా మున్సిపల్ అధికారులు శ్రద్ధ తీసుకొని ఈ పిల్లలపార్కును అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని వారు కోరుతున్నారు.

బహిరంగవేలము

కాలపరిమితి గడిచినప్పటికి విడిపించనివిడ్డులు:

1) యం. భన్‌వర్‌లాల్, పాన్ బ్రోకరు పి. బి. యల్. నెం. 9రు 13.38 బి. చిత్తూరు రోడ్డు పెనుమూరు, చిత్తూరుజిల్లా వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 7-11-87 నుండి 13-8-88ది వరకుగల విడిపించని వడ్డులు లోగడ సేలు కేటలాగులో వివరించి ప్రచురించిన తేదీలలో కారణాంతరములవలన వేలము జరుగలేదు కావున 30-5-90 ది ఉదయం గం. 10ల నుండి 13-38బి చిత్తూరురోడ్డు పెనుమూరులో బహిరంగముగా వేలము జరుపబడును.

2) రాజేంద్ర, పాన్‌బ్రోకర్సు పి.బి.యల్. నెం.రు 202 పట్నూలు వీధి, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 31-10-88 నుండి 31-3-89ది వరకుగల విడిపించని వడ్డులు లోగడ సేలు కేటలాగులో వివరించిన ప్రకారం వేలము జరుగలేదు కావున 31-5-90 ది ఉదయం గం. 10ల నుండి 202 పట్నూలువీధి, తిరుపతిలో బహిరంగముగా వేలము జరుపబడును.

3) బాలకృష్ణా, పాన్‌బ్రోకరు పి.బి.యల్. నెం. 62రు నెం. 2రు సరోజినిదేవి రోడ్డు, తిరుపతి వారి తాలూకు కాలపరిమితి గడిచినప్పటికి 16-12-88 నుండి 18-4-89ది వరకుగల విడిపించని వడ్డులు 31-5-90ది మధ్యాహ్నం గం. 2లనుండి నెం2రు సరోజినిదేవిరోడ్డుతిరుపతిలోబహిరంగముగా వేలము జరుపబడును.

కె. వి. రామకృష్ణారావు,
ప్రభుత్వమునియమించిన వేలముదారు.
11/268 సంతపేట, నెల్లూరు.

ఆదరణకునోచుకొనిఅనాథబాలలు

భద్రాచలం, మే 25 [నవవార్త] : తల్లితండ్రులు వుండి బంధుమిత్రులు పర్యవేక్షిస్తున్న కొందరు బాలలు చెడు వ్యసనాలకు బానిసలై తమ వండంటి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కాగా, నా అనే వారు లేని అనాథ బాలల పరిస్థితి మరి ఎలా వుంటుంది?

భారత ప్రభుత్వం అనాథ బాలలు అందరి బాలల్లా ప్రేమానురాగాలు, విద్యా బుద్ధులు అలవర్చుకుని రేపటి ప్రపంచంలో అనాథలను సృష్టించ కూడదని అనాథ శరణాలయాల్ని స్థాపించడానికి పూనుకుని దేశమంతటా వివిధ ప్రాంతాలలో అనాథలకై 'అనాథ శరణాలయాలు' స్థాపించడం జరిగింది.

భద్రాచలం అనాథ శరణాలయంలో 50 మంది అనాథ బాలలు ఉంటున్నట్లు తెలిసింది. కాని, ఏనాడూ వెళ్ళి చూసినా 30కి లోపే ఉంటున్నారు. కాని 50 లెక్కమాత్రం కన్పించలేదు. వారి దుస్థితి రోడ్డు ప్రక్కన అడుక్కునే వారిలా వుంటూ, ఏదో వేళకింత తిని కాలక్షేపం చేస్తున్నారు. చదువు మాట ఎలా ఉన్నా, సాయంత్రం 6 కాగానే చుట్టు ప్రక్కల వుండే టి.వి.ల ముందు వీరి కాలక్షేపం అపై నిద్రపోవడం, యింకా మిగతా జులాయి పిల్లలు చేసే అల్లరి పనులు చేయడం వీరి నిత్య కృత్యం.

అయితే, వీరి అలనాపాలనా చూడడానికి ఒక ఆఫీసరు, వాచ్‌మెన్‌ను నియమించడం జరిగింది. కాని, ఏనాడూ ఆఫీసరు వుండరు, వాచ్‌మెన్ ఉన్నా ఆయన గారి పని ఆయనది. కేవలం, నిర్వాహకుల అలక్ష్యం వల్లే ముక్కపచ్చలారని పిల్లల్ని గాలికి వదలడంతో భవిష్యత్‌లో వారు అనాదలుగా, బిచ్చగాళ్ళలా, సంఘ వ్యతిరేక శక్తులుగా రూపుదిద్దుకోడానికి అవకాశాలు పరోక్షంగా కనిపిస్తున్నాయి.

ఈ విషయంపై దర్యాప్తుకై వెడితే అనాథలెవరూ లేరు. ఇక్కడ వున్నవారంతా ఊళ్లకు వెళ్ళారని వాచ్‌మెన్ సమాధానం యిచ్చాడు. మరి అనాథలకెవరుంటారు తీసుకెళ్ళడానికి అని ప్రశ్నిస్తే, అమ్మా, నాన్నలుంటారుగా సమాధానం తిరిగి వచ్చింది. ఈ సమాధానం అర్థం కాక ఆఫీసరుగార్ని కలుద్దామంటే వారు లేరు. వారి వివరాలడిగితే వారానికి రెండు రోజులు పొల్వంచ నుండి వస్తారట. వచ్చినా గంటలోపే వుంటారట, ఆ గంట ఎప్పుడూ అనేది తెల్సుకోవడం కష్టమని సమాధానం వచ్చింది.

గతంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ శర్మారావు అనాథ బాలల నూతన భవన సముదాయానికి శంకుస్థాపన చేసి ఈ ఆఫీసరుగార్ని మందలించడం జరిగింది. అనాథ బాలలపై ప్రేమ మీద యుద్ధ ప్రాతిపదికపై భవన నిర్మాణానికి శ్రీ శర్మారావు నిధులను మంజూరు చేశారు. భవన నిర్మాణం పూర్తి కావస్తోంది. ఈ అధునాతన భవనంలోకి మారిన తర్వాత అనాథ బాలల స్థితి గతులు మారేనా, వారూ అందరి బాలల్లా చదువు సంధ్యలు నేర్చుకుని, తెలివితేటల్ని పెంపొందించుకుని తమ బంగారు జీవితాల్ని రూపొందించుకుంటారా అనిపిస్తోంది.

పిల్లలు ఎవుడూ అమాయకులే, వార్ని మంచిగా మలచే సంఘం ఉన్నరోజున నేరస్తులుగా సంఘంలో ఛిదరించుకోలేరు. అందుకే, వారి భవిష్యత్‌కి బంగారు పునాదులు ఎవరు వేస్తారో వేచి చూడాల్సిందే.

రైతుకూలి సంఘం మహాసభ

పిడుగురాళ్ల, మే 25 (నవవార్త): జూన్ 5వ 'మాచర్లలోని కా. వలయ్య, రాయలింగనగర్‌లో తమ సంఘం రెండవ జిల్లా మహాసభ నిర్వహించనున్నట్లు, గుంటూరుజిల్లా రైతుకూలి సంఘం కార్యవర్గం పేర్కొంది.

ఈ మహాసభలో కామ్రేడ్స్ వరవరరావు, గంజి రామారావు, బాలగోపాల్ విరసం కార్యదర్శి చెంచయ్య పాల్గొంటారని తెలిసింది. గత పోరాటాలను సమీక్షించుకొని నూతన పంథాలను నిర్ణయించుకోనున్నట్లు సభానంతరం కామ్రేడ్ గద్దర్ దళంచే జననాట్యమండలి కార్యక్రమాలు నిర్వహించ బడతాయని ఆ సంఘం పేర్కొన్నది.

కౌన్సిలర్ల సవాల్‌తో సంబంధంలేదు

తెనాలి, మే 25 (నవవార్త): స్థానిక 30 మంది కౌన్సిలర్లు 5గురు కౌన్సిలర్లను సవాలుచేస్తూ వచ్చిన వార్తతో తనకు సంబంధంలేదు అని, తాను కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ నేకాని, ఏ గ్రూపులతోను, వర్గాలతో సంబంధం లేదు, అని 9వ వార్డు కౌన్సిలర్ శ్రీ కాళంగి పూర్ణచంద్రరావు తెలియజేస్తున్నారు.

రైతులను నష్టపోయిన రైతులను ఆదుకోండి

నాయుడుపేట, మే 25 (నవవార్త): వెళ్ళకూరు నాయుడుపేట, ఓజిలి మండలాల్లో తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పలువురు కాంగ్రెస్ నాయకులు విజ్ఞప్తి చేసారు. నాయుడుపేట మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సి. పి. ఆర్. గోపాల్‌రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి శ్రీ సి. దశరథ రామయ్య, ఉపాధ్యక్షుడు డాక్టర్ వి. పి. కుమార్‌రెడ్డిలు ఒక సంయుక్త ప్రకటనచేస్తూ ఓజిలి మండలంలో ఎక్కువభాగం రైతులు నష్టపోయారని తెలిపారు. కొత్తపేట గ్రామంలో 50 ఎకరాల పంట నీటిలో మునిగి మొలకలెత్తాయని అన్నారు. అలాగే వెదుళ్ళపూడి, కరలల్లతోట, వరదారెడ్డి కండ్రిగ, కురుగొండ, అత్తివరం, మానమాలలలో వరి పంటకు నష్టం వాటిల్లిందని తెలిపారు. ఆర్మేనిపాడు, వజ్జెవారిపాళెం, గుర్రంకొండ, చిల్లమాన్‌చేను, వగుబూరు గ్రామాలలో నిమ్మకాయపూత రాలిపోయిందన్నారు. నాయుడుపేట మండలంలోని పుదూరు, ఆగ్రహారం, పూతేరు, అరవపెరిమిడి, గొట్టిపోలు, మేనకూరు, చిలమకూరు, అన్నమేడు, పండ్లూరు, కల్లిపేరు, కావులూరు గ్రామాల్లో వరి, వేరు శనగపంటలు దెబ్బతిన్నాయని వివరించారు.

తిరుమల అంతటా భద్రత కట్టుదిట్టం?

తిరుపతి, మే 25 (నవ వార్త): పరకామణిలోనే కాకుండా మొత్తం తిరుమల టౌన్‌షిప్‌లో భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేసేందుకు వివిధ పథకాలను తీసుకొనేందుకై ప్రతిపాదించినట్లు టి.టి.డి. చీఫ్ సెక్యూరిటీ మరియు విజిలెన్స్ అధికారి తెలియజేశారు.

తిరుమలలో నేరాలకు పాల్పడే వారిపై ఏవి స్నెక్షన్‌ల క్రింద కేసు నమోదు చేయవచ్చునో తెలుసుకునేందుకు ఐ.పి.సి., సి.ఆర్.పి.సి.లను క్షుణ్ణంగా, టి.టి.డి. విజిలెన్స్ అధికారులు పరిశీలించారు.

విజిలెన్స్ గార్డు అధికారి డా. జనార్దనాయుడు మాట్లాడుతూ లంచగొండితనం కొంతమంది అధికారులనుండే ప్రారంభమయిందని అన్నారు. ఒక అధికారి మిరాసిదారులనుండి సిమెంట్, స్టీలు సంపాదించి ఇల్లు కట్టుకున్నాడని, ఒక పోలీస్ అధికారి, దేవాలయం దగ్గరలోని రథం వద్ద మాంసాన్ని, మద్యాన్ని అమ్ముటానికి వీలుగా లైసెన్స్ ఇవ్వటంలో చాలావరకు తోడ్పడ్డారని చెప్పారు. తిరుమలలోని అతిథి గృహంలో ఇద్దరు ఎం.ఎల్.ఎ.లు బహిరంగంగా సిగరెట్లు తాగారనీ, దీనివల్ల ఇతరులు కూడా నిబంధనలను సహజంగానే ఉల్లంఘించటం జరుగుతుందని అన్నారు. మతాచారాలను అవమానపరిచినందుకుగాను ఐ.పి.సి., సి. ఆర్.పి.సి.లోని వివిధ సెక్షన్‌ల క్రింద శిక్షించి తిరుమలనుండి వెళ్ళగొట్టటం జరుగుతుందని, తిరుమలలో మాంసాహారాన్ని నిషేధించే విషయంలో రాజకీయ నాయకులతో చర్చిస్తామని ఆయన తెలిపారు.

క్రొత్తగా తిరుమలొచ్చే యాత్రికుల సౌకర్యార్థమై వివిధ ప్రాంతాలలో సిగ్నల్ బోర్డులను ఉంచటం జరుగుతుందని ఆయన అన్నారు.

తిరుమలకు వచ్చే యాత్రికులు టి.టి.డి. కల్పించే సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకునేలా చేయాలని అన్నారు దళారులను శిక్షించటం జరుగుతుందని. టి.టి.డి. ఉద్యోగులు యాత్రికులతో సౌమ్యంగా ప్రవర్తించాలని శ్రీ జనార్దనాయుడు కోరారు. కార్యకర్తలు మతానికి సేవ చేయాలే కానీ అమ్మకూడదని అటువంటి వారిని కఠినంగా శిక్షించటం జరుగుతుందని అన్నారు.

స్వామివారి నగల పరిరక్షణకై సెక్యూరిటీ పటిష్టం చేయాలని ఆయన అన్నారు.

హత్యకేసులో ప్రధానోపాధ్యాయుడికి బెయిల్

నెల్లూరు, మే 25 (నవ వార్త): నెల్లూరు జిల్లాలోని కావలిలో ఈనెల 16న ఎన్.ఎస్.యు.ఐ. కార్యకర్త ఎం. ఉదయకుమార్ హత్యకేసులో కావలి విశ్వోదయా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎన్.ఆర్. కుమారస్వామిపై కావలి పోలీసులు కేసు బనాయించిన విషయం పాఠకులకు తెలుసు. గత శుక్రవారం (18)న అరెస్టు చేసి రిమాండుకు పంపిన శ్రీ కుమారస్వామికి బుధవారం (23న) జిల్లా అడిషనల్ మేజిస్ట్రేట్ బెయిల్ మంజూరు చేసారు.

మానసిక వికలాంగులైన పిల్లలకోసం వైద్యశిబిరం

తిరుపతి, మే 25 (నవ వార్త): మానసికంగా పరిపక్వం చెందని వివిధ విధాలా అంగవైకల్యం కలిగిన పిల్లలకు రాయలసీమ సేవాసమితి స్వచ్ఛంద సేవా సంస్థవారు ఎంపిక పరీక్షలు నిర్వహించారు. ఎంపికైన పిల్లలకు ఈనెల 28, 29, 30 తేదీలలో సికింద్రాబాద్‌లోని జాతీయ మానసిక వికలాంగుల సంస్థవారు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. తిరుపతిలోని రాయలసీమ సేవా సమితి ప్రధాన కార్యాలయంలో ఈ వైద్య పరీక్షలు జరుపబడతాయి. ఈ వైద్య పరీక్షలకు హాజరయ్యే పిల్లలకు ఉచితంగా వైద్య సేవలు అందించటమేగాక ఉచిత వైద్య వసతి సౌకర్యాలను పిల్లలతో పాటు వారితో వచ్చిన పెద్దలకు కూడా కలుగజేయడం జరుగుతుంది.

పత్తి కొనుగోలులో అవకతవకలు లేవు

ఉప్పగుండూరు, మే 25 [నవ వార్త] : గత ఏప్రిల్ 19 నుండి 23 వరకు ఇంకొల్లు నూలుమిల్లు వారు ఉప్పగుండూరు యార్డులో 24 లక్షల విలువ గల 2500 క్వింటాళ్ళ పత్తిని కొనుగోలు చేయటం జరిగిందని, అయితే పత్తి నాణ్యత తెలియని కొంత మంది రాజకీయ నాయకులు దురుద్దేశంగా ఆరోపణలు చేస్తున్నారని ఉప్పగుండూరు రైతులు శ్రీ జి. ఆంజనేయులు, శ్రీ ఎస్.వి. నారాయణ, శ్రీ బి. బాబురావు, శ్రీ ఎం. శంకరరావు, పలువురు అన్నారు. పత్తి కొనుగోలులో నాణ్యతనుబట్టి ధర నిర్ణయించడం జరిగిందని, రు. 830 నుండి 935 వరకు ధరను నిర్ణయించినట్లు రైతులు తెలిపారు. అదిరోజున ప్రైవేటు పార్టీ వారు కూడా రు. 900లకు కొనుగోలు చేశారని వారు తెలిపారు.

గత రెండు సంవత్సరాలుగా మార్కెట్ యార్డు మూతబడిందని అలాంటి సమయంలో ఇంకొల్లు నూలు మిల్లు వారు ప్రతి కొనుగోలు ప్రారంభించి రైతులకు కొంత వూరట కలిగించారని ఇంక సగం ప్రత్తి కొనవలసి వుండగా వారిపై ఆరోపణలు చేయడం చాలా విచారకరమని శ్రీ పి. జ్ఞానయ్య, శ్రీ ఎం. సుబ్బారావు, శ్రీ నారాయణరావులు తీవ్రంగా విమర్శించారు.

తుఫాన్ బాధితులకు విరాళాలివ్వండి

కందుకూరు, మే 25 (నవవార్త) ఈనెల 9వ తేదీన సంభవించిన పెనుతుఫాన్ తాకిడికి విపరీతమైన నష్టాలకు గురియైన సముద్రతీరప్రాంతాల వారికి స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని ఆర్. డి. ఒ. శ్రీ బి. సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో కోరారు.

తుఫాన్ బాధితులకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ఇచ్చే మొత్తాలను,కలిపి ఒకే మొత్తంగా "ముఖ్యమంత్రి తుఫాన్ సహాయ నిధికి" పంపటం జరుగుతుందని శ్రీ సుబ్బారెడ్డి వెల్లడించారు

స్వచ్ఛంద సంస్థలు, దాతలు ఇచ్చే విరాళాలను ఈనెల 26వ తేదీన (శనివారం) సాయంకాలం 6 గంటలకు కందుకూరు, సబ్‌కలెక్టరు కార్యాలయం

ఆవరణలో ఆర్. డి. ఒ ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో ప్రకటించాలని ఆయన కోరారు. ఇంతేకాకుండా ఎక్కువ మొత్తంలో విరాళాలను సేకరించటానికి వీలుగా ఒక కమిటిని కూడా ఆరోజు జరగే సమావేశంలో ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ సుబ్బారెడ్డి తెలిపారు.

గూడూరు డివిజన్‌కు 68లక్షల కరువునిధులు

గూడూరు, మే 25 (నవ వార్త): నెల్లూరు జిల్లాకు మంజూరు అయిన 2కోట్ల రూపాయల కరువు నిధుల మొత్తములో గూడూరు డివిజనుకు 68లక్షల రూపాయల నిధులను కేటాయించినట్లు సబ్ కలెక్టర్ శ్రీ సతీష్ చంద్ర చెప్పారు. గూడూరులో డివిజన్ స్థాయి సమావేశాలు జిల్లా కలెక్టర్ శ్రీ కె. రాజు తెలిపారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో కరువు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మొత్తం నుండి డివిజన్‌లో మంచినీటి ఎద్దడి నివారణకు రు. 30లక్షలు, నీటిపారుదల, చిన్న నీటివనరుల పనులకు రు. 10లక్షలు వెనుకబడిన తరగతులకు చెందినవారి వ్యవసాయ బావులకు రు. 10లక్షలు, గూడూరు మునిసిపాలిటీ మంచినీటి కొరకు రు. 5లక్షలు కేటాయింపులు జరిగినట్లు ఆయన తెలిపారు. డివిజన్‌లో 150మంచి నీటి బోర్లు వేయనున్నట్లు కూడా ఆ సమావేశంలో ఆయన తెలిపారు.

పై సమావేశమునకు జిల్లా కలెక్టర్ శ్రీ కె. రాజు అధ్యక్షత వహించి మాట్లాడుతూ త్రాగునీటి సమస్య నివారణకు అధికశాతం కరువు నిధులు కేటాయించినట్లు ఆయన చెప్పారు. త్రాగునీటి సమస్య నివారణకు డివిజన్‌లోని మండలాలను 3 కేటగిరిలుగా విభజించి ఆయా ప్రాంత పరిస్థితులును దృష్టిలో ఉంచుకొని నిధులు కేటాయించటం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో బోర్‌వెల్స్, ఓపెన్ వెల్స్, చేతిబోర్లుపై గ్రామాలలో ఎన్నెన్ని అవసరమో తెలియజేస్తూ మండలాధికారులు కలెక్టర్‌కు విజ్ఞప్తిలు సమర్పించారు. పై సమావేశంలో జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీ డేగా నరసింహారెడ్డి, గూడూరు శాసనసభ్యులు శ్రీ సత్రా ప్రకాశరావు, సూళ్ళూరు శాసనసభ్యులు శ్రీ పి. వెంచలయ్య, రాపూరు శాసనసభ్యులు శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు ఆయా మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతానికి రైతు మృతి

వెంకటగిరి, మే 25 (నవ వార్త): గూడూరు మండలం నరకూరు గ్రామంలో శ్రీ వి. శీనయ్య (48) అనే రైతు విద్యుద్ఘాతానికి మరణించినట్లు తెలిసింది. తన పొలంలో వున్న కరెంట్ మోటారు ఆపివేసి, ఒక వైరును సరిచేస్తుండగా కరెంటు షాక్ తగిలి మరణించినట్లు గ్రామస్థులు తెలిపారు.

సంవత్సరాలుగడిచినా పూర్తికానిపాటర్ స్కీమ్

ఉప్పగుండూరు, మే 25 [నవ వార్త] : నాగులుప్పలపాడు మండలంలోని ఓబనపాలెం గ్రామంలో గత రెండు సంవత్సరాల క్రితం వాటర్ స్కీమ్ పని ప్రారంభించారు. కాని ఆ పని ఇప్పటి వరకు పూర్తి కాలేదు. ఈ విషయంలో గ్రామ సర్పంచ్‌గాని, అధికారులుకాని పట్టించుకోవడం లేదని ఓబనపాలెం 4 వార్డు గ్రామ ప్రజలు మంచి నీటి కోసం ప్రజలు నాలుగు పర్లాంగులు వెళ్లవలసి వస్తోందని ఆయన తెలిపారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు కల్పించుకొని ఈ వాటర్ స్కీమ్ పనిని పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

తుమ్మగుంటలో శివలింగ పునఃప్రతిష్ఠ

నెల్లూరు, మే 25 [నవవార్త] : నెల్లూరు జిల్లాలోని తుమ్మగుంట గ్రామంలో జూన్ 2వ తేదీనుండి 4వ తేదీ వరకు కాశి విశ్వేశ్వరాలయంలో ఉత్సవాలు జరుపుతున్నట్లు నిర్వాహకులు తెలియజేసారు. ఈ ఉత్సవాల సందర్భంగా శివలింగ పునఃప్రతిష్ఠ కార్యక్రమం జరుగుతుందని, అలాగే అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్థంభ కలశ ప్రతిష్ఠ కూడా జరుగుతుందని, మహారుద్రయాగం ఈ సందర్భంగా చేస్తున్నామని వారు తెలిపారు.

వ్యవసాయ రుణాలు

శింగరాయకొండ, మే 25 (నవ వార్త) : 1989-90 సంవత్సరానికి బలహీనవర్గాలవారికి, చిన్న, సన్నకారు రైతులకు రు. 6,90,000లకు పైగా, రైతులకు సుమారు 1 కోటి రూపాయల మేరకు, 12 ట్రాక్టర్లను కొనుగోలు చేసుకొనేందుకు వీలుగా రుణాలు మంజూరు చేసినట్లు కొండేపి స్టేట్ బ్యాంకు బ్రాంచి మేనేజరు శ్రీ ఎ. ఆర్. కుమార్ తెలియచేశారు.

కొండేపి బ్రాంచి ద్వారా ఐ.ఆర్. డి.పి. పథకం క్రింద పాడి పశువులు, తదితర రుణాలలో 54 మందికి 2 లక్షల 45 వేల రూపాయలు, చిన్న తరహా పరిశ్రమల వ్యాపారస్తులకు 101 మందికి 4 లక్షల రూపాయల మేరకు, రైతులకు క్రాప్‌లోన్ క్రింద 800 మందికి 20 లక్షల రూపాయలు రుణాలుగా యిచ్చినట్లు మేనేజరు శ్రీ కుమార్ తెలియజేశారు.

"మొండిబండ" అనే కులంకు చెందిన 15 మందికి గ్రామాలలో తిరిగి గొడుగులు తయారు చేసుకొని, అమ్ముకొని జీవించుటకుగాను 45 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసినట్లు ఆయన వివరించారు.

తుఫానుబాధితులకోసం విరాళాల సేకరణ

తిరుమల, మే 25 (నవవార్త): అఖిలాంధ్ర కళాశాల సంఘంవారు తిరుమల వీధుల్లో తిరిగి తుఫాను బాధితులకు విరాళాలు సేకరించారు. సంఘాధ్యక్షులు డాక్టర్ దామోదరం, కార్యదర్శి శ్రీ పాండురంగయ్య, సభ్యులు శ్రీ జె. వి. కృష్ణ, శ్రీ పి. ఆర్. నాగయ్య, మొదలైనవారు తిరుమల వీధులలో తిరిగి విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం జె. ఇ. ఓ. శ్రీ జనార్దననాయుడు ప్రారంభించారు. వారు నాలుగు వేల ఇరవైతొమ్మిది రూపాయల డబ్బె అయిదు పైసలు విరాళంగా సేకరించారు. ఈ మొత్తాన్ని జిల్లా కలెక్టరుకు అందజేస్తామని వారు తెలిపారు.

వ్యాధుల నిరోధక శక్తికి యోగాసనాలే శరణ్యం

పరుచూరు, మే 25 : స్థానిక శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవముల సందర్భముగా 'యోగాస్టేట్ ఛాంపియన్' లయన్ డా. కారంచేటి సాంబశివరావు "యోగా కలాపం" అను భారతీయ ప్రాచీన కళను ప్రదర్శించి వీక్షకులను ఆశ్చర్యపరిచారు.

ప్రదర్శనలో సాంబశివరావు మాట్లాడుతూ శారీరక, మానసిక శక్తుల మధ్య సమతౌల్యాన్ని సమైక్యతను సందానంగా ఉంచగల శక్తి ప్రపంచంలో ఒక్క యోగాకు మాత్రమే కలదని, విద్యార్థులలో లక్ష్యం అంటూ లేకుండా పోయిందని కారణం ఏకాగ్రత లోపమేనని స్పష్టం చేశారు. విద్యార్థులలో నైతిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య విలువలను కాపాడవలయునన్నా, శారీరక, మానసిక వ్యాధుల నిరోధక శక్తికి, నివారణ శక్తికి యోగా సవాలే శరణ్యమని ఆయన అన్నారు.

రాష్ట్ర విద్యాలయములో యోగవిద్యను ప్రవేశపెట్టవలనన్న ప్రభుత్వ నిర్ణయంపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అయితే నిర్దిష్ట పథకంద్వారా యోగ విద్యను ప్రవేశపెట్టాలని, నిష్ణాతులైన వారిచే పాఠ్య ప్రణాళికను తయారు చేయించాలని, యోగసాధనలో పాల్గొను విద్యార్థులకు ప్రభుత్వం పౌష్టిక ఆహారం సంపిణీ చేయాలని సాంబశివరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

'యోగా కలాపం' ప్రదర్శనలో యోగనిద్రలో డా.కె. సాంబశివరావు

భారతదేశంలో పుట్టిన యోగవిద్య నేడు కనుమరుగు కావడం దురదృష్టకరమని, సకల విద్యలకు తల్లి వంటిది యోగం అని పద్లిస్తూ, పాశ్చాత్యదేశాలలో ఇది విశేషంగా ఆదరింపబడుతున్నదని ఆయన ఆవేదన తెలిపారు.

వెంటనే రాష్ట్రంలో "యోగ అకాడమీ"ను ఏర్పాటు చేయాలని, దాని అజమాయిషీని తెలుగు విశ్వవిద్యాలయ పరిధిలో వుంచాలని సూచించారు. ఆయన ది ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రిసెర్చి ఇన్ యోగ అండ్ అల్లైడ్ సైన్సెస్ నందు అధ్యయనం చేశారు.

గృహాలుకోల్పోయిన బాధితులకు ఆర్థిక సహాయం

సింగరాయకొండ, మే 25 (నవ వార్త) : ఇటీవల సంభవించిన తుఫానువల్ల ప్రకాశంజిల్లా కందుకూరు రెవిన్యూ డివిజన్‌లోని సముద్ర తీర ప్రాంత మండలాలైన సింగరాయకొండ, ఉలవపాడు, జరుగుమల్లి, గుడ్లూరు మండలాలలోని 587 గృహాలు పాక్షికంగా, 133 గృహాలు పూర్తిగా దెబ్బతిన్నట్లు కందుకూరి రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ బి. సుబ్బారెడ్డి తెలిపారు. పూర్తిగా దెబ్బతిన్న గృహాలకు రు. 500లు, పాక్షికంగా నష్టపోయిన గృహాలకు రు. 200లు చొప్పున ఇచ్చినట్లు ఆయన తెలిపారు. తుఫానువల్ల దెబ్బతిన్న ప్రాంతాలకు 14 టీములను పంపి ఎన్యూమరేషన్ జరిపించినట్లు ఆయన తెలిపారు. తుఫాను మూలంగా 11803 కుటుంబాలు నష్టపోగా ఒక్కొక్క కుటుంబానికి 10 కె.జి.ల బియ్యం సరఫరా చేసినట్లు ఆయన తెలిపారు. ఇవేకాకుండా 3 జతలు బట్టలు, వంటపాత్రలు, మరో 10 కే.జి.ల బియ్యం పంపిణీ చేయటం జరుగుతుందని ఆర్.డి.ఓ. తెలిపారు.

అవినీతి మడుగులో హౌసింగ్‌బోర్డుఅధికారులు

బూర్గంపాడ్, మే 25 (నవ వార్త): బూర్గంపాడ్, కుక్కునూరు, వేలేరుపాడు మండలాలలో హౌసిం

ప్రపంచ బ్యాంకు బృందం పరిశీలన

విజయవాడ, మే 25 (నవవార్త) కృష్ణా, గుంటూరు జిల్లాల్లో తుఫాను తాకిడి ప్రాంతాలను సర్వే చేయడానికి వచ్చిన ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందం శ్రీ లినార్డ్, శ్రీ బాక్‌స్టర్‌లు గురువారం నగరానికి చేరారు. వీరితో పాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ వి.పి. రామారావు కూడా వున్నారు. నాలుగు జిల్లాల్లో జరిగిన తుఫాను నష్టం, సహాయ చర్యలపై పౌరసంబంధశాఖ ఏర్పాటు చేసిన "ఫొటో ఎగ్జిబిషన్"ను ఆ బృందం తిలకించింది. రాష్ట్ర మంత్రి శ్రీ సమర సింహారెడ్డి, పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీరులు శ్రీయుతులు పి. రమాకాంతరెడ్డి, హ్రిడే రంజన్, కొండలరావు, పి.ఎ.డి. కమీషనర్ శ్రీ ఎల్.ఆర్. కవూర్, విద్యున్మండలి చైర్మన్ శ్రీ వి.వి. రెడ్డి, పంచాయతీరాజ్ కమీషనర్ శ్రీ టి. గోపాలరావులు కూడా ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల వెంట వచ్చారు. కృష్ణాజిల్లా ప్రత్యేకాధికారి శ్రీ జె. హరినారాయణ, పశ్చిమ గోదావరి ప్రత్యేకాధికారి శ్రీ జె.సి. మహంతి, గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ ప్రియదర్శి దాస్ తదితర అధికారులు, అనధికారులు హాజరయ్యారు

హోటలు యజమానుల సంఘ విరాళం

తుఫాను బాధితులకు సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి ఆంధ్రప్రదేశ్ హోటల్ యజమానుల సంఘం లక్షా 16వేల రూపాయలు విరాళంగా ఇచ్చింది. సంఘ అధ్యక్షులు శ్రీ కె.వి. గోపాలరావు, ఉపాధ్యక్షులు శ్రీ ఎం. రామలింగరాజు గౌరవ కార్యదర్శి శ్రీ హరిరావులు ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డికి చెక్కును అందజేశారు.

సహాయం సాధించుకోడానికి పోరాటం నడపండి

ప్రజల సమస్యలపట్ల బాధ్యతలేని ఈ ప్రభుత్వ పాలకులపై భ్రమలు పెట్టుకోకుండా ప్రజలు ఎక్కడికక్కడ కదిలి డిమాండ్లు ప్రాతిపదికపై ఊరేగింపులు, ధర్నాలు, పికెటింగులు నిర్వహించి పాలకులపై వత్తిడి తెచ్చి సమస్యల్ని పరిష్కరించుకోవాలని రాడికల్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది.

కార్యదర్శి శ్రీ వి. శంకర్ ఒక ప్రకటన చేస్తూ ప్రభుత్వం తక్షణ నిత్యావసర సరుకులు 150 కిలోల బియ్యం, 20 లీటర్ల కిరోసిన్ సరఫరా చేయాలని, మృతుల కుటుంబాలకు 10 వేల రూపాయల చొప్పున సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

చేనేత కార్మికులను ఆదుకోవాలి

తుఫాను కారణంగా దెబ్బతిన్న చేనేత కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని మాజీ ఎం.ఎల్.ఎ., ఎ.పి. రాష్ట్ర జనతాదళ్ కార్యవర్గ సభ్యులు శ్రీ వన్నాలి శ్రీరాములు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఇల్లు, మగ్గం అన్నీ పూర్తిగా దెబ్బతిన్నందువల్ల వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కుటుంబానికి 3 వేల రూపాయలు సహాయం ఇవ్వాలనీ లేని పక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి డా. చెన్నారెడ్డి ఇంటి ముందు వేలాది మంది చేనేత కార్మికులు 'ధర్నా' నిర్వహించగలరని ఆయన హెచ్చరించారు.

శ్రీరాములు మరి ఐదుగురితో కలసిన ఒక బృందం తుఫాను తాకిడి ప్రాంతాలను సందర్శించారు.

తుఫానులో విపరీత నష్టాలకు గురయిన ఎన్.సి.ఐ. నిబంధనలు 50 శాతం వరకూ సడలించి ధాన్యం కొనుగోలు చేయాలని, తుఫాను ప్రాంత రైతులకు అన్ని రకాల అప్పులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

తుఫాను బాధితులకు 'దుర్గ' లక్ష విరాళం

తుఫాను బాధితుల సహాయార్థం విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం నిధుల నుండి 'లక్ష రూపాయలు' ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా ఇచ్చారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ సిహెచ్. రామయ్య, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ ఆర్. పార్థసారథికి హైదరాబాద్‌లో స్వయంగా అందజేశారు. దేవస్థానం సిబ్బంది కూడా ఒక రోజు జీతాన్ని తుఫాను బాధితులకు సహాయ నిధిగా ఇవ్వడానికి నిశ్చయించారు.

గాంధీ-అర్బన్ బ్యాంకు సహాయం

విజయవాడ గాంధీ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ సాముదాయక ప్రయోజన నిధి నుండి పదివేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా ఇచ్చారు. ఈ మొత్తాన్ని బ్యాంకు పాలకవర్గం గురువారం డివిజనల్ కో-ఆపరేటివ్ ఆఫీసర్ శ్రీ ప్రసాదశర్మకు అందజేశారు. బ్యాంకు సిబ్బందికి ఒక నెల జీతాన్ని అడ్వాన్సుగా ఇచ్చారు.

స్వర్ణనియంత్రణ చట్టం రద్దు బిల్లుకు లోక్‌సభ ఓ.కె.

న్యూఢిల్లీ, మే 25 : 1968 స్వర్ణ నియంత్రణ చట్టాన్ని రద్దుచేసే బిల్లును లోక్‌సభ గురువారం ఆమోదించింది. బంగారం అక్రమరవాణాను నిర్దాక్షిణ్యంగా అణచివేసేందుకు కస్టమ్స్ చట్టాన్ని ప్రయోగించడం జరుగుతుందని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మధుదండావతే హామీ ఇచ్చారు.

ప్రవాస భారతీయులు చిన్న మొత్తాలలో బంగారాన్ని మన దేశంలోకి తీసుకురావడాన్ని అనుమతించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ దండావతే హామీ ఇచ్చారు. పెద్ద వ్యాపారులు స్వర్ణనియంత్రణ చట్టం రద్దును సాకుగా చేసుకొని యంత్రాలను దిగుమతి చేసుకోవడాన్ని ప్రభుత్వం అనుమతించదని ఆయన తెలిపారు.

బురదలోకూరుకుపోయి ముగ్గురి మృతి

మధురాంతకం, మే 25 : అనంపక్కం గ్రామంలో బావిని త్రవ్వుతున్న ముగ్గురు వ్యక్తులు బురదలో కూరుకుపోయి మరణించారు. ఈసంఘటన గురువారం నాడు జరిగింది.

ప్రపంచబ్యాంకు నిపుణులు విక్‌నాన్డ్ బాక్స్‌టల్‌లు ముఖ్యమంత్రి డా. ఎం.చెన్నారెడ్డిని గురువారం సెక్రటేరియట్‌లోని ఆయన కార్యాలయంలో కలుసుకున్నప్పటి చిత్రం. లేక్‌వ్యూ అతిథిగృహంలో సమాచారశాఖ ఏర్పాటు చేసిన తుఫాన్ ఫోటో ఎగ్జిబిషన్‌ను కూడా ప్రపంచ బ్యాంకు నిపుణులు చూశారు.

తడిసిన ధాన్యం కొనుగోలు కేంద్రంఆదుకుంటోంది

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 25 : తుఫాను ప్రాంతాలలో తడిసిన ధాన్యాన్ని భారత ఆహారసంస్థ కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సడలింపులను అన్ని జిల్లాల్లో అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకొంటున్నట్లు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి తెలిపారు.

ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా సర్టిఫికెట్లు పొందిన మిల్లర్లు మాత్రమే చెడిపోయిన ధాన్యాన్ని కొనడానికి అర్హులుగా ముఖ్యమంత్రి నేడొక ప్రకటనలో చెప్పారు.

తుఫాను తాకిడికి జిల్లాలలో రైతులనుండి తడిసిన ధాన్యాన్ని కొనడానికి అర్హులైన మిల్లర్ల పేర్లను మిగతా జిల్లా కలెక్టర్లకు ఆయా జిల్లా కలెక్టర్లకు సూచించాల్సిందిగా ముఖ్యమంత్రి పౌరసరఫరా శాఖ కమిషనర్‌ను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ల నుంచి సర్టిఫికెట్లు పొందిన మిల్లర్ల నుండి మాత్రమే భారత ఆహార సంస్థ తడిసిన ధాన్యాన్ని కొనుగోలుచేస్తుందని అన్నారు.

రాష్ట్రంలోని సర్టిఫికెట్లు పొందిన మిల్లర్లు వెంటనే తుఫాను తాకిడికి గురైన జిల్లాలలోకి వెళ్ళి తడిసిన రంగుపోయిన ధాన్యాన్ని రైతులనించి కొనుగోలుచేసి భారత ఆహార సంస్థకు అప్పగించాలని ఈ ఏడు జూన్ చివరి వరకే ఈ సడలింపు వున్నందున త్వరపడాలని ముఖ్యమంత్రి కోరారు.

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు రంగులేని ధాన్యాన్ని 4 నుంచి 15 శాతం వరకు, పగిలిపోయినవి 18 నుండి 35 వరకు, చెడిపోయిన ధాన్యాన్ని 4 నుండి 5 శాతం వరకు కొనుగోలుకు సడలింపు వర్తిస్తుందని ఆయన తెలిపారు.

ఈ సడలింపు అవకాశాన్ని ఉపయోగించుకొని మిల్లర్లు ధాన్యాన్ని కొనుగోలు చేసి ఇబ్బందులలో వున్న రైతులని ఆదుకోవాలని ఆయన కోరారు.

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా డాక్టర్ కె. రాజ్యలక్ష్మిని నియమించినందుకు వరసవాగా మహిళా కాంగ్రెస్ సభ్యులు బుధవారం గాంధీభవన్ ఎదుట విరాళాలసేకరణ ప్రారంభించినప్పటి చిత్రం

హెగ్డే,జైన్‌లపై 'దేవీ' అస్త్రాలు

ప్రధానికి 'తావు' లేఖ

న్యూఢిల్లీ మే 25 మేహం సంఘటనలకు సంబంధించి కొన్ని రాజకీయేతర శక్తులు అమమానాస్పద వైఖరి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఉపప్రధాని శ్రీ దేవీలాల్ ప్రధాని శ్రీ వి.పి. సింగ్‌కు సూచించారు. జనతాదళ్ పార్టీ ప్రతిష్టను మంటగలపాలనే స్పష్టమైన ఉద్దేశ్యంతోనే ఈ శక్తులు ఈ విధంగా వ్యవహరించినట్లు ఆయన ఆరోపించారు.

శ్రీ వి.పి. సింగ్ బుధవారం పంపిన ఒక లేఖలో శ్రీ దేవీలాల్ ఈ విధంగా సూచించారు. సమస్యను పరిష్కరించేందుకు పార్టీ సీనియర్ నాయకులు చిత్తశుద్ధితో కృషి చేస్తున్న తరుణంలో తమ యజమానుల పట్ల సంపూర్ణ ప్రభుభక్తిగల ఈ శక్తులు పార్టీని, ప్రభుత్వ వ్యవహారాలను అదుపు చేసేందుకు ప్రయత్నించాయని ఆయన దుయ్యబట్టారు.

ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ ఎల్.సి. జైన్ నిర్వహించిన వైఖరిని శ్రీ దేవీలాల్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ శ్రీ జైన్ పత్రికల వారి దగ్గరకు వెళ్ళి రాజీనామా నాటకాన్ని ఆడారని నిశితంగా విమర్శించారు. శ్రీ జైన్ రాజీనామాను ఆమోదించకపోవడంలోగల ఔచిత్యాన్ని ఆయన ప్రశ్నించారు.

బహిరంగంగా శ్రీ జైన్ చేసిన విమర్శలు సహేతుకంగా లేవని, ఇవి పార్టీ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయని శ్రీ దేవీలాల్ అన్నారు.

శ్రీ జైన్ చూపిన మార్గాన్ని అనుసరించి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ రామకృష్ణ హెగ్డే తన పదవికి రాజీనామా చేసి ఉంటే బాగుండేదని శ్రీ దేవీలాల్ అన్నారు. అయితే శ్రీ హెగ్డే ఇందుకు తగిన ధైర్యసాహసాలను ప్రదర్శించకుండా తన పదవిలో సాగడం పట్ల శ్రీ దేవీలాల్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

నైతిక విలువల్ని పాటిస్తున్నామంటూ వాటి చెప్పుకుంటున్న ఇటువంటి వ్యక్తుల వల్ల తప్ప దారి పట్టరాదని, పార్టీ ప్రభుత్వ వ్యవహారాల్లో ఇటువంటి వ్యక్తుల అక్రమ జోక్యానికి అంతం చెప్పాలని శ్రీ దేవీలాల్ శ్రీ వి.పి. సింగ్‌కు హితవు చెప్పారు.

తుఫాన్‌లో దెబ్బతిన్న రైల్వేలైన్ పునరుద్ధరణ కార్యక్రమాలు చురుగ్గా సాగుతున్నాయి. విశాఖపట్నం లైనులోని తుని, నర్సీపట్నం మధ్య 10వేల మంది కార్మికులు రేయింబవళ్ళు శ్రమటోడ్చి రైల్వేలైను మరమ్మత్తులు చేస్తున్న దృశ్యం.

బోఫోర్స్ కేసులో 'సింగ్' ప్రభుత్వానికి'రామ్'కితాబు

మద్రాసు, మే 25 : బోఫోర్స్ కేసుకు సంబంధించి అంతకు ముందు మినహాయించిన రహస్య భాగాలతో సహా స్వీడన్ జాతీయ ఆడిట్ బ్యూరో పూర్తి నివేదికను భారత ప్రభుత్వానికి ఇవ్వాలన్న స్వీడన్ ప్రభుత్వ ప్రతిపాదన పట్ల 'హిందూ' దినపత్రిక అసోసియేట్ ఎడిటర్ శ్రీ ఎన్. రామ్ గురువారంనాడు హర్షం తెలిపారు. బోఫోర్స్ శతఘ్నుల వ్యవహారంలో ఇదొక ప్రధాన పరిణామంగా ఆయన అభివర్ణించారు.

ముందుగా ఎక్కడనుంచి సమాచారం లభిస్తుందో ఆ అధికారయుతమైన సమాచారం సంపాదించడం ద్వారా బోఫోర్స్ ముడుపులు అట్టడుగు సమాచారం పొందడానికి కేంద్రంలోని శ్రీ వి.పి. సింగ్ ప్రభుత్వం చేసిన నిజాయితీ అయిన ప్రయత్నానికి ఆ ఘనత దక్కుతుందని ఇక్కడొక పత్రికా ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. చట్టపరమైన దర్యాప్తులో, సి.బి.ఐ. నమోదు చేసిన క్రిమినల్ కేసులో అధికార యుతమైన సమాచారం ముఖ్యమైన ఒక ఉపకరణం అవుతుందని ఆయన అన్నారు. అంతే కాకుండా స్విస్ అధికారుల సహకారంతో ఆ దేశంలో చట్టపరమైన దర్యాప్తులో గణనీయమైన అభివృద్ధి సాధింపబడిందని, తక్కువ కాలంలో గొప్ప సాక్ష్యాధార విలువ కల్గిన ముఖ్యమైన ఈ పత్రం సంపాదించడంలో జాతీయ ప్రభుత్వం విజయవంతమయ్యిందని శ్రీ రామ్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

రెండేళ్లకంటే ఎక్కువ కాలం ఈ పత్రం సంపాదించడంలో విఫలమైన లజ్జాకరమైన రాజీవ్‌గాంధీ ప్రభుత్వం రికార్డుకు ఇది భిన్నమైనదని ఆయన వ్యాఖ్యానించారు. సాధ్యమైనంత త్వరలో పూర్తినివేదికను పార్లమెంటు ముందు, ప్రజల ముందు ఉంచవలసిందిగా ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

తుఫాను ప్రాంతాలలో కలెక్టర్ పర్యటన

నాయుడుపేట, మే 25 (నవవార్త): తుఫాన్ తాకిడికి గురైన సూళ్ళూరుపేట, తడ మండలాల్లోని పలు గ్రామాలను జిల్లాకలెక్టర్ శ్రీ కె. రాజు సందర్శించారు. సూళ్ళూరుపేట మండలం, మంగళంపాడు గ్రామంలో నష్టపోయిన 620 ఎకరాల వరిపంటను కలెక్టర్ పరిశీలించారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించేందుకు కృషిచేస్తానని ఆయన రైతులకు హామీ యిచ్చారు.

గ్రామపంచాయతీ కార్యాలయము, పాములపాడు

ROC No 66/90, తేది 19-5-90

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలం, పాములపాడు గ్రామ పంచాయతీకి యీ దిగువనదర్శించిన సామానులు సప్లయిచేయుటకుగాను ది. 29-5-90వ తేది మధ్యాహ్నము 2-00లకు టెండర్లు కోరబడుచున్నవి. గాన అదే రోజు హాజరైన టెండరుదారుల సమక్షములో యీ పంచాయతీ కార్యనిర్వహణాధికారివారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచే గాని టెండర్లు పిలువబడును. టెండర్లులో పాల్గొనువారు డిపాజిట్ చెల్లించి టెండర్లు దాఖలు చేయవలెను. మిగతా వివరములు యీ కార్యాలయము పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును

వ. నెం.	పని వివరము		చెల్లించవలసిన ధరావతు
1.	2 అ. వెడల్పు, 2 మీ. పొ.గల సిమెంటుపైపులు	30నెం	రు.
	వాటికి కావలసిన కాలర్లు	15	300
2.	2 అ. వెడల్పు, 2 మీ. పొ గల సిమెంటు పైపులు	6నెం	
	వాటికి కావలసిన కాలర్లు	4	100
3.	నీటిసరఫరా సామానులు లిఫ్టుద్వారా		

గమనిక: గవర్నమెంటు అప్రూవ్డు కంపెనీలు మాత్రమే టెండరు పెట్టుటకు అర్హులు.

(సం.) కావూరు లక్ష్మణరావు,
కార్యనిర్వహణాధికారి. ఎ. పి

దక్షిణ మధ్య రైల్వే

రైళ్లనంబర్లు 2841/2842 కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌ల ప్రయాణీకులకోసం రైల్-కం-రోడ్ సర్వీసులు

* * *

హౌరా మద్రాసు మెయిల్, ఈస్ట్‌కోస్ట్ ఎక్స్‌ప్రెస్ మరియు గోదావరి ఎక్స్‌ప్రెస్‌లకు అదనంగా నంబరు 2841/2842 హౌరా మద్రాసు-హౌరా కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌ల ద్వారా ప్రయాణంచేస్తున్న ప్రయాణీకులను మామూలు మార్గంలో తీసికొనిపోవాలనే ఉద్దేశంతో విశాఖపట్నం మరియు తుని మధ్య వారిని బస్‌లద్వారా చేరవేసేందుకు రైల్-కం-రోడ్డు సర్వీసు ఏర్పాటు చేయబడింది.

26-5-1990 నాడు హౌరా నుండి బయలుదేరి 27-5-1990 నాడు సుమారు 04-45 గంటలకు విశాఖపట్నం చేరే కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ప్రయాణంచేసే ప్రయాణీకులను విశాఖపట్నం నుండి తుని వరకు బస్సులద్వారా చేరవేసి అక్కడనుండి రైలుద్వారా పంపుతారు.

అదేవిధంగా 26-5-1990 నాడు మద్రాసు నుండి బయలుదేరి 26-5-1990 నాడు సుమారు 20-00 గంటలకు తుని చేరే కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ప్రయాణంచేస్తున్న ప్రయాణీకులను తుని నుండి విశాఖపట్నం వరకు బస్సులద్వారా చేరవేసి, విశాఖపట్నం నుండి రైలుద్వారా పంపుతారు.

ఒక్కొక్కరైలులో 100 మంది అన్‌రిజర్వ్‌డు ప్రయాణీకులను మాత్రమే చేరవేసేందుకు ఏర్పాటుచేయబడింది.

తునివద్ద సామగ్రిని చేరవేసేందుకు సౌకర్యాలు సరిగా లేనందువల్ల ఎక్కువ సామగ్రిని తీసికొని రావలదనియూ, తాము తీసికొనిపోగల్గినంత సామగ్రిని మాత్రమే తీసికొని రావలెనని ప్రయాణీకులను కోరడమైనది.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంట్,
దక్షిణమధ్యరైల్వే, సికింద్రాబాద్

PUB 1/100/90

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్స్

టెండర్లుకోరుతూ ప్రకటన

1) ఐ.ఎస్. 269-1976తో సరిపోయిన ఆర్డినరీ పోర్ట్‌ల్యాండ్ సిమెంటును 1990 - 91సం. కాలంలో సరఫరా చేయుటకు భారతరాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెలికాం, సివిల్ డివిజన్ నం.II, హైదరాబాద్-20 వారిచే సీలువేసిన ఐటంకేటు టెండర్లు సిమెంటు తయారీదార్ల నుండి 15-6-90 నాడు మ.3-00 గం.వరకు కోరబడుచున్నవి.

2) టెండర్లు అదేరోజు మ.3-30 గం. తెరువబడును. సుమారు 10,000 మెట్రిక్‌టన్నుల సరిమాణంలోగల సిమెంట్ ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు దశలవారిగా 31-3-91 నాటికి ముందుగా సరఫరా చేయవలెను. దరావత్తు సొమ్ము రూ.20,000లను గుర్తింపు పొందిన ఏ బ్యాంకువారైనవూ డి.డి./డిపాజిట్ ఎట్ కాల్ రిసీప్ట్‌ను అకౌంట్స్ ఆఫీసర్ టెలికాం సివిల్ డివిజన్II హైద్రాబాద్ పేర్నతీసుకొని టెండరుతో జతచేసి పంపవలెను.

3) తయారీదార్లు టెండరుఫారం జారీకై అభ్యర్థనలతోపాటు ఇటీవలి ఇన్‌కమ్‌టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్లను జతచేసి పంపవలెను.

4) షరతులు మరియు టెండరుఫారంలను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెలికాం సివిల్ డివిజన్ నం.II హైదరాబాద్ నుండి దరఖాస్తు పెట్టుకొని, టెండరుఫారంల పెట్టు ఒక్కంటికి రూ.156(నూట ఏభై ఆరు రూపాయలు మాత్రం) (తిరిగి ఇవ్వబడదు) చెల్లించి అన్ని పనివేళలయందు సా.4-00 ముందుగా పొందవచ్చును. టెండరుఫారంల దరఖాస్తుఫారంలు 12-6-90 నాడు సా. 4-00 గం. వరకు అందుకోబడును. మరియు టెండర్లు 13-6-90 నాడు సా.4-00 గం. వరకు అమ్మబడును. టెండరు ఫీజు నగదురూపంలోగాని క్రాస్డ్ ఇండియన్ పోస్టల్ ఆర్డరు/మనీయార్డర్ రూపంలోగాని అకౌంట్స్ ఆఫీసర్ టెలికాం సివిల్ డివిజన్ నం.II, హైదరాబాద్ పేర్న చెల్లించవచ్చును.

5) కాంట్రాక్టర్లు పైనతెలిపిన విధంగా దరావత్తుసొమ్మును డిపాజిట్టు చేయని ఎడల టెండర్లు తిరస్కరించబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
టెలికాం సివిల్ డివిజన్ నం.II
హైదరాబాద్-500020

మతతత్వ, వేర్పాటువాదంపై పోరు

న్యూఢిల్లీ, మే 25 : భారతీయ రాజ్యాంగాన్ని, సమాజ పవిత్రతను కాపాడడానికిగాను పెరుగుతున్న మతతత్వ, వేర్పాటు వాద ఉపద్రవంపై గట్టిగా పోరు సల్పవలసిందిగా వామపక్షాలు నిర్వహించిన జాతీయ సదస్సు గురువారంనాడు ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

నాలుగువామపక్షాలు, కాంగ్రెస్ (ఐ) జనతాదళ్ రోజంతా జరిగిన ఆ సదస్సులో పాల్గొన్నాయి. భారతీయ జనతాపార్టీ, ముస్లింలీగ్, అకాలీదళ్ పర్సాలు ఈ సదస్సులో పాల్గొనలేదు. మతతత్వ భూతాన్ని శాశ్వతంగా అణగద్రొక్కని పక్షంలో అది దేశసమగ్రత, స్వాతంత్ర్యాలకు ప్రమాదకరం అవుతుందని హెచ్చరిస్తూ ఆ పక్షాలు ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించాయి.

పెరుగుతున్న విచ్ఛిన్నకర, వేర్పాటువాద శక్తుల ప్రమాదాలపట్ల ఆ సదస్సు తీవ్రసంతాపం వ్యక్తం చేసింది. ఈ వెల్లులను నిరోధించి, అన్ని విధాలా జాతీయ సమైక్యత, సమగ్రతలను పరిరక్షించవలసిందిగా దేశభక్తియుత, లౌకిక వాద శక్తులందరికీ విజ్ఞప్తి చేసింది.

జనతాదళ్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్, సి.పి.ఐ. ప్రధాన కార్యదర్శి శ్రీ ఇంద్రజిత్ గుప్తా, సి.పి.ఐ. (ఎం) ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. ఎం.ఎస్. నంబూద్రిపాడి, ఫార్వర్డ్ బ్లాక్ అధ్యక్షుడు శ్రీ చిత్తబాసు, ఆర్.ఎస్.పి. అధ్యక్షుడు శ్రీ త్రిదిబ్ చౌదరి, కాంగ్రెస్ (ఐ) నాయకులు శ్రీ దినేష్ సింగ్, శ్రీమతి మోహినాకిద్వాయ్, యు.పి. ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్ యాదవ్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ కృష్ణయ్యర్, జనతాదళ్ ప్రతినిధులు శ్రీ యశ్వంత్‌సిన్హా, శ్రీ సురేందర్ మోహన్, శ్రీ రామ్‌ధన్ సదస్సులో ప్రసంగించినవారిలో ఉన్నారు.

సి.పి.ఐ. (ఎం) పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ హరికిషన్‌సింగ్ సూర్జిత్ మాట్లాడుతూ మతతత్వ శక్తులను తక్కువ అంచనా వేయరాదని, క్రింది స్థాయి నుంచి ప్రజాఉద్యమం మాత్రమే ఆ శక్తుల నవాలును ఎదుర్కొనగలదని నొక్కి పలికారు.

కాశ్మీర్‌లో పరిస్థితి చాలా తీవ్రమైనదని ఆ సదస్సు పేర్కొంటూ అటువంటి పరిస్థితుల్లో రాజ్యాంగంలోని 370 అధికరణం తొలగించడం పాకిస్తాన్ అనుకూల, వేర్పాటువాద శక్తులకు మద్దతునిస్తుందని సదస్సు అభిప్రాయపడింది.

సినిమా సినిమా సినిమా

'డా. భవాని'లో కిన్నెర, శారద, పరుచూరిగోపాలకృష్ణ, రాజేష్

షూటింగ్ చివరిదశలో "డా. భవానీ"

ఊర్వశి శారద ఈ మధ్య నటిస్తున్న విశిష్ట పాత్రల్లో ప్రధాన మయింది "డాక్టర్ భవాని" ఈ చిత్రాన్ని రవి కిరణ్ మూవీస్ పై. నాగేశ్వరరావు దర్శకత్వంలో తయారు చేస్తుంది.

ఈ చిత్రం తాలూకు షెడ్యూల్ షూటింగ్ ఈ నెలాఖరు వరకు జరుగుతుంది. ఈ చిత్రంలో టాకీ పార్ట్ పూర్తవుతుంది. క్లయిమాక్స్, పాటలు మాత్రం బాలన్స్ ఉండగా వాటిని జూన్ 15 నుండి చిత్రీకరిస్తారు. జూలైలో ఈ చిత్రం విడుదల అవుతుంది.

"లాయర్ భారతిదేవి" తర్వాత టైటిల్ పాత్ర నటిస్తున్నాను. హాస్పటిల్స్‌లో జరిగే న్యాయాలు, అన్యాయాలు అన్నీ ఈ చిత్రంలో వున్నాయి. నేను చిత్రం రషెస్ చూడను. ఈ చిత్రం రషెస్ చూశాను. ఒక మంచి చిత్రం మాస్తున్న ఫీలింగ్ కల్గింది. నిజ జీవితంలో నేను డాక్టర్‌ని కాలేకపోయినా డాక్టర్‌గా నటించే అవకాశం దొరికినందుకు హాపీ ఫీలయ్యాను." అన్నారు ఊర్వశి శారద.

"ఈ చిత్రం రషెస్ చూశాము. చాలా ఆనందంగా, ఆహ్లాదకరంగా, సంతృప్తికరంగా ఉంది. పత్రికలలో నేపథ్యం కొత్తగా ఉంది. తిరుపతిలో రుయా హాస్పిటల్‌లో తియ్యడంవలన చాలా సుఖంగా వచ్చింది చిత్రం" అన్నారు చిత్ర రచయితల్లో ఒకరయిన పరుచూరి గోపాలకృష్ణ. ఈయన ఈ చిత్రంలో తెలంగాణా భాషలో హాస్య సరళికలు తిన్పించే వార్డ్‌బాయ్ పాత్రలో నటించారు.

భానుచందర్, వాణీ విశ్వనాథ్, జగ్గయ్య, బాలయ్య, సాయికుమార్, రాజేష్, చలపతిరావు, కాకరాల, కిన్నెర, శ్రీలత, జయలలిత, బేబి సుజిత, ఈ చిత్రంలో మిగిలిన తారాగణం.

పరుచూరి బ్రదర్స్, ఆంజనేయ పుష్పానంద్, చక్రవర్తి, అర్. రామారావు, నరసింహారావు, రాజు, విక్కీ, జి.వి. కృష్ణారావు, శివాజి, బాబిరెడ్డి జగన్‌మోహన్, పి.ఎస్. రామచంద్రుడు ఈ చిత్ర సాంకేతికర్గం.

ఎగ్జిక్యూటివ్ నిర్మాత : కొండలరావు, నిర్మాణ సారథి : ద్వారంపూడి నరసారెడ్డి, నిర్మాత : డి. జగదీష్‌రెడ్డి, సమర్పణ : ఎస్. గణేష్, దర్శకత్వం : వై. నాగేశ్వరరావు.

ఇటలీలో రికార్డు చేయబోతున్న పీటర్ షిల్టన్.

ఇటలీకప్‌కు ఇంగ్లాండ్ సిద్ధం

లండన్, మే 25

మెక్సికో 86 ప్రపంచకప్‌లో అత్యధిక గోల్స్ 161 పాదించిన ఇద్దరిలో ఒకరైన గారీలినేకర్‌తో ఇంగ్లాండ్ జట్టు ప్రస్తుతం ఇటలీలో తన విజయావకాశాలను పరీక్షించుకోబోతోంది. జాన్‌బాల్స్ వంటి "స్ట్రైకర్" స్పెషలిస్ట్ గోల్‌కీపర్ పీటర్ షిల్టన్, కెప్టెన్ బ్రియాన్‌రాబ్సన్ క్రిస్ వాడల్‌లుజట్టులోని ప్రతిభావంతమైన ఆటగాళ్లు. ఇంకా వీరితోపాటు యువకులైన కొత్త ఆటగాళ్లు ఉండటం జట్టు బలాన్ని పెంచుతోంది.

40 ఏళ్ల గోల్‌కీపర్ పీటర్ షిల్టన్ ఇటలీ ప్రపంచకప్‌లో పాల్గొంటున్న ఎక్కువ వయస్సున్న ఆటగాడు. ఇప్పటివరకూ 114 అంతర్జాతీయపోటీల్లో పాల్గొన్న షిల్టన్ 119 పోటీల్లో ఆడిన బర్గాండీ ఆటగాడు పాల్ బెన్నింగ్స్ రికార్డును బద్దలు కొట్టబోతున్నాడు. ఇంగ్లాండు కనుక ప్రపంచకప్‌ను అందుకుంటే డినో జోఫ్ (ఇటలీ)లా 40 ఏళ్ల వయస్సులో విన్నర్స్ మెడల్ అందుకున్న రికార్డును కూడా షిల్టన్ పొందుతాడు. 1970 నుంచి ఇంగ్లాండ్‌కు ఆడుతున్న షిల్టన్ అప్పటినుంచి తన ఆట నైపుణ్యాన్ని నిరూపిస్తూనే ఉన్నాడు.

68 పోటీల్లో పాల్గొన్న బుచర్ జట్టులోని శక్తివంతమైన పాత్రను కొట్టగల సెంట్రల్ డిఫెండర్. బుచర్ 1982 (స్పెయిన్). 1986 (మెక్సికో) ప్రపంచకప్‌లలో ఆడాడు. మంచి నాయకత్వ లక్షణాలు, ప్రతిభావంతమైన అటస్థాయి ఉన్న బుచర్, క్వాలిఫైయింగ్ పోటీలో స్వీడన్‌పై ఇంగ్లాండ్ సాధించిన విజయంలో కీలకపాత్ర వహించాడు. తలకు బాగా గాయమై రక్తం ఓడుతున్నా ఆట చివరివరకూ ఆడాడు బుచర్.

ఇక కెప్టెన్ బ్రియాన్ రాబ్సన్‌కు కూడా తన ప్రతిభను ప్రదర్శించేందుకు ఇటలీ కప్ చివరి అవకాశం. ఎన్నో గాయాలతో పోరాడి తిరిగి జట్టులో స్థానం పొందిన రాబ్సన్‌ను మేనేజర్ "కెప్టెన్ మార్వెల్"గా అభివర్ణించాడు. బ్రియాన్ అనుభవం, నాయకత్వం ఇంగ్లాండ్ జట్టుకు బాగా స్ఫూర్తి నిస్తాయని చెప్పాడు.

47 పోటీల్లో ఆడిన 29 ఏళ్ల గారీలినేకర్ ఇప్పటివరకు 30 గోల్స్ చేశాడు. ఇటలీలో మారడోనా, గుల్లిట్, వాన్‌బాస్టెన్‌లతోపాటు లినేకర్ వ్యక్తిగత ప్రతిభను ప్రదర్శించగలడని భావిస్తున్నారు. గ్రూప్ 'ఎఫ్'లో ఇంగ్లాండ్, బర్గాండీ, ఈజిప్టు,నెదర్లాండ్స్‌లతో తలపడబోతోంది.

జట్టులోని సభ్యులు:-

గారీలినేకర్, క్రిస్‌వాడేల్, బ్రియాన్ రాబ్‌సన్, పెన్రీబుచర్, పీటర్ షిల్టన్, పీటర్ బియార్డ్‌స్లే, డి రోకాసిల్, ఉడ్స్, సీమాన్, లీవెంట్, స్టీవెన్స్, గాడ్ కాయిన్, డి. ప్లాట్, ఎస్. వాల్డ్, ఎ. స్మిత్.

హేమాహేమీలకు తీసిపోని స్వీడన్

క్వాలిఫైయింగ్ పోటీల్లో ఇంగ్లాండ్, హోలండ్‌ల కంటే ఎక్కువపాయింట్లు సాధించిన స్వీడన్ ఫైనల్‌కు కూడా వెళ్ళవచ్చు టీమ్ మేనేజర్ ఓల్లి నార్విన్ వ్యాఖ్యానించాడు.

12 ఏళ్ల తరువాత ప్రపంచకప్‌లో స్థానం సంపాదించిన స్వీడన్ కనీసం క్వార్టర్ ఫైనల్స్ కన్నా చేరుకుంటుందని భావిస్తున్నారు.

స్వీడన్ మొదటిపోటీలో బ్రెజిల్‌తో ఆడటానికి బాగా సిద్ధపడుతున్నట్టు కెప్టెన్ గ్లెన్ హైసన్ చెప్పాడు. జట్టుకు స్ఫూర్తి నిచ్చే మంచి డిఫెండర్ అయిన హైసన్ ప్రపంచకప్‌లో ఆడటం చాలా విశేషమని వ్యాఖ్యానించాడు. 30 ఏళ్ల హైసన్ స్వీడన్ తరపున 62 పోటీల్లో పాల్గొన్నాడు. క్వాలిఫైయింగ్ పోటీలో ఇంగ్లాండ్‌తో స్వీడన్ ఆడిన పోటీ డ్రా కావటానికి హైసన్ బాగా తోడ్పడ్డాడు.

మరో ఆటగాడు 22 ఏళ్ల రెర్నో 20 పోటీల్లో పాల్గొన్నాడు. ఆత్మ విశ్వాసం ఉట్టిపడే రెర్నో జట్టుకి మంచి బలాన్నిస్తాడు. మరో పార్వర్డ్ ఎక్‌స్ట్రీమ్ అనుభవం కూడా స్వీడన్ జట్టుకు స్ఫూర్తినిస్తుంది. ఎక్‌స్ట్రీమ్ 30 అంతర్జాతీయపోటీల్లో పాల్గొని 10 గోల్స్ సాధించాడు.

స్వీడన్ తన గ్రూప్‌లో బ్రెజిల్, స్కాట్‌లాండ్,కాస్టారికాలతో ఢీకొనబోతోంది.

స్వీడన్ జట్టు సభ్యులు:-

థామస్ రాప్లెట్, స్టెన్ అంకర్సన్, జాన్ ఎరిక్‌సన్, గ్లెన్ హైసన్, పీటర్ లార్సన్, రోజర్ ఇంగ్, రోలాండ్ నిల్సన్, ఎంగ్విస్ట్, క్లాస్ ఇంగెమన్, ఉలే రిక్ జాన్‌స్టాన్, ఆండర్స్ లింథాల్, థోకిమ్ నిల్‌సన్, గ్లెన్ స్టార్లింగ్, టోనీ రెర్నో, థామస్ ప్రోలిన్, జాన్ ఎక్‌స్ట్రీమ్, మాట్స్‌గ్రెన్, మాట్స్ మాస్సన్, సోక్.

గాడ్‌కోయానే.

హాకీ ప్రోబబుల్స్ ఎంపిక

న్యూఢిల్లీ, మే 25 : జూన్ 16వ తేదీ నుండి హాలెండ్‌లో ఏడురోజులు పాల్గొనే బి.ఎమ్.డబ్ల్యు. ట్రోఫీ హాకీ టోర్నమెంట్ ప్రారంభమవుతుంది. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనటానికి ఎంపికైన 38 మంది సభ్యులుగల ప్రోబబుల్స్ జాబితాను భారత హాకీ సమాఖ్య ప్రకటించింది. ఇటీవల పాకిస్తాన్‌లో జరిగిన ఏడవ ప్రపంచకప్ హాకీ టోర్నమెంట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించిన 16 మంది క్రీడాకారుల్లో 13 మంది ప్రోబబుల్స్‌గా తిరిగి ఎన్నికయ్యారు.

వాస్తవానికి వివాదాస్పదమైన ఓపెన్ ట్రయిల్స్‌ను బహిష్కరించిన 23 మంది సీనియర్ క్రీడాకారుల్లో 20 మందికి ప్రోబబుల్స్ జాబితాలోస్థానం లభించింది. మిగిలిన ముగ్గురిలో సుజిత్ కుమార్ రిటైర్మెంట్‌ను ప్రకటించగా, హరదీప్‌సింగ్ ట్రయిల్స్‌లో పాల్గొనలేదు. మరో క్రీడాకారుడు బల్వీందర్‌సింగ్ మధ్యలో శిబిరం నుండి నిష్క్రమించాడు. మరో ఇరువురు సీనియర్ క్రీడాకారులు వినోద్‌చెంగప్ప, అతీష్ ఇద్రిస్‌లు ప్రోబబుల్స్‌గా ఎంపిక కాలేదు. ఐదురోజులపాటు 'కంబైన్డ్ ట్రయిల్స్' నిర్వహించి 50 మంది క్రీడాకారుల నుండి 38 మందిని ప్రోబబుల్స్‌గా ఎంపిక చేశారు.

ప్రోబబుల్స్ జాబితాను ప్రకటించిన భారత్‌హాకీ సమాఖ్య కార్యదర్శి శ్రీ గురుసేవక్ సింగ్ 16 మంది సభ్యులుగల జట్టును ఈనెల 30న ప్రకటించగలమని తెలిపారు.

పాకిస్తాన్‌లో జరిగిన ఏడవ ప్రపంచ కప్ పోటీలలో భారత్ పదవ స్థానాన్ని మాత్రమే పొందగల్గింది. హాలెండ్‌లో జరుగనున్న పోటీలలో భారత్ తొలి మ్యాచ్‌లో విశ్వవిజేత హాలెండ్‌ను ఎదుర్కొనవలసి వుంటుంది. ఈ మ్యాచ్‌ను భారత్‌కు 'గడ్డుమ్యాచ్'గానే పరిగణించవలసి వుంటుంది.

పోటీల వివరాలు

జూన్ 16	పాకిస్తాన్	x స్పెయిన్
జూన్ 16	హాలెండ్	x భారత్
జూన్ 17	పశ్చిమజర్మనీ	x స్పెయిన్
జూన్ 17	భారత్	x బ్రిటన్
జూన్ 17	హాలెండ్	x ఆస్ట్రేలియా
జూన్ 18	బ్రిటన్	x ఆస్ట్రేలియా
జూన్ 18	పశ్చిమజర్మనీ	x పాకిస్తాన్
జూన్ 19	భారత్	x పాకిస్తాన్
జూన్ 19	హాలెండ్	x స్పెయిన్
జూన్ 20	ఆస్ట్రేలియా	x స్పెయిన్
జూన్ 20	బ్రిటన్	x పశ్చిమజర్మనీ
జూన్ 21	ఆస్ట్రేలియా	x పాకిస్తాన్
జూన్ 21	హాలెండ్	x బ్రిటన్
జూన్ 21	భారత్	x పశ్చిమజర్మనీ
జూన్ 22	భారత్	x స్పెయిన్
జూన్ 22	హాలెండ్	x పాకిస్తాన్
జూన్ 23	పశ్చిమజర్మనీ	x ఆస్ట్రేలియా
జూన్ 23	బ్రిటన్	x స్పెయిన్
జూన్ 24	భారత్	x ఆస్ట్రేలియా
జూన్ 24	బ్రిటన్	x పాకిస్తాన్
జూన్ 24	హాలెండ్	x పశ్చిమజర్మనీ

ఫ్రెంచ్ ఓపెన్‌కు చాంగ్ రెడీ

పారిస్, మే 25 : ఫ్రెంచ్ ఓపెన్ టెన్నిస్ ప్రస్తుత విజేతగా 18 సంవత్సరాల మైకేల్ చాంగ్ ఏ విధమైన మానసిక వత్తిడికీ లోనుకావటం లేదు. అతడు తిరిగి ఆ పోటీల్లో పాల్గొనేందుకు ఉత్సహంగా వున్నాడు. తిరిగి టైటిల్ దక్కదనే భయంగానీ లేదా టైటిల్ నిలబెట్టుకోవాలనే ఆత్రుతగాని అతనిలో ఏ కోశానాలేదు. చాంగ్ తన సహజ ధోరణిలో ఆడేందుకు ఉద్యుక్తుడవుతున్నాడు.

ఒకసారి టైటిల్ సాధించిన అనంతరం రెండవ పర్యాయం ఆ పోటీల్లో పాల్గొనే విషయం క్లిష్టతరంగానే వుంటుందని ఈ సంవత్సరం ఫ్రెంచ్ ఓపెన్ పోటీలు ప్రారంభమయ్యేందుకు ముందు చాంగ్ పేర్కొన్నాడు. అదే టెన్నిస్‌ను గమ్మత్తైన క్రీడగా మార్చిందని చాంగ్ అభిప్రాయపడ్డాడు. గత సంవత్సరం తాను ఫ్రెంచ్ ఓపెన్ కోసం చాలా కష్టపడి శిక్షణ పొందానని, అయితే ఆ పోటీలు అంత నాటకీయంగా వుంటాయనిగానీ, విజయం సాధిస్తానని గాని భావించలేదని చాంగ్ వివరించాడు.

వాస్తవానికి గత సంవత్సరం చాంగ్ అత్యంత నాటకీయంగానే ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ సాధించాడు. నాల్గవ రౌండ్‌లో చాంగ్ ప్రపంచ నెంబర్ వన్ ఇవాన్ లెండిల్‌ను ఓడించాడు. ఆ మ్యాచ్‌లో లెండిల్ మ్యాచ్ పాయింట్ వద్ద డబుల్ ఫాల్ట్‌కు పాల్పడి ఓటమి పాలయ్యాడు.

అనంతరం ప్రస్తుత ప్రపంచ రెండవ నెంబర్ క్రీడాకారుడు స్టెఫాన్ ఎడ్‌బర్గ్‌ను ఫైనల్స్‌లో చాంగ్ చిత్తుచేసి ఫ్రెంచ్ ఓపెన్ సాధించిన పిన్న వయస్కునిగా చరిత్ర సృష్టించాడు. 1955 తర్వాత ఈ టైటిల్ సాధించిన తొలి అమెరికన్ చాంగ్ కావటం విశేషం. గడ్డు పరిస్థితులలోనే నిలద్రొక్కుకుని ఆడి విజయం సాధించటం తనకు ఇష్టమని చాంగ్ పేర్కొన్నారు.

అయితే ఈ సంవత్సరం చాంగ్ టైటిల్ సాధించగల్గటం అంత తేలికైన విషయంకాదు. తుంటినొప్పి కారణంగా చాంగ్ ఇటీవల కొన్ని టోర్నీలలో పాల్గొనలేదు.

కోలుకున్న అనంతరం యూరప్‌లో మూడు టోర్నమెంట్‌లలో పాల్గొని తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. తుంటినొప్పి నుండి కోలుకున్న అనంతరం క్లేకోర్టులలో ప్రాక్టీసు నిమిత్తం ఆంధ్రూగోమెక్, హెన్రిలెకొంటేలతో ఎగ్జిబిషన్ మ్యాచ్‌లు ఆడేందుకు ఈ సీజన్‌లో మార్సెలీ వెళ్ళినట్లు చాంగ్ వివరించాడు.

తనకు పారిస్‌లో ఎల్లప్పుడూ హార్దిక స్వాగతం లభిస్తుంటుందనీ, తానెల్లప్పుడూ బాగానే ఆడుతుంటానమీ, అదే తన విజయానికి దారితీయగలదని భావిస్తున్నట్లు చాంగ్ అన్నాడు.

'పురుషోత్తముడు'లో కమలహాసన్

'పురుషోత్తముడు'లో కమలహాసన్, శోభన.

"పురుషోత్తముడు" జూన్‌లో వస్తున్నాడు

కమలహాసన్ "పురుషోత్తముడు"గా జూన్‌లో తెలుగు ప్రేక్షకులకు కనువిందు చేయనున్నాడు.

ఈ చిత్రానికి దర్శకులు ఐ.వి.శశి కనుక ఈ చిత్రాన్ని భారీగా ఊహించుకోవచ్చు, ఉన్నతంగా ఎదురు చూడవచ్చు. అద్భుతంగా ఫైట్స్, వందలకొద్దీ గుర్రాలు, ముచ్చటయిన, అతి ఖర్చైన మూడు పాటలు, కమలహాసన్ తెరుగులేని నటన. శోభన అందచందాలు. ఇవన్నీ కల్సి మనకు ఒక గొప్ప (వి)చిత్రాన్ని చూపిస్తాయి.

గీత, జయలలిత, మకుమారి, కెప్టెన్‌రాజు ఈ చిత్రానికి ఇతర తారాలంకారాలు.

రాజశ్రీ, శ్యాం, మధు, ఐ.వి. శశి ఈ చిత్ర సాంకేతిక లోకానినేతలు, నిర్వహణ రాజేంద్రకుమార్, నిర్మాతలు దుర్గాప్రసాద్, విజయకుమార్.

-కె.ఉమామహేశ్వరరావు

సినిమా సినిమా సినిమా

సంతోష్ ట్రోఫీ: ఫైనల్స్‌లో కేరళ

మార్గోవా, మే 25 : స్థానిక నెహ్రూ స్టేడియమ్‌లో జరుగుచున్న సంతోష్‌ట్రోఫీ 46వ సీనియర్ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో కేరళ వరుసగా మూడవసారి ఫైనల్స్‌లో ప్రవేశించింది. గురువారం జరిగిన సెమీ ఫైనల్స్‌లో కేరళ 1-0 తేడాతో బెంగాల్‌పై సంచలనాత్మక విజయం సాధించింది.

ప్రభుత్వ సాయం సారాలోసంగమం

విజయవాడ, మే 25 (నవవార్త): ఇటీవల సంభవించిన పెనుతుఫానులో నష్టపోయినవారికి ప్రభుత్వం అందించిన ఆర్థికసహాయం ప్ర.సా.దు. ద్వారా తిరిగి రాష్ట్రప్రభుత్వ ఖజానాకే చేరుతోంది.

ఇళ్లు కూలిపోయినవారికి మహిళ అచేలికి ఆర్థిక సహాయం ప్రభుత్వం అందజేసినప్పటికీ సహాయం సారామయమయింది.

పతిదేవుని మెప్పుకోసం కొందరు, మొగుడి దెబ్బలకు జడిసి మరికొందరు మహిళలు ప్రభుత్వమిచ్చిన సహాయమంతా భర్తలకే ధారపోసినట్లుగా అనిపిస్తోంది.

కాకపోతే మామూలు రోజుల్లో సారాయి దుకాణాలకు వచ్చే రాబడి గత వారం రోజులుగా అంతకు మూడు రెట్లు వస్తోందని కొన్ని దుకాణాలలో పనిచేస్తున్నవారి ద్వారా తెలిసింది.

సూర్యాస్తమయమయినతోడనే రోడ్ల మీద ఎన్ని కూనిరాగాలు, ఊగుతూ తూగుతూ నడిచే ఆకారాలు కనిపిస్తున్నాయి.

ఈ తుఫాను రాకపోతే యింత హాయిగా తాగగలిగి వుండేవాళ్లమా! ఒక సారాకొట్టులో ఇద్దరిమధ్య జరిగిన సంభాషణలో ఒక వాక్యం.

ప్రతి సారాకొట్టు కిక్కిరిసిన కస్టమర్లతో హడావిడిగా కనిపిస్తున్నాయి.

ప్రభుత్వాధికారులను, సిబ్బంది, రాజకీయ నాయకులను యిబ్బందిపెట్టి సాధించిన ఈ తుఫాను సహాయం వర్షపునీటి చందంగా తిరిగి ప్రభుత్వ కోశాగారానికే చేరుతూంది.

అయితే అతి తక్కువశాతం ప్రజలుమాత్రం ప్రభుత్వమిచ్చిన సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ళు మరమ్మత్తులకే వినియోగించుకుంటున్నారు.

క్రీడాకారునికి పెన్షన్

న్యూఢిల్లీ, మే 25 : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు నూర్‌మహ్మద్‌కు కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ వేయి రూపాయల పెన్షన్‌ను మంజూరు చేసింది. ఈ పెన్షన్‌ను సంవత్సరం పాటు చెల్లిస్తారు. నూర్ మహ్మద్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఉస్మాన్‌పుర ప్రాంతంలో నివశిస్తున్నారు. క్రీడాకారుల జాతీయ సంక్షేమ నిధి ఈ నుండి పెన్షన్ మొత్తాన్ని చెల్లిస్తారు.

దక్షిణ గుజరాత్‌కు చెందిన మరొక ఫుట్‌బాల్ క్రీడాకారుడు బి.కె. గోవింద్‌కు కూడా 800 రూపాయల పెన్షన్ మంజూరైంది.

రెండు సంవత్సరాలపాటు ఈ మొత్తాన్ని చెల్లిస్తారు. ఈ మేరకు ఒకఅధికార ప్రకటన వెలువడింది.

Printed and Published for Nageswararao Estates Ltd. by Vamaraju Chakrapani, at the Andhra Patrika Press, Gandhinagar, VIJAYAWADA 520003, Editor: G. Sreerama Murthy (Vijayawada)
Business: 61247, 61248;
Editorial: 75667

పంతుళ్లనుమించిన సైనికబలగం

ఐ.రా.స., మే 25 : ఉపాధ్యాయుల కన్నా సైనికులే అత్యధిక సంఖ్యలో వున్న వర్ధమాన దేశాలలో పాకిస్తాన్‌దే అగ్రస్థానమని ఐక్యరాజ్య సమితి అధ్యయన నివేదికలో తెలియచేశారు. ఈ అధ్యయన నివేదికను ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమ (యు.ఎన్.డి.పి.) సంస్థ గతవారం లండన్‌లో విడుదల చేసింది. ఆరోగ్య విద్యా కార్యక్రమాల వ్యయం కన్నా మూడింతలు ఎక్కువగా రక్షణ కార్యక్రమాలకు ఖర్చు దేశాలో పాకిస్తాన్ వున్నది. ఈ విధంగా ఖర్చు దేశాలలో ఒమాన్, ఎమెన్, అంగోలాలు కూడా వున్నాయి. పాకిస్తాన్‌లో ఉపాధ్యాయుల కన్నా సైనికులే 154 శాతం ఎక్కువగా వున్నారు. అలాగే ఇథియోపియాలో 494 శాతం, ఇరాన్‌లో 428 శాతం, ఒమాన్‌లో 275 శాతం బాడ్‌లో 233 శాతం, ఎమెన్‌లో 200 శాతం చొప్పున అధికంగా సైనికులు వున్నారు. కాగా ఇందుకు విరుద్ధంగా కోస్టారికాలో అసలు సైనికులే లేరు. మారిషస్‌లో 10 శాతం, ఐవరికోస్ట్‌లో 13 శాతం, ఘనాలో 14 శాతం, జమైకాలో 20 శాతం, బ్రెజిల్‌లో 24 శాతం సైనికులు వున్నారు. కాగా భారతదేశంలో ఇంతకన్న కొంచెం ఎక్కువగా 28 శాతం సైనికులు వున్నారు.

ఈ నివేదికను పాకిస్తాన్ మాజీ ఆర్థిక మంత్రి మహబూబ్ ఉల్‌హాక్ నాయకత్వంలో గల నిపుణుల బృందం తయారు చేసింది. ఆయుధాలపై గాక ఎక్కువ డబ్బును ఆరోగ్యం, పౌష్టికాహారం, పాఠశాల విద్య, ఆర్థిక పెరుగుదలపై ఖర్చు చేయాలని నివేదికలో కోరారు.

గత మూడు దశాబ్దాల కాలంలో వర్ధమాన దేశాలలో అత్యంత వేగంగా సైనిక వ్యయం పెరగటం ఆందోళనకలిగిస్తున్నది. అయితే దీని గురించి ఎవరు పట్టించుకోవడం లేదు. అనేక వర్ధమాన దేశాలలో ఆర్థిక పెరుగుదల 1980 దశాకంలో దెబ్బతిన్నప్పటికీ, ఆరోగ్య, విద్యాకార్యక్రమాలలో విపరీతంగా కోత విధించినప్పటికీ సైనిక వ్యయం విషయం మాత్రం పెరిగిపోతూనే వున్నది.

సైనిక వ్యయం వాటా చాలా హెచ్చుగా వున్న దేశాలు అత్యంత పేద దేశాలే. వాటిలో అంగోలా, యురిండి, చైనా, మైన్మార్ (బర్మా) సుడాన్, ఉగాండా, ఎమెన్, జైరీలున్నాయి. గత 25 సంవత్సరాల నుండి వర్ధమాన దేశాల సైనిక వ్యయం ఏడాదికి 7.5 శాతం చొప్పున పెరుగుతున్నది. పారిశ్రామిక దేశాలలో కన్నా చాలా వేగంగా ఈ పెరుగుదల వున్నది. గత 26 సంవత్సరాల కాలంలోపేద దేశాల సైనిక వ్యయం ఏడురెట్లు పెరిగింది. అంటే 1960లో 24 బిలియన్ డాలర్లు వున్న ఈ వ్యయం 1986 నాటికి 160 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. ఇదే కాలంలో పారిశ్రామిక దేశాలు సైనిక వ్యయం రెట్టింపు అయింది. అయితే ఒక అగ్ర రాజ్యం యొక్క సైనిక వ్యయం మొత్తం వర్ధమాన దేశాల సైనిక వ్యయం కన్నా ఎక్కువగానే వున్నది.

సైనిక వ్యయానికి సంబంధించి అన్నింటికన్నా గగుర్పాటు కలిగించే, ఆందోళన కలిగించే భయంకరమైన వాస్తవం మరొకటి వున్నది. అది ఏమంటే ఈ లెక్కలు వాస్తవం కాకపోవచ్చును. చాలా దేశాలు వాస్తవిక సైనిక వ్యయాన్ని బహిర్గతం చేయవు. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లయితే వాస్తవిక సైనిక వ్యయం మరింత ఎక్కువగా వుండవచ్చును. ఈ సత్యమే ఆందోళనకు కారణమని ఆ నివేదికలో పేర్కొన్నారు.

కాగా అగ్రజార్యాల మధ్య ఉద్రిక్తోపశమన వాతావరణం నెలకొన్న పూర్వ రంగంలో తమ సైనిక వ్యయాలకు సంబంధించి వర్ధమాన దేశాలు పునర్విమర్శ చేసుకొని భవిష్యత్ ప్రత్యామ్నాయాలపై చర్చలు ప్రారంభించాలి. ఇందుకుగాను ఈ క్రింది చర్యలను చేపట్టవచ్చునని నివేదికలో సూచించారు.

విదేశాంగ సహాయాన్ని నిర్ధారించే సమయంలో సైనిక-సామాజిక వ్యయం నిష్పత్తిపై ఎక్కువగా ఆధారపడాలి. సైనిక అప్పులపై పరిమితులు విధించాలి.

ఉత్పత్తిదారుల నుండి వత్తిడి వచ్చినప్పటికీ ఆయుధాల ఎగుమతులను నిరుత్సాహపరచాలి. ప్రాంతీయ ఉద్రిక్తతలను తగ్గించేందుకు ప్రధాన దేశాలు సహాయ పడాలి.



* కథలు : అభయ ప్రధానం, తగిన పరుడు, ముసలమ్మ ఉపాయం, మార్పు, వీర విజయం, బాణాసురుడు, మనుమడు చెప్పిన నీతి, కులంకన్నా గుణం మిన్న, శుంఠ, నిజా నిజాలు, దైవదర్శనం, మిత్రలాభం, సోమరిపోతు, సాహస బాలుడు.
సీరియల్ కథలు : నిధిరహస్యం, భాగవత సుధ, స్వయం, కృష్ణ, విక్రమార్కసింహాసనం,
బొమ్మల కథ: కపీష
మే, సంచిక వెలువడింది.